www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 12-1-2025 | సంపుటి: 21 | సంచిక: 117 | పేజీలు: 12+8 వెల: రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

కబ్జా భూమల్లో

దివ్యాంగుల కాలనీ కట్టాలి: బండి

ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు కొంపలు ముంచారు

సిరిసిల్లా, (నినాదం):

ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు కొంపలు ముంచారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపణలు చేశారు. కబ్జా భూములను స్వాధీనం చేసుకొని దివ్యాంగులకు కాలనీ కట్టాలని డిమాండ్ చేశారు. రాజన్నసిరిసిల్ల పర్యటనలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇష్టాను రీతిన మాట్లాడితే సమాజం గుర్తించదని, పదవి ప్రజలు పెట్టిన భిక్ష అని బండి సంజయ్ తెలిపారు. ధరణితో ఓ కుటుంబం లాభపడిందని, కబ్జా భూములు స్వాధీనం చేసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేయొద్దని ఆయన కోరారు. ఈ విషయంలో మా సహకారం ఉంటుందని బండి స్పష్టం చేశారు.

మా కార్యకర్తల

జోలికి వస్తే ...

కాంగ్రెస్ నాయకులకు కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

4

KT Rama Rao Fire

యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీకార్యా లయంపై కాంగ్రెస్ గూండాల దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. ఇందిర రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గూండా రాజ్యం చలాయిస్తున్నారని మండిపడ్డారు.

- యాదాద్రి భవనగిరి, (నినాదం)

గేమ్ ఛేంజర్

కబ్జాల కథ ఓవర్

సింగరేణి స్వాధీనపరుచుకున్న పాత అశోక థియేటర్ స్థలం

రామగుండంలో రాగద్వేషాలు లేని పాలన

ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెంచేలా చర్యలు

విజయానంతరం మూట ఇస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

- కబ్జాలకు గురైన ఆస్థులన్నీ రికవరీ
- తనా పరా భేదంలేదు, ఫైరవీలకు తావులేదు
- ఎమ్మెల్యే స్టాండుపై ప్రజల్లో హర్షాతిరేకలు

ఇటీవలి రామ్ చరణ్ సినిమా గేమ్ చేంజర్ మాటేమోగానీ, పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాత్రం భూ కబ్జాకోరులకు రియల్ గేమ్ చేంజర్ ను చూపిస్తున్నారు. భూ కబ్జాదారులు గత పాలకుల హయాంలో ఆక్రమించుకుని అనుభవిస్తున్న విలువైన భూములన్నీ తిరిగి స్వాధీనపరుస్తున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ ప్రగతికోసం ఆయన ఆవిష్కరిస్తున్న సంస్కరణ చర్యలు ప్రజలతో శభాష్ అనిపిస్తున్నాయి.

-పూర్ణ శ్రీనివాస్, స్పెషల్ కరస్పాండెంట్ (నినాదం)

పోచమ్మ మైదానంలో శుక్రవారం రాత్రి నేలమట్టమైన ఓ నిర్మాణం

రామగుండం నగరపాలక సంస్థ ఆదాయంలో నాటి జిల్లాకేంద్రమయిన కరీంనగర్‌కే గట్టి పోటీ ఇచ్చేది. మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన అలాంటి రామగుండం, పాలకుల నిర్లక్ష్యం, అవినీతి మూలంగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోక మరుగుజ్జుగా మారింది. నగర స్థాయి లభించినా కుగ్రామంగా మిగిలిపోయింది. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ప్రత్యేక వ్యూహంతో ఓవైపు అభివృద్ధికి బాటలువేస్తూ మరోవైపు అక్రమార్కుల ఆటలు కట్టిస్తున్నారు. మొత్తానికి ఇక్కడి ముఖ్యపట్టణమైన గోదావరిఖని రూపురేఖలు మార్చేందుకు కావలసిన చర్యల్ని మొదలెట్టారు.

కబ్జాదారులకు చెక్, ఖరీదైన భూములన్నీ బ్యాక్ ...

గతపాలకుల హయాంలో 'ఖని'ప్రధాన చౌరస్తాలో గల సుమారు రూ 100 కోట్లు విలువచేసే సింగరేణి భూమి కబ్జాకు గురైంది. అలా దురాక్రమణకు

మరో కబ్జాదారుని నుండి స్వాధీనపర్చుకున్న సింగరేణి స్థలం

గురైన భూమిని తిరిగి తీసుకునే చర్యలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా స్థానిక రీగల్ షా మార్టు ముందుగల మూడు గదుల్ని శుక్రవారం రాత్రి కూల్చివేసారు. అదేవిధంగా లీజు పేరుతో కొందరు ప్రయివేటు వ్యక్తులు స్థానిక పాత అశోక థియేటర్‌కు చెందిన స్థలాన్ని దశాబ్దాలుగా అనుభవిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం సదరు థియేటర్ను సైతం కూల్చివేసి ఆస్థలాన్నీ సింగరేణి స్వాధీనపర్చు కుంది. ఓ ఇద్దరు ప్రజాప్రతినిధులతో కలిసి ఓ వ్యక్తి సదరు థియేటర్ స్థలాన్ని కాజేసేందుకు చేసిన కుట్ర ఇటీవల బయటపడింది. పోచమ్మ మైదానం స్కాంలో ఓ సభ్యుడైన ఇదే ప్రధాన చౌరస్తాలోని ఓ చెప్పుల షాపు నిర్వాహకుడు సైతం కూడలిని ఆనుకుని ఉన్న విలువైన భూమిని కబ్జాచేసాడు. దానికి ధర్జాగా ప్రహారీ సైతం ఏర్పాటుచేసుకోగా, దాన్ని సైతం కూల్చివేసి ఆ స్థలంలో సింగరేణి కమర్షియల్ షెటర్లు నిర్మించింది. ఇదేతరహాలో గాంధీమార్కెట్ స్థలాన్ని స్వాధీనపర్చుకోగా అక్కడ షాపింగ్ కాంప్లెక్సుకు శనివారం ఎమ్మెల్యే భూమిపూజ చేసారు.

మిగతా షాపుల యజమానుల్లో గుబులు....

శుక్రవారం నాటి కూల్చివేతల్లో మూడు గదులు నేలమట్టం కాగా, అదే పరుసలో ఉన్న మరికొన్ని భవనాలు మిగిలిపోయాయి. మరి వాటిపరిస్థితేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు ఆ షాపుల యజమానుల్లోనూ కూల్చివేతల గుబులు మొదలైంది. అదేవిధంగా వాణిజ్య వీధుల్లో ప్రస్తుతం జరుగుతున్న రోడ్ల విస్తరణ అనంతరం విశాలమైన రోడ్లను నిర్మించనున్నారు. ఈవిధంగా ఎమ్మెల్యే,ప్రభుత్వ మార్పు తర్వాత జరుగుతున్న ఇక్కడి ఆసక్తికర పరిణామాలు స్థానిక ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఇంతకాలం ఇక్కడ జరిగిన దుర్మార్గాలు ఒక్కొక్కటిగా బయటికిరావటంతో తమ స్వయంకృత అపరాధమేంటో గ్రహించుకుంటున్నారు.

సరదాగా వచ్చి..

కొండపోచమ్మ సాగర్ వద్ద విషాదం

- హైదరాబాద్‌కు చెందిన ఐదురుగు మునక
- సరదాగా వచ్చి డ్యామ్‌లో మునిగి మృతి
- విషయం తెలసి..తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు

2వ పేజీలో..

సిద్దిపేట, జనవరి 11 ((నినాదం):

సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మార్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం కొండపోచమ్మ సాగర్‌కు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఆదుకోవాలి.. ఎమ్మెల్సీ కవిత డిమాండ్

కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు మృతి చెందడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా ఉండేందుకు జలాశయాల వద్ద పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

గ్రీన్‌కో ప్రాజెక్టుతో

తీరనున్న విద్యుత్ సమస్య

పిన్నాపురం ప్రాజెక్టు ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధి

పత్యక్షంగా 10వేల మందికి.. పరోక్షంగా 40వేలమందికి ఉపాధి

- ఐటి తరవాత గ్రీన్ ఎనర్జీపై సిఎం చంద్రబాబు దృష్టి
- అటవీ,రెవెన్యూ శాఖల మధ్య భూసమస్యలపై దృష్టి
- ప్రాజెక్ట ప్రాంతాన్ని సందర్శించిన డిప్యూటీ సిఎం పవన్

5వ పేజీలో..

26 నుంచే కొత్త రేషన్‌కార్డులు

ఖమ్మం, ((నినాదం):

కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. జనవరి 26 నుంచి పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. గడచిన పదేళ్లలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని..అభివృద్ధి జరగాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం అని ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ ఎన్నికలు జరిగితే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. గత ప్రభుత్వం పీకల వరకు అప్పులు పెట్టిపోయినప్పటికీ జనవరి 26న రైతు భరోసా కూడా ఎకరాకు 15 వేలు ఇవ్వబోతున్నామని అన్నారు పొంగులేటి. భూమి లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు విడుతలుగా 12 వేలు కూడా ఆరోజే ఇవ్వాబోతున్నామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నియమాలు పాటించకుండా కొండలకు,గుట్టలకు రైతుబంధు ఇచ్చారని అన్నారు. కడుబీదవారికి మొదటి ప్రాధాన్యతగా ఇల్లు ఇవ్వాలని నిర్ణయించామని పొంగులేటి అన్నారు.

మైనర్‌పై 60 మందికి పైగా

లైంగిక వేధింపులు

తిరువనంతపురం, (నినాదం): కేరళ రాష్ట్రంలో దారుణం జరిగింది. మైనర్ అయిన ఓ క్రీడాకారిణిపై ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 60 మంది లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. గడిచిన ఐదేళ్లల్లో తనపై 60 మందికి పైగా లైంగిక వేధింపులకు పాల్పడ్డారని 18 ఏళ్ల ఆ క్రీడాకారిణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను మైనర్‌గా ఉన్నప్పుడే ఇదంతా జరిగిందని తన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. లైంగిక వేధింపులకు సంబంధించి మహిళ సమాఖ్య నిర్వహించిన కౌన్సిలింగ్ సెషన్‌లో క్రీడాకారిణి తనకు జరిగిన దారుణాల గురించి వివరించింది.

2వ పేజీలో..

8 నెలలుగా ఫ్రిడ్జ్‌లోనే

మహిళ మృతదేహం



తిరువనంతపురం, (నినాదం):

మధ్యప్రదేశ్‌లోని దివాస్‌లో సహజీవనం చేస్తున్న మహిళను చంపేశాడు ఓ వ్యక్తి. అయితే ఆమెకు చెందిన మృతదేహాన్ని ఓ ఫ్రిడ్జ్‌లో గుర్తించారు. సుమారు 8 నెలల నుంచి రిఫ్రిజిరేటర్‌లోనే ఆమె శవం ఉన్నట్లు పోలీసులు చెప్పారు. శుక్రవారం ఓ ఇంట్లో ఉన్న ఫ్రిడ్జ్ నుంచి ఆ మహిళ శవాన్ని వెలికి తీశారు.

దోపిడీని సహించం

ప్రైవేట్ ట్రావెల్స్‌కు మంత్రి పొన్నం హెచ్చరిక

హైదరాబాద్, (నినాదం):

సంక్రాంతి పండగ సమయంలో ప్రయాణికులను ఇబ్బంది పెడితే సహించబోమని, బస్సులను సీజ్ చేస్తామని ప్రైవేటు బస్సుల యజమానులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. అదనపు ఛార్జీల పేరిట ప్రయాణికులను దోపిడీకి గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రెగ్యులర్ ఛార్జీలనే వసూలుచేయాలని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

'ప్రైవేటు బస్సుల యజమానులు అదనంగా ఛార్జీలు వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలి. ఆర్టీసీ అధికారులు రహదారులపైనే ఉండి తనిఖీలు చేపట్టాలి. సంక్రాంతి పండగ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది. అవసరమైతే మరిన్నింటిని నడిపేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై కఠినచర్యలు

తీసుకుంటామని రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ఓ ప్రకటనలో హెచ్చరించారు. 'పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించినా, సరకు రవాణా చేసినా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై చర్యలు తప్పవు. ఈ విషయమై వారం రోజుల పాటు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాం. ప్రైవేటు బస్సులపై ఇప్పటికే 150 కేసులు నమోదు చేశామని వివరించారు.

భూభారతితో

సమస్యలకు చెక్

కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

నల్లగొండ, (నినాదం):

ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

దేశ చరిత్రలో ఏరాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటు దన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధ నలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికా రంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నెలాఖరులోగా కొత్త ఉస్మానియా

నిర్మాణానికి శంకుస్థాపన

పలు నమూనాలు పరిశీలించిన సిఎం

02

- ఉస్మానియాపై అధికారులతో సమీక్ష
- కార్పోరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం

హైదరాబాద్, జనవరి 11 ((నినాదం):

ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

2వ పేజీలో..

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం

కాలుష్య రహిత వాతావరణం ఏర్పాటు

- గ్రీన్ ఎనర్జీ ద్వారా రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు
- హరిత ఇంధన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
- మీడియాతో ఇష్టాగోష్టిలో చంద్రబాబు నాయుడు

5వ పేజీలో..

-అమరావతి, (నినాదం)

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం రానుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ రంగలో ఇదో విప్లవానికి నాంది కానుందని అన్నారు. రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు గ్రీన్ ఎనర్జీ రూపంలో రానున్నాయని తెలిపారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ తయారవుతుందని అన్నారు. మిగిలిన ప్రాంతాల్లో తయారయ్యే సౌర, పవన, పనీపడ్ స్టోరేజ్ విద్యుత్‌ను పూడిమాడకకు తెస్తే వాటి ద్వారా హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఉత్పత్తయ్యే హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని అన్నారు. సీఎం శనివారం మీడియాతో ఇష్టాగోష్టి సందర్భంగా హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని దీంతో ఎగుమతులు పెరిగి మనకు లాభం వస్తుందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని తెలిపారు.

అయోధ్య బాలరాముడికి

అభిషేకం

నేటి నుంచి 13 వరకూ ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు

2వ పేజీలో..

ఆదివాసీల సంక్షేమం కోసం

కాంగ్రెస్ కృషి

- ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను అభివృద్ధికి వినియోగిస్తాం
- సాగర్ ఆదివాసీ సభలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

2వ పేజీలో..

నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన

హైదరాబాద్, జనవరి 11 ((నినాదం):
ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో

ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచిం చారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బం దులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

కొండపోచమ్మ సాగర్ వద్ద విషాదం

వారంతా స్నేహితులు కావడంతో సంక్రాంతి పండుగకు సెలవులు వచ్చేయడంతో ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేయాలని భావించారు. అందుకు వారు సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌కు బయలుదేరారు. అక్కడా బాగా ఎంజాయ్ చేసేందుకు ఏడుగురు యువకులు తమ తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరారు. కానీ అదే వారికి చివరి చూపు అవుతుందని తల్లిదండ్రులు భావించలేదు. సరదాగా గడపడానికి వెళ్లిన వారి వెనకే మృత్యువు ఉందని గ్రహించలేకపోయారు. అనుకున్న విధంగా డ్యాం దగ్గరు చేరుకున్న ఆ ఏడుగురు యువకులు.. ఈత కొట్టాలని భావించారు. అంతా కలిసి డ్యాంలోకి దిగారు.. ఇంతలో ఏం జరిగిందో తెలియదు ఒకరి ఒకరి తర్వాత డ్యాంలో పడి గల్లంతయ్యారు. వీరు మునిగిపోతున్నట్లు గుర్తించిన గత ఈతగాళ్లు వెంటనే రంగంలోకి దిగారు. కానీ అప్పటికే జరగాల్సి నష్టం జరిగిపోయింది. ముందుగా యువకులు గల్లంతయ్యారన్న విషయం తెలిసిన వెంటనే వారి కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం ఏడుగురు యువకుడు డ్యాంలో పడిపోగా.. వారిలో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. మిగిలిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. వారి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు గజ ఈతగాళ్లు.వీరి మృతి విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సరదాగా వెళ్లిన తమ బిడ్డలు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రుల శోకం వర్ణణాతీతం. యువకుల మృతి వార్త తెలిసి ముషీరాబాద్‌లోనూ విషాదఛాయలు అలముకున్నాయి.

భూభారతితో సమస్యలకు చెక్

వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుం దని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాట్చార్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పని సరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అథారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పా రు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ల్‌కు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుంటామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

మైనర్‌పై 60 మందికి పైగా..

తిరువనంతపురం: కేరళ రాష్ట్రంలో దారుణం జరిగింది. మైనర్ అయిన ఓ క్రీడాకారిణిపై ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 60 మంది లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. గడిచిన ఐదేళ్లల్లో తనపై 60 మందికి పైగా లైంగిక వేధింపులకు పాల్పడ్డారని 18 ఏళ్ల ఆ క్రీడాకారిణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను మైనర్‌గా ఉన్నప్పుడే ఇదంతా జరిగిందని తన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. లైంగిక వేధింపులకు సంబంధించి మహిళ సమాఖ్య నిర్వహించిన కౌన్సిలింగ్ సెషన్‌లో క్రీడాకారిణి తనకు జరిగిన దారుణాల గురించి వివరించింది. 13 ఏళ్ల ప్రాయంలోనే తనపై అత్యాచారం జరిగిందని యువతి తన ఫిర్యాదులో పేర్కొంది. తన పొరుగింట్లో ఉన్న ఓ వ్యక్తి తనను కొండల ప్రాంతానికి తీసుకెళ్లి ముగ్గురు స్నేహితులతో కలిసి అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపింది. ఆ తర్వాత కోచ్‌లు, క్లాస్?మేట్స్, అథ్లెట్స్?ఎక్కువగా లైంగికంగా వేధించారని వెల్లడించింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోలీసులు 62 మందిని అనుమానితులుగా గుర్తించారు. వారిలో 40 మందిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. వారిలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బాధితురాలిని కౌన్సిలింగ్‌కు పంపించినట్లు పథనంథిట్ట ఎస్పీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తు కోసం ఒక ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

నేటినుంచి పరేడ్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్

పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్, ((నినాదం):

సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలి పారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఈ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు. ఇండోనేషియా, శ్రీలంక, నేపాల్, స్కాట్‌లాండ్, మలేషియా, ఇటలీ, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ సహా మొత్తం 50 దేశాలకు చెందిన దాదాపు 150 మంది ప్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఫెస్టివెల్ ఉంటుందన్నారు. గ్రామాల్లో కూడా సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించేలా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రాచీన కట్టడాలను, దేవాలయాలను పరిరక్షించాల్సి ఉందన్నారు. తెలంగాణ టూరిజం అందుకు తోడ్పాటును అందిస్తుందన్నారు.

పెండింగ్ బిల్లులకు మోక్షం

అమరావతి, (నినాదం):
సంక్రాంతి కానుకగా పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఆర్థిక శాఖపై జరిగిన సమీక్షలో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక శాఖ స్థితిగతులు, పెండింగ్ బిల్లుల విడుదలపై ఆర్థిక శాఖ అధికారులతో సీఎం చర్చించారు. విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసు శాఖకు సంబంధించిన పెండింగ్ బిల్లులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చిన్నస్థాయి పనులు చేసి పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇవ్వడంపై సీఎం ప్రధానంగా చర్చించారు. సమీక్ష అనంతరం పలు పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు.

అయోధ్య బాల రాముడికి అభిషేకం

న్యూఢిల్లీ: అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లాను ప్రతిష్ఠాపన చేసి ఏడాది కావొస్తోంది. ఈ సందర్భంగా అయోధ్యలో ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తున్నారు. ప్రధాన వేడుకలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. మొదట బాలరాముడికి మహాభిషేకం నిర్వహించారు. పంచామృతం, సరయూ నది నుంచి తెచ్చిన పవిత్ర జలంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు ఉదయం నుంచే ఆలయంలో క్యూ కట్టారు. కాగా, నేటి నుంచి జనవరి 13 వరకూ ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు జరగనున్నాయి. బాలరాముడికి అభిషేకం చేస్తున్న వీడియో వైరల్ అవుతోంది. మరోవైపు తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ.. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు. ఎన్నో శతాబ్దాల త్యాగాలు, పోరాటాల ద్వారా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు.

Chola
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: చోళ నిల్స్, టవర్ బి, 54 & 55, 4, సిరు 5 & 6 బంక్వెలాలో ఎస్టేట్, గిండి, చెన్నై - 600 032.
ఇ. సేల్ నోటీసు ప్రచురణ (అచలస్థిర ఆస్తుల తనఖాలో ఆర్థిక ఆస్తుల భద్రతకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) తో చదివిన రూల్ 8(1) క్రింద అనుబంధం సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు కార్యక్రమాన్ని ప్రచురించడం.
https://www.cholamandalam.com మరియు www.auctiontiger.net వెబ్‌సైట్ లింక్ మరియు చోళ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ వెబ్‌సైట్ https://www.cholamandalam.com మరియు www.auctiontiger.net వెబ్‌సైట్ లింక్ మరియు చోళ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ వెబ్‌సైట్ https://www.cholamandalam.com లో అందుబాటులో ఉంచబడింది.

ప్ర. సం.	[A] రుణ ఖాతా నెం. రుణగ్రహీత(లు)/ సహరుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేర్లు	[B] డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	[C] స్థిరాస్తి/ సెక్యూర్డ్ అప్పు వివరణ	[D] సెక్యూరిటీ రకం	[E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో)	[G] వేలం తేదీ & సమయం
1	రుణ ఖాతా నెం.: HL11AI [illegible] & HL11HAI [illegible] 1. శ్రీ/ శ్రీమతి. [illegible] 2. శ్రీ/ శ్రీమతి. [illegible] చిరునామా: [illegible]	13.10.01.2025 నాటికి రు. 34,[illegible]/- (రూపాయలు [illegible] మాత్రమే) + వడ్డీ & ఇతర ఖర్చులు	[illegible]	[illegible]	రు. 47,34,[illegible]/- (రూపాయలు [illegible] మాత్రమే) / రు. 4,73,[illegible]/- (రూపాయలు [illegible] మాత్రమే)	14.02.2025 రు. 02.00 నుండి సా. 5.00 నుండి (5 నిముషాల అదనపు సమయంతో)
2	రుణ ఖాతా నెం.: HL03LR00002308 & HL11ER00004834G 1. శ్రీ/ శ్రీమతి. [illegible] 2. శ్రీ/ శ్రీమతి. [illegible] చిరునామా: [illegible]	13.01.01.2025 నాటికి రు. 20,02,[illegible]/- (రూపాయలు [illegible] మాత్రమే) + వడ్డీ & ఇతర ఖర్చులు	[illegible]	[illegible]	రు. 27,34,[illegible]/- (రూపాయలు [illegible] మాత్రమే) / రు. 2,73,[illegible]/- (రూపాయలు [illegible] మాత్రమే)	[illegible]

• తేదీ మరియు సమయం : 12.02.2025 ఉ. 11.00 నుండి సా. 4.00 వరకు
• చివరి తేదీ ఎంప్రూవ్ చెల్లింపు రు. 10,000/-
• వివరాలు మరియు నియమాలు తెలుసుకోవడానికి సంప్రదించండి: 18.02.2025 సా. 04.00 వరకు
* పైన పేర్కొన్న తేదీ మరియు/లేదా బకాయి మొత్తం తేదీ వరకు వర్తించే ఖర్చులు మరియు ఛార్జీలు మరియు వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి. [illegible] 9701114001, ఇ మెయిల్ ఐడి : [illegible] / [illegible] 2. [illegible] మొబైల్ నెం. 9901237000, ఇ మెయిల్ ఐడి : [illegible] / శ్రీ. [illegible] మొబైల్ నెం. 7305000172, [illegible]
తేదీ: 11.01.2025
ప్రదేశం : నల్గొండ / తెలంగాణ
సంతకం/- అధీకృత అధికారి,
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

- **డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ**
- **అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు**

నల్లగొండ, జనవరి 11 ((నినాదం):
అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫియా నుంచి అక్రమ వసూళ్లు, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్ధారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు వెల్లడవుతున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాకు 2017 సంవత్సరంలో డీఎస్పీ కేడర్ అధికారిగా పోస్టింగ్‌పై వచ్చిన గంజి కవిత ఏడేండ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లకుండా తన పలుకుబడిని ఉపయోగించి తిష్ట వేశారు. ఈ క్రమంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఇతర పోలీస్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు మూడు నెలలకు ఒక అధికారిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తూ తాను నిజాయితీ గల అధికారిగా వారిని నమ్మించి మన్ననలు పొందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాలకు ఉన్నతాధికారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి పోలీస్ సిబ్బందికి వచ్చే అలవెన్స్‌లు, ఇతర గ్రాంట్లను వారికి ఇవ్వకుండా కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటెలిజెన్స్ శాఖ నుంచి జిల్లాకు ప్రతి నెలా రూ. 35 వేలు ఎస్ఆర్ రూపంలో రెండు జిల్లాలకు కలిసి రూ.70 వేలు కేటాయిస్తుండగా, గత ఐదు సంవత్సరాల నుంచి సిబ్బందికి ఇవ్వకుండా ఆ అధికారే తీసుకుంటున్నట్లు సమాచారం. నాలుగు సంవత్సరాల క్రితం సదరు ఆఫీసర్‌కు బిడ్డ పుట్టడంతో పుట్టిన రోజు సందర్భంగా ఏటా నాలుగు తులాల చొప్పున ఇప్పటివరకు పదహారు తులాల బంగారం రెండు జిల్లాల సిబ్బంది నుంచి వసూలు చేసినట్లు లేఖలో ఆరోపించారు.

ఆదివాసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి

నల్లగొండ, జనవరి 11 ((నినాదం):
ఆదివాసీల కోసం చట్టాలు చేసి వాటిని అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇక, చట్టాలను అమలు చేయించుకునే బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా అమలు చేసే బాధ్యత నాది అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టే.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు అవుతుంది.. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్ నిధులను పకడ్బందీగా ఖర్చు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ లో ఆదివాసి ప్రజా ప్రతినిధుల సాధికారత శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఒక లక్ష రూపాయలు అదనంగా ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారుల్లో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే ఉంటారు.. ఒక్క రక్తం చుక్క బయటకు రాకుండా పేదల కోసం తెచ్చిన గొప్ప పథకం ఉపాధి హామీ పథకం.. పోసా చట్టాన్ని, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతు బంధు ఉండదని బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసింది.. కానీ, తాము అధికారంలోకి వచ్చాక మారో 2 వేలు అదనంగా కలిపి మొత్తం 12 వేల రూపాయలను ఇవ్వబోతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, కాంగ్రెస్ నేత కొప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

కెటిఆర్ లొట్టపీసు భాషను ప్రజలు గమనిస్తున్నారు

ఫార్ములా కేసులో అవినీతి అన్నది ఎసిబి, ఇడి తేలస్తాయి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

ఖమ్మం, జనవరి 11 ((నినాదం):
కెటిఆర్ లొట్టపీసు భాషను ప్రజలు గమనిసతున్నారని, ఆయనకు ఎలా బుద్ధి చెప్పాలో వారికి తెలుసని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిఎంను తిడుతూ వాడుతున్న భాష ఆయన దిగజారుడు రాజకీయాన్ని సూచిస్తోందన్నారు. మా ప్రభుత్వం ఏ ఒక్కరి మీద కక్షపూరితంగా చర్యలు చేపట్టడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కారు రేసింగ్ లో చట్టం తన పని తానే చేసుకుని పోతుంది.. కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డినీ లొట్టపీస్ ముఖ్యమంత్రి అన్నారు ఆయన బాషకు నమస్కారం.. ఆయన మాట్లాడే ప్రతి మాటను ప్రజలు గమనిస్తున్నారు.. విచారణ కాకుండా ఈ ప్రభుత్వం ఏ ఒక్కరినీ అరెస్టు చేయదు.. అది బండి సంజయ్ కి కూడ బాగా తెలుసు.. విచారణ లేకుండా ఈ ప్రభుత్వం ఎవరిని అరెస్ట్ చేయరు.. ఏసీబీ రంగంలోకి రాగానే ఈడీ ఎంటర్ వచ్చింది.. స్టేట్ గవర్నమెంట్ పొల్యూట్ అయిందంటే కేంద్ర ప్రభుత్వం కూడా ఈడీ కూడా ఎందుకు రంగంలోకి వచ్చింది.. అందులో అవినీతి జరిగిందని రుజువైంది కాబట్టి ఈడీ రంగంలోకి వచ్చింది అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేని వారు ఎవరో రెచ్చగొడితే వాళ్ల మాటలు విని మీరు అభ్రద్రతకు లోనూ కావొద్దని చెప్పుకొచ్చారు. అలాగే, ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు హామీలను నెరవేరుస్తామని పేర్కొన్నారు. ఇక, రైతు బంధు ఇవ్వలేదనీ, ఇళ్లు ఇవ్వలేదని మాజీ ముఖ్యమంత్రి టీం దుష్ప్రచారం చేస్తుంటుంది.. వారి అసత్య ప్రచారాన్ని నమ్మవద్దు అని చెప్పారు. అలాగే, యోగ్యమైన భూమి ఉన్న వారందరికీ రైతుబంధు అందిస్తాం.. కానీ, రియల్ ఎస్టేట్ భూములకి మాత్రం ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం చెల్లించదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఇక, రైతు బంధు విషయంలో ఏవరు అభ్రద్రతకు లోనూ కావొద్దు అందరికీ ప్రభుత్వ పథకాలు వస్తాయని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపుల్లో ప్రత్యర్థులు రెచ్చగొట్టే చర్యలకు మీరు లోనూ కావద్దు.. గత ప్రభుత్వంలో ఇల్లు కట్టి వదిలేసిన అన్ని ఇండ్లని పూర్తి చేసి ప్రజలకి అందిస్తాం.. మొదటి విడతగా 3,500 ఇస్తున్నాం.. గ్రామ కమిటీలో అర్హులైన వారికి ఇల్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలో బర్త్‌డే పార్టీ

- **రోగుల ఇక్కట్లు పట్టించుకోని సిబ్బంది**
- **వైద్య సిబ్బంది తీరుతో మండిపడ్డ రోగులు, బంధువులు**

నిజామాబాద్, ((నినాదం):
ఆస్పత్రిలో రోగుల బాగోగులు చూడాల్సిన వైద్య సిబ్బంది బర్త్‌డే పార్టీల పేరుతో విధులు మరిచారు. దీంతో రోగులు నిలదీయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఆస్పత్రిలో ఈ ఘటన చోటుచేసుకుంది. విధులు మరచి వినోదాల్లో మునిగి తేలిన ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తీరుపై రోగులు, బంధువులు దుమ్మెత్తి పోస్తున్నారు. రోగులను గాలికొదిలేసి జన్మదిన వేడుకలు చేసుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రినే ఏకంగా ఫంక్షన్ హాల్‌గా మార్చేసిన అధికారి తీరును నిరసిస్తూ ఆస్పత్రి ఎదుటే పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌పై రోగులు మండిపడ్డారు. ప్రతిమారాజ్ తన ఛాంబర్‌ను ప్రైవేట్ ఫంక్షన్ హాలుగా మార్చేసి బర్త్ డే వేడుకలు నిర్వహించారని రోగులు ఆరోపిస్తున్నారు.స్పత్రి సిబ్బంది మొత్తం ఒకే చోట చేరి వేడుకలు చేసుకుని సంబరాల్లో మునిగితేలారు. అయితే అదే సమయంలో ఆస్పత్రి సిబ్బంది తీరుతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్ష్మి అనే మహిళలకు ఫిట్స్ రావడంతో కుటుంబసభ్యులు ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రి వర్గాలు జన్మదిన వేడుకలు చేసుకుంటూ బాధితురాలిని నిర్లక్ష్యంగా వదిలేశారు. అనారోగ్యానికి గురైన భార్యను ఓ భర్త ఏడో అంతస్తు వర

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
మిర్యాలగూడ-1 బ్రాంచ్ (Sol Id : 56690) - మహబూబ్‌నగర్ రిజియన్
డోర్ నెం.18-704, అశోక్‌నగర్, మిర్యాలగూడ- 508207, ఫోన్ : 9885020290.
ఇ-మెయిల్ ఐడి : UBIN0556696@UNIONBANKOFINDIA.BANK.

{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందిగ రూల్ 6(2)/ 8(6) క్రింద}
అమ్మకం గురించి తెలియజేస్తూ. రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)

దిగువవారి, తేది : 01.01.2025

రుణగ్రహీత : శ్రీమతి జమీలున్నీసా బేగం, భర్త మహమ్మద్ మోసీన్ అలీ, చిరునామా : నివాసం : అగమోత్కూర్ గ్రామం, వేములపల్లి మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508374, మొబైల్ నెం.904384170, ఇ-మెయిల్ ఐడి : vndkmr469@gmail.com

సహ-దరఖాస్తుదారు & తనఖాదారు : శ్రీ మహమ్మద్ మోసీన్ అలీ తండ్రి శ్రీ మహమ్మద్ యాసిన్ అలీ, చిరునామా : నివాసం : అగమోత్కూర్ గ్రామం, వేములపల్లి మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508374, మొబైల్ 9000526529, ఇ-మెయిల్ ఐడి : vndkmr469@gmail.com

సర్/ మేడమ్,
విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీ మహమ్మద్ మోసీన్ అలీ తండ్రి మహమ్మద్ యాసిన్ అలీకు చెందిన ఆస్తి అమ్మకము.
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిర్యాలగూడ-1 బ్రాంచ్ (Sol Id : 56690) అశోక్‌నగర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా- 508207 యొక్క సెక్యూర్డ్ క్రెడిటర్ తేది : 01.12.2023తో డిమాండ్ నోటీసు జారీ చేసి నిర్ణీత సమయంలోగా బకాయి మొత్తం చెల్లించమని కోరడమైనది. కానీ బకాయి మొత్తం నిర్ణీత గడువులోగా చెల్లించలేక మీరు విఫలమైనారు. కావున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను తేదీ : 17.02.2024న అధీకృత అధికారి స్వాధీనము చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనము చేసుకున్న తరువాత కూడా బ్యాంక్‌కు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. కావున ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ విధానం ద్వారా బహిరంగ ఇ-వేలం ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు అవసరమని భావించినారు. రిజర్వ్ ధరతో పాటు వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీ చేయు ఇ-వేలమ నోటీసు ద్వారా తెలియజేయబడును. కావున బ్యాంక్‌కు చెల్లించవల్సిన మొత్తి మరియు తదుపరి వడ్డీ, ధరలు, ఛార్జీలు మరియు వ్యయములతో అమ్మకము నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా మీరు చెల్లించినచో, షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తి అమ్మకమునకు తదుపరి ఎటువంటి చర్యలు లేకుండా నిలిపివేయబడును మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనల క్రింద మీ ఆస్తులను విడిపించుకొనుట లభ్యతను పొందగలరని గమనించగలరు.

షెడ్యూల్ ఆస్తి :
శ్రీ మహమ్మద్ మోసీన్ అలీ తండ్రి మహమ్మద్ యాసిన్ అలీ పేరున ఉన్న తెలంగాణ రాష్ట్రం- 508207, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణం ఫేసింగ్, బైపాస్ రోడ్ వద్ద బ్లాక్ నెం.32లో సర్వే నెం.902/2లోని 120 చ.గ.ల విస్తీర్ణపు ఖాళీ ప్లాట్ యొక్క న్యాయబద్ధ తనఖా. సరిహద్దులు: ఉత్తరం: తిరునగరు క్రాపన్ కుమార్ ప్రదేశం, దక్షిణం: షేక్ ఖాలీముల్లు ప్రదేశం, తూర్పు: బైపాస్ రోడ్ (నర్కెట్‌పల్లి నుండి అద్దంకి), పడమర: తిరునగరు క్రాపన్ కుమార్ ప్రదేశం.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2)/8 క్రింద నూతన అమ్మకపు ప్రకటన (30 రోజుల నోటీసు) హామీతో 12.08.2024న జారీ చేసిన అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 6(2)/8 క్రింద నోటీసు ఇవ్వబడినది ఇందుమూలంగా తెలియజేయబడినది.

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మిర్యాలగూడ-1 బ్రాంచ్, (Sol Id : 56690)
ప్రదేశం : మిర్యాలగూడ
తేది : 01-01-2025

సంక్రాంతి పండుగ సందేశం ప్రజల కోసం కీలక సూచనలు...

● డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 11 (నినాదం న్యూస్): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి గారితో కలిసి ఈరోజు తార్నాకలోని వారి నివాసంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పతంగి ఎగురవేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ చైనా మాంజాల వాడకం వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని, ప్రాణాపాయం నివారించడానికి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పక్షులకు హాని జరగకుండా, పండుగను సురక్షితంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తమ స్వగ్రామాలకు వెళ్తున్న ప్రజలందరికీ, వారు ముందుగా తమ సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారాన్ని ఇచ్చి, ప్రయాణాన్ని క్షేమంగా పూర్తి చేసుకొని తిరిగి క్షేమంగా రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానికులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

మహేశ్వరం జనవరి 11 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సరం సంక్రాంతి శుభాకాంక్షలు దేశ భవిష్యత్తు యువత తోనే అభివృద్ధి సాధ్యమని సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం జూపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదిన పండుగను పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ పోటీలను వెల్దండ ఉమ్మడి మండల సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, యువతపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని. యువత గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడా పోటీలను స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ముస్తఫా,డిసిసి ఉపాధ్యక్షులు వెంకటయ్య యాదవ్, బాల రాజ్ నాయకులు. రాములు యాదవ్. మాజీ సర్పంచ్ జగపతి., జంగయ్య యాదవ్, సి రాజ్, నిర్వాహకులు ప్రశాంత్ తిరుపతి మల్లేష్ అభిమానులు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

LIC HFL LIC HOUSING FINANCE LTD. With you, for your dream home

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
బ్రాంచ్ ఆఫీస్, 201, 2వ అంతస్తు, క్రిస్టి సఫైర్, మాదాపూర్, హైటెక్ సిటీ, మెయిన్ రోడ్, హైదరాబాద్-500081, ఫోన్ నెం. 040-40052223

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీచేయడమైనది.
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా మీ అభ్యర్థన మేరకు (ఈ క్రింద తెలిపిన కాలం నెం.1లోని వ్యక్తులు) ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు కాలం నెం.2లోని పొందుపర్చిన వివరముల ప్రకారం షెడ్యూల్ ఆస్తులపై హౌసింగ్ లోన్ మంజూరు చేయడమైనది. ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు చెల్లించవలసిన బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున మీ రుణ ఖాతాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు జారీ చేసిన సూచనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. ఇందుకు సంబంధించి బకాయి చెల్లించమని కోరుతూ రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు పంపిన డిమాండ్ నోటీస్‌లు బట్వాడా కాకుండానే మాకు తిరిగి వచ్చినవి. కావున సదరు నోటీసును ఈ పత్రికా ప్రచురణ ద్వారా తెలియజేయుచున్నాము.
ఒక వేళ మీరు (ఈ క్రింద తెలిపిన కాలం నెం.1లోని వ్యక్తులు) SARFA & ESI Act 2002లోని సెక్షన్ 13(2) క్రింద తెలిపిన విధంగా కాలం నెం.3లోని బకాయి మొత్తమును & భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, ఛార్జీలతో ఈ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లయితే ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు SARFAESI యాక్ట్ మరియు వర్తించు ఇతర నిబంధనలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను వినియోగించుకొనెదరు. ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు చట్టంలోని ఏదైనా ఇతర నిబంధనల క్రింద అవసరమని భావిస్తే సదరు ఇతర చర్యలు లేదా లీగల్ ప్రొసీడింగ్స్ చేపట్టుటకు ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీచేయడమైనది.

క్ర.సం.	రుణగ్రహీతల పేరు & చిరునామా	తనఖాపెట్టిన ఆస్తులు	రావలసిన బకాయి మొత్తము (రూ.లలో)
1	శ్రీ ధనవత్ రవీందర్ (దరఖాస్తుదారు), తండ్రి లేట్ శ్రీ ధనవత్ ధావ్యర్య, ఇం.నెం. 6-1-90/15/ఎ, పద్మారావు నగర్, ముషీరాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ- 500 003. మరియు శ్రీ ధనవత్ రవీందర్. రేడియోగ్రాఫర్, రేడియాలజీ విభాగం, ప్రభుత్వం. తెలంగాణ, సూపరింటెండెంట్, గాంధీ హాస్పిటల్స్, ముషీరాబాద్, సికింద్రాబాద్, తెలంగాణ- 500 020. మరియు: శ్రీ ధనవత్ రవీందర్, ప్లాట్ నెం. 61లోని ఇల్లు, సర్వే నం. 867/, 867/, 867/, 867/ కొర్రెలుల గ్రామం, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా-501301. లోన్ అకౌంట్ నంబర్లు. 710500007754, 710500016014 డిఎన్ తేదీ: 25.11.2024	సేల్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్ 15070/2016 తేదీ 26.11.2016 ప్రకారం నమోదై ఉండి శ్రీ ధనవత్ రవీందర్ కు చెంది ఉండి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, చౌదరి గూడ గ్రామపంచాయతీ క్రింద కొర్రెలుల గ్రామం వద్ద ఉన్న 156 చదరపు గజాలు లేదా 130.41 చదరపు మీటర్లు (924 చదరపు అడుగుల ఆర్ సి సి ఫ్లింత్ ఏరియాతో) విస్తీర్ణం గల సర్వే నంబర్లు 867/ఆ, 867/ఇ, 867/ఊ, 867/రు లోని ప్లాట్ నెంబర్ 61 లో ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెంబర్ 60, దక్షిణం: ప్లాట్ నెంబర్ 62, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెంబర్ 69.	తేది: 25.11.2024 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 40,73,512.95 + వడ్డీ + చెల్లింపు తేది వరకు అన్ని ఇతర చార్జీలు అదనము
2.	1) శ్రీ పాతపల్లి నీల (దరఖాస్తుదారు), పి.నెం. 218, సర్వే నెం. 150, రాక్ చర్చ్ వెనుక, కిస్టుపూర్ గ్రామం, రాజేంద్రనగర్ మండలం, రంగా రెడ్డి జిల్లా, తెలంగాణ-500 030. మరియు శ్రీ పాతపల్లి నీల, ఇం.నెం. 8-3-229, హెచ్‌సిక్యూఆర్-108, పోలీస్ లైన్స్, యూసుఫ్‌గూడ హైదరాబాద్, తెలంగాణ- 500 045. 2) శ్రీ పాతపల్లి మహేంద్ర (సహ-దరఖాస్తుదారుడు), పి.నెం. 218, సర్వే నెం. 150, రాక్ చర్చ్ వెనుక, కిస్టుపూర్ గ్రామం, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ- 500 030. మరియు శ్రీ పాతపల్లి మహేంద్ర, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ- 500 050. మరియు శ్రీ పాతపల్లి మహేంద్ర, ఇం.నెం. 8-3- 229, హెచ్‌సిక్యూఆర్-108, పోలీస్ లైన్స్, యూసుఫ్‌గూడ హైదరాబాద్, తెలంగాణ-500 045. లోన్ అకౌంట్ నం. 710100007000 డిఎన్ తేదీ: 27.11.2024	సేల్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్ 4393/2012 తేదీ 11.09.2012 ప్రకారం నమోదై ఉండి తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, కిస్టుపూర్ గ్రామం మరియు జిపి వద్ద ఉన్న నెంబర్ 150 లోని 260 చదరపు గజాలు లేదా దానికి సమానమైన 217.36 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ప్లాట్ నెంబర్ 218 లోని నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు : ఉత్తరం: ప్లాట్ నెంబర్ 219, దక్షిణం: ప్లాట్ నెంబర్ 217, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 25 అడుగుల వెడల్పు రోడ్డు.	తేది: 25.11.2024 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 16,77,395.51 + వడ్డీ + చెల్లింపు తేది వరకు అన్ని ఇతర చార్జీలు అదనము
3	శ్రీమతి సంతోషి వి (దరఖాస్తుదారు), భర్త శ్రీ. వీరనాల హరీష్, ఇం.నెం. 10-374, జి-3, జె.జె.అపార్ట్‌మెంట్స్, సత్య రాఘవేంద్ర కాలనీ, మల్కాజిగిరి, హైదరాబాద్, తెలంగాణ- 500 047. మరియు: శ్రీమతి సంతోషి వి.వి.వి. ఎంటర్‌ప్రైజెస్, ఇం.నెం. 10-158, పివిఎన్ కాలనీ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, హైదరాబాద్ తెలంగాణ-500 047. మరియు: శ్రీమతి సంతోషి వి, ప్లాట్ నెం. 83లోని ఇల్లు, సర్వే నెం. 309, 319, 320,321& 322, గోల్డెన్ వ్యాలీ టౌషాపూర్ గ్రామ పంచాయితీ, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా-501301. లోన్ అకౌంట్ నం. 710100018227 డిఎన్ తేదీ: 25.11.2024	సేల్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్ 1892/2018 తేదీ : 06.03.2018 ప్రకారం నమోదు అయ్యి ఉండి శ్రీమతి సంతోషి వి కి చెందిన ఎస్ అర్ ఓ ఫుట్బ్యూర్ క్రింద మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం, టౌషాపూర్ గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద ఉన్న ఎల్ పి నెంబర్. 00030(ఎల్ఓపి ఎల్ జి/ హెచ్ఎండిఎ/ 2017 తేదీ 05.05.2017 గోల్డెన్ వాలి యొక్క లేఅవుట్ ప్లాన్ లో 1238 చదరపు అడుగుల ఫ్రింట్ ఏరియాతో 150 చదరపు గజాలు లేదా 125.4 చదరపు మీటర్లు విస్తీర్ణం గల సర్వే నంబర్లు 308, 319, 320, 321 మరియు 322 లలోని ఫ్లాట్ నెంబర్ 283 లో నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు : ఉత్తరం: ప్లాట్ నెంబర్ 84, దక్షిణం: ప్లాట్ నెంబర్ 82, తూర్పు: ప్లాట్ నెంబర్ 88, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు.	తేది: 25.11.2024 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 14,76,512.96 + వడ్డీ + చెల్లింపు తేది వరకు అన్ని ఇతర చార్జీలు అదనము
4	శ్రీ కాట్రాజు తిరుపతయ్య (దరఖాస్తుదారుడు), ఇం.నెం. 11-105/12, ఆదర్శ్ నగర్, అచ్చంపేట్, మహబూబ్‌నగర్- 509401. మరియు: శ్రీ కాట్రాజు తిరుపతయ్య, ఎంప్లాయి కోడ్: 0941365, హోదా: స్కూల్ అసిస్టెంట్, బాణాల గ్రామం, బల్మూరా మండలం, మహబూబ్‌నగర్- 509 401. మరియు శ్రీ కాట్రాజు తిరుపతయ్య, ప్లాట్ నెం. 15, సర్వే నెం. 26, అచ్చంపేట్ తాలూకా & మండలం, లోన్ అకౌంట్ నంబర్లు: 712300000137 డిఎన్ తేదీ: 25.11.2024	సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2957/2015 తేదీ 14.07.2015 ప్రకారం నమోదై ఉండి శ్రీ కాట్రాజు తిరుపతయ్యకి చెంది ఉండి రిజిస్ట్రేషన్ జిల్లా మహబూబ్‌నగర్, సబ్ జిల్లా అచ్చంపేట్, అచ్చంపేట్ తాలుక & మండలం వద్ద ఉన్న 30'x30'= 900 చ.అ.ల (ఆర్.సి.సి.) ఫ్లింత్ ఏరియాతో 101.15 చదరపు మీటర్లకు సమానమైన లేదా 33'x33'= 121 చదరపు గజాల విస్తీర్ణము గల సర్వే నెం. 26లోని ప్లాట్ నెం. 15లో గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 16, దక్షిణం: ప్లాట్ నెం. 14, తూర్పు: ప్లాట్ నెం. 18, పడమర: 22' వెడల్పు గల రోడ్డు.	తేది: 25.11.2024 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 22,02,810.17 + వడ్డీ + చెల్లింపు తేది వరకు అన్ని ఇతర చార్జీలు అదనము
5	1) శ్రీ అశ్విన్ ఆంజనేయులు (దరఖాస్తుదారు), అశ్విన్ ఉషయ్య, ఇంటి పేరు 128276/7/ఎ/1, మెట్టుగూడ, సికింద్రాబాద్, రంగారెడ్డి జిల్లా- 500 003. మరియు శ్రీ అశ్విన్ ఆంజనేయులు, టిటిఐ కమర్షియల్, సిటిఐ/ఎస్సిసి, ఎస్-ఎస్/జిఎజెడ్/ఎస్సిసి కమర్షియల్, సౌత్ సెంట్రల్ సికింద్రాబాద్ స్టేషన్, రంగారెడ్డి జిల్లా- 500 003. మరియు: శ్రీ అశ్విన్ ఆంజనేయులు, ప్లాట్ నంబర్ 10 ఇపి, సర్వే నెం. 215, బోడుప్పల్ గ్రామం, ఘట్కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా 500 030. 2) శ్రీ అశ్విన్ శ్రీనివాస్ (సహ-దరఖాస్తుదారు), తండ్రి అశ్విన్ ఆంజనేయులు, ఇంటి నెం. 128276/7/ఎ/1, మెట్టుగూడ, సికింద్రాబాద్, రంగారెడ్డి జిల్లా- 500 003. ఇంకా: శ్రీ అశ్విన్ శ్రీనివాస్, ప్లాట్ నంబర్ 10 ఇపి, సర్వే నంబర్ 215, బోడుప్పల్ గ్రామం, ఘట్కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా 500 030. లోన్ అకౌంట్ నెం. 710500001648 డిఎన్ తేదీ: 25.11.2024	సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6334/2012 తేదీ 29.06.2012 ప్రకారం నమోదై ఉండి శ్రీ. ఎ. ఆంజనేయులుకి చెందిన తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్, సబ్ రిజిస్ట్రార్ యొక్క పరిధి క్రింద రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, బోడుప్పల్ గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 863 చ.అ.ల ఫ్లింత్ ఏరియా కలిగిన 150 చదరపు గజాలకు సమానమైన 125.40 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగి ఉండి సర్వే నెం. 215లోని ప్లాట్ నెం. 10 తూర్పు భాగములో గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నంబర్ 5, తూర్పు: ప్లాట్ నంబర్ 9, పడమర: ప్లాట్ నంబర్ 10 పశ్చిమ భాగం.	తేది: 25.11.2024 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 4,19,890.73 + వడ్డీ + చెల్లింపు తేది వరకు అన్ని ఇతర చార్జీలు అదనము
6	1) శ్రీ డి.ఎస్. యాదగిరి (దరఖాస్తుదారు), తండ్రి డి. సాయన్న, ఇం.నెం. 8-1-48, మానిక్ నగర్, తాండూర్, ప్రభుత్వం దగ్గర. స్కూల్, వికారాబాద్, తెలంగాణ- 501 141. మరియు: శ్రీ డి.ఎస్.యాదగిరి, మేనేజర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, జగిత్యాల్, తాండూరు నుండి రన్నం రోడ్డు, వికారాబాద్, తెలంగాణ-501 144. లోన్ అకౌంట్ నెం.: 712300000547, 712300001515 డిఎన్ తేదీ: 25.11.2024	గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 293/2014 తేదీ 29.01.2014 ప్రకారం నమోదై ఉండి శ్రీ డి.ఎస్. యాదగిరికి చెంది ఉండి తాండూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా రిజిస్ట్రార్ రంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్ తాండూర్ అధికార పరిధి క్రింద రంగారెడ్డి జిల్లా, తాండూర్ మున్సిపాలిటీ, ఓల్డ్ తాండూర్, మానిక్‌నగర్ వద్ద ఉన్న 183 చ.గ.ల విస్తీర్ణము, 613 చ.అ.ల షెబాద్ స్టోర్ ఫ్లోర్ రూఫ్ ఫ్లింత్ ఏరియా, 300 చ.అ.ల ఆర్.సి.సి. ఫ్లింత్ ఏరియాతో నిర్మించబడిన ఇంటి నెం. 8-1-48 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు & డి.ఎస్. కృష్ణ ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: చాంద్ పాషా ఇల్లు, పడమర: సేరి & రామప్ప ఇల్లు.	తేది: 25.11.2024 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 24,70,903.33 + వడ్డీ + చెల్లింపు తేది వరకు అన్ని ఇతర చార్జీలు అదనము
7	శ్రీ వనంపల్లి బుచ్చయ్య (దరఖాస్తుదారుడు), తండ్రి రామయ్య, ఇం. నం. 4-93, లాలాపేట్, తుమ్మలపల్లి, ఉమ్మెంత్యాల, కొండుర్, మహబూబ్‌నగర్, తెలంగాణ- 509207. మరియు: శ్రీ వనంపల్లి బుచ్చయ్య, సీనియర్ అసిస్టెంట్, ఎస్‌పిడిసిఎల్ తెలంగాణ, రాజేంద్ర నగర్, హైదరాబాద్- 500032. మరియు: శ్రీ వనంపల్లి బుచ్చయ్య, ఇల్ల ఫ్లాట్ నెం. 15లో, ఇం.నెం. 18-499/3/8/5, సర్వే నెం. 238 & 239, సహారా ఎన్‌క్లేవ్, ఫరూఖ్‌నగర్ గ్రామం, షాద్‌నగర్, మహబూబ్ నగర్ జిల్లా-533428. లోన్ అకౌంట్ నంబర్లు: 710100010835710100016761 710100019575 డిఎన్ తేదీ: 25.11.2024	సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4734/2016 తేది: 04.04.2016 ప్రకారం నమోదై ఉండి శ్రీ వి.బుచ్చయ్యకు చెందిన మహబూబ్‌నగర్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఫరూఖ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్, మహబూబ్‌నగర్ జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలం, షాద్‌నగర్ మున్సిపాలిటీ, ఫరూఖ్‌నగర్ గ్రామం, సహర ఎన్‌క్లేవ్ వద్ద ఉన్న సర్వే నెం.లు 238 మరియు 239లలోని ఇం.నెం. 18- 499/3/8/5 దగ్గర, 150 చదరపు గజాల విస్తీర్ణంలో ఫ్లాట్ నెం.15లోని 1147.7 చ.అ.ల ఇంటి ఫ్లింత్ ఏరియాతో ఆర్.సి.సి. గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నంబర్ 28, తూర్పు: ప్లాట్ నంబర్ 16, పడమర: ప్లాట్ నంబర్ 14.	తేది: 25.11.2024 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 56,00,714.72 + వడ్డీ + చెల్లింపు తేది వరకు అన్ని ఇతర చార్జీలు అదనము
8	శ్రీ.నల్లపోతుల ముత్యాలు (దరఖాస్తుదారు), ఇం.నెం. 15-138, సాయి నగర్, సాయి రామ్ థియేటర్ దగ్గర, అచ్చంపేట, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ-509 375. మరియు శ్రీ నల్లపోతుల ముత్యాలు, ప్లాట్ నెం. 35, సర్వే నెం. 152, అచ్చంపేట్ గ్రామం & మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ- 509375. మరియు శ్రీ నల్లపోతుల ముత్యాలు, ప్రభుత్వం. ఎస్‌టి ఆశ్రమ పాఠశాల, కాచరాజుపల్లి, నల్గొండ-508 001. లోన్ అకౌంట్ నం: 712300000277 డిఎన్ తేదీ: 25.11.2024	సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5126/2015 తేది: 05.12.2015 ప్రకారం నమోదై ఉండి శ్రీ నల్లపోతులముత్యాలుకి చెందిన తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, అచ్చంపేట గ్రామం & మండలం, నగర పంచాయతీలోని 1150 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియా కలిగిన 33'x44' సమానమైన 161.33 చ.గ.ల లేదా 135.24 చ.మీ.ల విస్తీర్ణం, సర్వే నెం. 152లోని ప్లాట్ నంబర్ 35లోని నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నంబర్ 36, దక్షిణం: ప్లాట్ నంబర్ 34, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నంబర్ 56.	తేది: 25.11.2024 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 18,05,623.02 + వడ్డీ + చెల్లింపు తేది వరకు అన్ని ఇతర చార్జీలు అదనము
9	1) శ్రీ బాల కృష్ణ పరమట (ప్రాథమిక దరఖాస్తుదారు) తండ్రి టాటా రావు పరమట, క్వార్టర్ నం. 916, టైప్ 2, సిఆర్‌పిఎఫ్ క్యాంపస్, బార్కాస్, హైదరాబాద్ తెలంగాణ- 500005. మరియు: శ్రీ బాల కృష్ణ పరమట సిఆర్‌పిఎఫ్, చంద్రాయణగుట్ట, ఎస్.ఐ.జి.డి./పోలీస్, హైదరాబాద్, తెలంగాణ-500005. మరియు: శ్రీ బాల కృష్ణ పరమట ఇల్ల ప్లాట్ నం. 249, సైట్ నం. 787,788,789,790 బాలాపూర్ రెవెన్యూ మండలం, నాదర్‌గుల్ గ్రామం, బడంగ్‌పేట్ కింద, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ- 501505. 2) శ్రీమతి పరమట చంద్రిక (సహ-దరఖాస్తుదారు), శ్రీ. పరమట బాల కృష్ణ, ప్లాట్ నం. 916, టైప్ 2, సిఆర్‌పిఎఫ్ క్యాంపస్, బార్కాస్, హైదరాబాద్ తెలంగాణ- 500005. మరియు శ్రీమతి పరమట చంద్రిక ఇల్ల ప్లాట్ నం. 249, సైట్ నం. 787 నుండి 790 వరకు బాలాపూర్ రెవెన్యూ మండలం, నాదర్‌గుల్ గ్రామం, బడంగ్‌పేట్ కింద, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501505. లోన్ అకౌంట్ నం: 7001220001396 డిఎన్ తేదీ: 20.11.2024	సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2738/2024 తేదీ 04.03.2024 ప్రకారం నమోదై ఉండి శ్రీ బాల కృష్ణ పరమటకి చెంది ఉండి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద రంగారెడ్డ

స్వామి వివేకానంద.. యువతకు స్ఫూర్తి ప్రదాత

సంపాదకీయం

సమాజం హితం కోసం పాటుపడిన వారందరూ మహానుభావులే. అందులో కొంతమందే మహర్షులవుతారు. అలాంటి మహోన్నతుడే స్వామి వివేకానంద.జనవరి 12న కోల్ కతాలో ఆయన జన్మించారు. శ్రీ రామకృష్ణ పరమహంసకు ప్రియ శిష్యుడైన వివేకానంద దేశంలో హిందూమత పునరుజ్జీవనం, పాశ్చాత్య ప్రపంచానికి భారతీయ వేదాంతం, ఆధ్యాత్మికత, యోగా, తత్వాలను పరిచయం చేయడంలో కీలకపాత్ర పోషించిన వారిలో ఆయన ముందు వరుసలో ఉంటారు. ఆయన ఓ గొప్ప నాయకుడు. అంతేకాదు.. స్వామిజీ ఉపన్యాసాలు, అక్షరాలు, ఆలోచనలు చాలామందిలో స్ఫూర్తి నింపాయనడంలో సందేహం లేదు.ఈ నేపథ్యంలో యావత్ దేశం స్వామి వివేకానందుని జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఆయన ఈ దేశంపైన ప్రపంచంపైన కురిపించిన విలువైన, ఆదర్శప్రాయమైన ఆణిముత్యాల గురించి మనం మరొక్కసారి నెమరు వేసుకుందాం.

స్వామి వివేకానందుడు 1863 జనవరి 12న జన్మించారు. ఆయన అసలు పేరు నరేంద్రనాథ్ దత్త. అప్పట్లో బెంగాల్‌లో దైవ సమానులైన రామకృష్ణ పరమహంస దగ్గర శిష్యుడిగా చేరి అన్నీ నేర్చుకున్నారు. కానీ వివేకానంద తనకంటూ ప్రత్యేకత చాటుకుంటూ గురువు వద్ద మన్ననలను పొందేవారు.తన గురువు రామకృష్ణుడి దగ్గర అన్ని బోధనలూ, భారతీయ సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు, యోగా వంటివి తెలుసుకున్న వివేకానంద.. వాటిని అమెరికా సహా చాలా దేశాలకు వెళ్లి బోధించారు. అలా ఆయన భారతదేశ సనాతన ధర్మం గొప్పదనాన్ని విదేశీయులకు చాటిచెప్పిన కర్మయోగి ఇండియాలో హిందూ మతంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వివేకానందుడు భారతీయుల్లో ఐక్యతను పెంచి, జాతీయతా భావాన్ని తట్టిలేపారు.ఆయన బోధనలు,సందేశాలు యువతను సన్మార్గంలో నడిపించాయి.నిజానికి ఆయనో స్ఫూర్తి మంత్రం,భావిభారతావనికి మార్గదర్శకం..భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింపచేయడంలో, యువశక్తిని చైతన్యపరచడంలో వివేకానందుడి కృషి అమూల్యం,అనితరసాధ్యం. ఆయన కేవలం ముప్పై తొమ్మిది సంవత్సరాలు మాత్రమే జీవించినప్పటికీ భారతదేశ ఖ్యాతిని, సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన మహాయోగి స్వామి వివేకానంద. భారతదేశంలోనూ, పాశ్చాత్య దేశాలలోనూ తన గురువు రామకృష్ణపరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో అభాగ్యులను విద్యావంతులను చేసి సమాజసేవకు అంకితం చేశారు.స్వామి వివేకానంద జీవితాన్ని చికాగో పర్యటన మలుపుతిప్పిందని చెప్పుకోవచ్చు.1893 సెప్టెంబర్ 11న అమెరికా, చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనానికి భారత ప్రతినిధిగా స్వామి వివేకానంద హాజరయ్యారు. అంత పెద్దకార్యక్రమంలో మాట్లాడేముందు ఒక్కసారి గురువుగారిని స్మరించుకుని సభికులనుద్దేశించి " బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా..! " అని సంబోధించడంతో అందరూ ఒక్కసారిగా ఆశ్చర్యంలో మునిగిపోయారు.సాధారణంగా అమెరికన్లు లేడీస్ అండ్ జెంటిల్మెన్ అంటూ ప్రసంగం మొదలుపెడతారు.కానీ మన ధీరవాణి సౌభ్రాతృత్వ భావనతో ప్రసంగాన్ని ప్రారంభించి అక్కడి వారందరికి భారతీయ మానవ సంబంధాల గొప్పతనాన్ని తెలియపరిచారు. ఆ పదాలు వినగానే అన్ని దేశాల ప్రతినిధులు దాదాపు మూడు నిమిషాలపాటు ఆపకుండా చప్పట్లు కొట్టారు. ఆ చప్పట్లకు సమావేశం మందిరం మారు మోగిపోయింది. అలా భారతదేశ సంస్కృతీ, సంప్రదాయాలను, హైందవ సనాతన ధర్మాన్ని వ్యాప్తి చేయడంలో సఫళీకృతులయ్యారు. భారతదేశం అద్భుతాలకు నిలయమని,సందర్శిస్తే మీకెన్నో విషయాలు బోధపడతాయని విదేశీ ప్రతినిధులను ఆహ్వానించి అందరికి ఆప్తుడయ్యాడు.ఆయన మాటలు తరతరాలకు వన్నె తరగని తారక మంత్రాలు.ఆయన గొంతు నీకేం కావాలో చెబుతుంది. అసలు నీవెవరో నీకు తెలియజేస్తుంది. నిరాశ, నిస్పృహలతో ఓటమి అంచుల దాకా వెళ్లిన నీలో కూడా వెయ్యి ఏనుగుల బలాన్ని నింపుతుంది. అదే వివేక వాణి.ఏ పరిస్థితుల్లో ఉన్నా..నీవు నీ కర్తవ్యం మరిచిపోకపోతే చాలు జరగాల్సిన పనులు అవే జరుగుతాయని,'అపారమైన విశ్వాసం, అనంతమైన శక్తి.. ఇవే మీ విజయసాధనకు మార్గాలు' అని వివేకానందుడు చెప్పారు. ఆయన చెప్పినట్టు 'నిన్ను నీవు జయిస్తే విశ్వమంతా నీకు స్వాధీనమవుతుంది.దేనికి భయపడవద్దు. మీరు అద్భుతాలు సృష్టించగలరు, అందుకు కావాల్సిన కాస్త సంకల్పం' అంటూ యువతలో స్ఫూర్తిని రగిల్చిన వ్యక్తి స్వామి వివేకానంద.యువతను సరైన మార్గంలో నడిపించేందుకు తను ఎన్నో విజయ రహస్యాలను అందరితోనూ పంచుకున్నారు. ఎవరిపైనో భారం వేయకుండా మన శక్తియుక్తులను నమ్ముకోవడమే విజయతీరానికి మార్గం అని నేటి యువత, విద్యార్థులు, క్రీడాకారులు, సైనికులు, ఉద్యోగులు అందరికీ ఆయన ఇచ్చిన సందేశంగా చెప్పవచ్చు. అందుకే ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి.

ఆయన సూక్తులు నిత్యం ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతున్నాయి. భవిష్యత్తులోనూ నింపుతాయి. ఆ మాటకొస్తే ఈ విశ్వం ఉన్నంతవరకూ ప్రతి ఒక్కరిలో ఏదో రూపంలో ఆయన స్ఫూర్తి నింపుతూనే ఉంటాయి.అందుకే వివేకానంద యూత్ ఐకాన్ అయ్యారు. దేశానికి యువతే పట్టుకొమ్మలని ఎన్నో ప్రసంగాలు చేశారు. కానీ ఆయనకు అరుదైన అవకాశాన్ని ఇచ్చింది హైదరాబాద్ మహానగరం.

చికాగో వెళ్ళడానికి ముందే సికింద్రాబాద్ లో 1893, ఫిబ్రవరి 13న చేసిన ప్రసంగమే ఆయన తొలి ప్రసంగంగా నిలిచిపోయింది.ఆ సమావేశంలో 'మై మిషన్ టు ది వెస్ట్' అని చికాగో సమ్మేళనానికి వెళ్లడానికి తను ఎంచుకున్న కారణాలను వివరించి వివిధ మతాల, వర్గాల,కులాల వారందరిని ఆకట్టుకున్నారు.అవగాహనా రాహిత్యంతో కులాలు, మతాలు, వర్గాలుగా వర్ణాలుగా విడిపోయి కొట్టుకుంటున్న నేటి సమాజం వివేకానందుడి సూక్తులతో మరోసారి జాగృతం కావాల్సిన అవసరం ఎంతో ఉంది.నిరాశ,నిస్పృహ సోమరితనం,మూఢ నమ్మకాలు దురలవాట్లు, బానిస మనస్తత్వంతో కొట్టుమిట్టాడుతున్న నేటి యువత వివేకానందున్ని ఆదర్శంగా చేసుకొని దృఢసంకల్పం తీసుకొని ముందడుగు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.దానికి తగ్గట్టుగా ప్రభుత్వం యువతను నైపుణ్యంగల మానవ వనరులుగా తీర్చిదిద్ది దేశ ప్రగతికి వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.వివేకానందుడు ఇచ్చిన స్ఫూర్తితో భారతీయతత్వం, మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలగాలి.ఆ స్ఫూర్తిమంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపాలి. విశ్వగురువు గా ఎదగాలి.దేశం కోసం%ా% తన దేశ యువతను మేల్కొలపాలనే లక్ష్యంతో అనేక ప్రేరణాత్మక ప్రసంగాలు ఎన్నో ఇచ్చారు. ఇలా ఓ కొవ్వొత్తిలా తాను కరిగిపోతూ కూడా దేశంలో వికాసవెలుగుల పంచడం కోసం కృషి చేశారు కాబట్టే ఆయన యూత్ ఐకాన్ అయ్యారు.లే.. లేచి నిలబడు.. గమ్యం చేరేవరకు విశ్రమించకు..అన్న స్ఫూర్తిని పొందుతూ ఎన్ని అవరోధాలు ఎదురైనా అధిగమిస్తూ ముందడుగు వేద్దాం..ఇదే ఆ మహోజ్వల జ్ఞానజ్యోతికి మనం అర్పించే నివాళి..జై హింద్..

బి.ప్రభాకర్ రెడ్డి, సైన్స్ టీచర్,
జి.ప.ఉ.పాఠశాల(బాలురు) మహాదేవపూర్,
లజయశంకర్-భూపాలపల్లి
7569975383

కృష్ణుడి సేవలో తరించిన గోదాదేవి

విగ్రహరూపంలో స్వామిని పరిణయమాడిన మహాసాధ్వి

సంక్రాంతి ఇకముందు ఏటా గోదా కళ్యాణం ప్రత్యేకం

శ్రీరంగం, (నినాదం):

మిగిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్-వళై యాయ్' అని అంటుంటాం కదా. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదాదేవి గొప్పతనం.

ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు వారి అవతారాల్లో. కానీ గోదా దేవి మానవకన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన రంగనాథున్ని వివాహమాడింది. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది దైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచిన ట్లుగా అది కదల గలుగుతుంది, పలకగలుగు తుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శు దరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలొ ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావ ము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బంధించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆంధాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ వీధికి చిత్రవీధి అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీది ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాహమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా కలిసి ఉన్నాడు. తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరులో విష్ణుచిత్తుడనే భక్తుడు ఉండేవాడు. ఈ విల్లిపుత్తూరులోనే శ్రీకృష్ణుడు, మర్రి ఆకు మీద తేలియాడుతూ లోకాన్ని రక్షించాడని నమ్మకం. అందుకే ఇక్కడి ఆలయంలోని ప్రధాన దైవం ఆ చిన్నికృష్ణుడే. విష్ణుచిత్తుడు నిత్యం ఆ కృష్ణునికి పుష్పమాలలని అర్పిస్తూ ఉండేవాడు. ఆయనను విష్ణుభక్తులైన ఆళ్వారులలో ఒకరిగా ఎంచి, ఆయనకు పెరియాళ్వారు అంటే - పెద్ద ఆళ్వారు అన్న గౌరవాన్ని కూడా అందించారు. అలాంటి పెరియాళ్వారు ఒకసారి తులసి మొక్కల కోసం పాదులు తీస్తుండగా ఒక పాప కనిపించింది. ఆమెను సాక్షాత్తూ భగవంతుని ప్రసాదంగా భావించి ఆమెను పెంచుకోసాగాడు విష్ణుచిత్తుడు. ఆమెకు 'కోదై' అంటే - పూలమాల అన్నపేరుతో గారాబంగా పెంచసాగాడు విష్ణుచిత్తుడు. ఆ పేరే క్రమంగా గోదాగా మారింది. గోదాదేవి చిన్ననాటి నుంచి కృష్ణుడి లీలలను ఆడుతూపాడుతూ పెరిగింది. యుక్తవయసు వచ్చేసరికి ఆ భక్తి కాస్తా ప్రేమగా మారిపోయింది. కళ్లుమూసినా, తెరిచినా ఆ నల్లనివాడే కనిపించసాగాడు. తన చుట్టూ ఉన్న స్నేహితురాళ్లంతా ఒకప్పటి గోపికలనీ, తానుండే విల్లిపుత్తూరు ఒకనాటి గోకులమని భావించసాగింది. అంతేకాదు! తన తండ్రి విష్ణు చిత్తుడు రోజూ భగవంతుని కోసం రూపొందించే మాలలను ముందు తనే ధరించి, తనలో ఆ కృష్ణుని చూసుకుని మురిసిపోయేది. ఈ దృశ్యం ఒకరోజు విష్ణుచిత్తుని కంట పడనే పడింది. తన కూతురు చేసిన పని వల్ల ఇన్నాళ్లూ ఆ దేవదేవుని పట్ల అపచారం జరిగిందని బాధపడ్డాడు. కానీ ఆ రోజు కృష్ణుడు అతనికి కలలో కనిపించి, గోదాదేవి సాక్షాత్తూ భూదేవి అవతారమేననీ, ఆమె వేసుకున్న మాలలను ధరించిడం వల్ల తనకు అపచారం కాదు కదా, ఆనందం కలుగుతుందనీ తెలియచేశాడు.ఇలాంటి సంఘటనలన్నీ గోదా మనసులో కృష్ణప్రేమని మరింతగా పెంచాయి.

ఇలా సాగుతున్న గోదాదేవి ప్రేమకు, ఆ కృష్ణుడు లొంగక తప్పలేదు. దాంతో ఆయన విష్ణుచిత్తునికి కనిపించి, గోదాదేవిని శ్రీరంగానికి తీసుకుర మ్మనీ? అక్కడ రంగనాథునిగా వెలసిన తాను గోదాదేవిని వివాహం చేసుకుంటాననీ చెప్పాడు. శ్రీరంగంలోని ఆలయ అర్చకులకు కూడా ఈ విషయాన్ని తెలియచేశాడు. కృష్ణుని ఆదేశాలను విన్న విష్ణుచిత్తుని సంతోషానికి అవధులు లేకుం డా పోయాయి. వెంటనే గోదాదేవినీ, విల్లిపుత్తూ రులోని ప్రజలనూ తీసుకుని శ్రీరంగానికి బయల్దేరాడు. అక్కడ వారి రాక గురించి ముందే తెలిసిన అర్చకులు వారిని ఆలయంలోకి తీసుకువెళ్లారు. పెళ్లికూతురిగా గర్భగుడిలోకి ప్రవేశించిన గోదాదేవి, అందరూ చూస్తుండగా ఆ రంగనాథునిలో ఐక్యమైపోయింది. ఇదంతా మకర సంక్రాంతికి ముందు భోగిరోజు జరిగింది. అందుకే ప్రతి వైష్ణవాలయంలో భోగినాడు గోదాదేవికి, విష్ణుమూర్తితో కళ్యాణం జరుపుతారు.

మహాకుంభమేళా విశిష్టత వేరు

త్రివేణి సంగమంలో స్నానాలు పరమపవిత్రం

ప్రయాగ్‌రాజ్, (నినాదం):

మహాకుంభ మేళా..12 సంవత్సరాలకోసారి వచ్చే హిందువుల మహా సమ్మేళనం. ఇది ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్, హరిద్వార్, నాసిక్, ఉజ్జయినలలో మహాకుంభ మేళా నిర్వహిస్తారు.. జనవరి 13 సంక్రాంతి రోజు ప్రారంభమై ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహాకుంభ మేళాకు దేశ విదేశాల నుంచి 40 కోట్ల హిందువులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ హిందూ మహా సమ్మేళనానికి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు..గంగా, యమునా , సరస్వతి నదుల సంగమం అయిన త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు చేస్తారు. 2025 మహాకుంభమేళా 20258 మహా కుంభమేళా అన్ని కుంభమేళాలలో అత్యంత పవిత్రమైనది. ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. ప్రత్యేకమైన ఖగోళ పరిణామాలు జరిగే గొప్ప కార్యక్రమంగా భావిస్తున్నరు. దాదాపు 400 మిలియన్ల మంది సందర్శకులు, హిందువులు వస్తారని తెలుస్తోంది. ఇది సాధారణ కుంభమేళా కంటే చాలా ఎక్కువ. 2025 మహాకుంభమేళా లాంటిది తిరిగి 2169 వరకు జరగదు. ఈకుంభ మేళాలో పాల్గొని భక్తులకు మంచి అనుభూతిని కలిగిస్తుందని మేళా నిర్వాహకులు చెబుతున్నారు.జ్యోతిష్య శాస్త్ర కారకాలు, ముఖ్యంగా గురు గ్రహం, సూర్యుని స్థానాలు ఈ పవిత్రమైన పండుగ సమయాన్ని నిర్ణయిస్తాయని చెబుతున్నారు. ఈ మహా కుంభమేళా సమయంలో స్నానం చేయడం వల్ల పాపాలు తొలగిపోయి మోక్షం లభిస్తుందని భక్తులు నమ్ముతారు. జనవరి 13 పౌష్ పూర్ణిమతో ప్రారంభమై ఫిబ్రవరి 26 మహా శివరాత్రితో ముగుస్తుంది. మహా కుంభమేళా ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించ బడుతుంది.ఇది అత్యంత పవిత్రమైనది. పూర్ణ కుంభమేళా: నాలుగు ప్రదేశాలలో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. అర్ధ కుంభమేళా ప్రయాగ్‌రాజ్ ,హరిద్వార్‌లలో ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. మాఘ మేళా: మాఘ మాసంలో (జనవరి--ఫిబ్రవరి) ప్రయాగ్‌రాజ్‌లో సంవత్సరానికోసారి జరుగుతుంది.

వాతావరణంలో మార్పులు

మరోమారు తుఫాన్ పరిస్థితులు

విశాఖపట్నం, (నినాదం):

సంక్రాంతి ముందు వాతావరణం మబ్బుగా ఉంటుంది. చలికూడా తీవ్రంగానే ఉంటుంది. అయితే రాబోయే కొద్ది రోజుల్లో.. అంటే సంక్రాంతి పండుగ తర్వాత తుఫాన్ ఏర్పడే అవకాశం ఉందని కేరళ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. కేరళ వాతావరణ శాఖ రిలీజ్ వెదర్ రిపోర్టులో ఈ మేరకు వివరించింది. ఈ నెలాఖరులో బంగాళాఖాతంలో, హిందూ మహా సముద్రంలో తుఫాన్ ఏర్పడే సూచనలు ఉన్నాయని.. అందుకే వాతావరణంలో విపరీతమైన మార్పులు అని వెల్లడించింది. ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో కొన్ని రోజులుగా వేడి వాతావరణం ఉందని.. సంక్రాంతి పండక్కి చలిగాలులు విస్తాయని వెల్లడించింది. బంగాళాఖాతం, హిందూమహా సముద్రం నుంచి భూ వాతావరణంలోకి గాలులు పెరిగాయని.. ఈ ప్రభావంతోనే చలి తీవ్రత విపరీతంగా పెరుగుతుందని కేరళ వెదర్ రిపోర్ట్ వెల్లడించింది.కేరళ వాతావరణ శాఖ నివేదికల ప్రకారం.. బంగాళాఖాతం, హిందూ మహాసముద్రంలో రానున్న వారం రోజుల్లో అల్పపీడనం ఏర్పడ నుందని.. ఇది బలపడి వాయుగుండంగా మారనుందని తెలిపింది. ఈ అల్ప పీడన ప్రభావంతో జనవరి 12, 13 తేదీలలో కేరళలో ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుండటంతో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, వేటకు వెళ్లొద్దని సూచించింది. కేరళ,- కర్ణాటక, లక్షద్వీప్ తీరాల్లో చేపల వేటకు ఎలాంటి అంతరాయం ఉండదని కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి బంగాళాఖాతం దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలో గంటకు 35 నుండి 45 కి.మీ వేగంతో కూడిన బలమైన గాలులు వీస్తాయని.. దీని ప్రభావంతో కేరళ, తమిళనాడులో అక్కడకక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది వెదర్ డిపా÷-టం÷--మెంట్. అలాగే, 11, 12వ తేదీన దక్షిణ తమిళనాడు తీరం, గల్ఫ్ ఆఫ్ మన్నార్‌లోని కన్యాకుమారి ప్రాంతంలో గంటకు 35 నుండి 45 కిమీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్ప పీడనం సంక్రాంతి పండుగ లోపు బలపడి వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని.. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వాయుగుండం తీవ్రమై తుఫాన్ గా మారే అవకాశం ఉందని కేరళ వాతావరణ శాఖ అంచనా వేసింది.

మా కార్యకర్తల జోలికి వస్తే ...

యాదాద్రి భవనగిరి, (నినాదం):

యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీకార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. ఇందిర రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గూండా రాజ్యం చలాయిస్తున్నారని మండిపడ్డారు.యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ గూండాలను పంపి దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారిందని విమర్శించారు. దాడులు, గూండాగిరి తమ మార్కు పాలన అని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంటుందని అన్నారు.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. వెంటనే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలతో పాటు, వారి వెనుక ఉన్న నలగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఢిల్లీలో ముక్కోణపు సిరీస్..!

న్యూఢిల్లీ (నినాదం):

దేశరాజధానికి అసెంబ్లీగా ఉన్న ఢిల్లీ ఎన్నికలపై పట్టుకోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. ఇప్పటి వరకు రెండు ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన ఆప్ మరోమారు గెలుపు ద్వారా హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ సహా అనేకమంది నేతలు అవినీతి కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లడంతో ఆప్ ప్రతిష్ట కొంత మసకబారింది. మరోవైపు ఆప్‌కు చెందిన పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలో ఆప్‌కు గతంలో ఉన్న ఛరిష్మా కనబడడం లేదు. అందువల్ల బిజెపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరిలో జరిగే ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదన్నది ఆసక్తిగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రధానంగా ఢిల్లీ ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది.. ఎందుకంటే దేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీలో ఏ పార్టీలో అధికారంలోకి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. అయితే ఢిల్లీలో ఎవరు గెలుస్తారో అటుంచితో అసలు ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు మొదలయ్యాయి.. మొదటిసారిగా ఎవరు అధికారంలోకి వస్తారు అనే విషయాలపై ఒక్కసారి వెనుక్కు వెళదాం.. ఢిల్లీ లెజిస్లేటివ్ అసెంబ్లీ మొదటిసారిగా మార్చి 7 1952న పార్ట్ సీ కింద ఏర్పాటైంది. దీనిని హెూంమంత్రి కట్టూ ప్రారంభించారు. అసెంబ్లీలో అప్పుడు 48 మంది సభ్యులు ఉన్నారు. ఢిల్లీ ప్రధాన కమిషనర్‌కు సలహాదారు పాత్రలో మంత్రుల మండలి ఉంది. అయినప్పటికీ చట్టాలు చేసే అధికారాలు కూడా దీనికి ఉన్నాయి. మొదటి మంత్రి మండలికి చౌదరి బ్రహ్మప్రకాష్ నాయకత్వం వహించారు. ఆయన ఢిల్లీకి మొదటి ముఖ్యమంత్రి కూడా. అయితే 1953 రాష్ట్రాల పునర్వవస్థీకరణ కమిషన్, రాష్ట్రాల పునర్వవస్థీకరణ చట్టం 1956 ద్వారా రాజ్యాంగ సవరణకు దారితీసింది. ఇది నవంబర్ 1 1956 నుంచి అమలులోకి వచ్చింది. దీని అర్థం ఢిల్లీ ఇకపై పార్ట్ సీ రాష్ట్రం కాకుండా యూనియన్‌గా మార్చబడింది. భారత రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలనలో పాలించబడింది. దీంతో అప్పటి వరకు ఉన్న శాసన సభ, మంత్రి మండలి కూడా ఒక్కసారిగా రద్దయ్యాయి. తదనంతరం ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1957 అమల్లోకి వచ్చింది. అలాగే 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ 56 మంది ఎన్నికై, ఐదుగురు నామినేట్ చేయబడిన సభ్యులుతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అధిపతిగా నియమించారు. అయితే కౌన్సిలు కు శాసన అధికారాలు మాత్రం లేకుండాపోయాయి. బీజేపీకి విషయానికొస్తే అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సమయాల్లో కేవలం ఒకేసారి ఒక్కసారి అధికారంలోకి రావటం, ఢిల్లీ దేశ రాజధాని కావడం దానికి పరువు ప్రతిష్టకు సవాల్‌గా మారింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాకున్నా అటు ఆప్ పార్టీని, బీజేపీ ఓట్ల పరంగా ఏ మేరకు దెబ్బతిస్తుందో వేచి చూడాలి. అయితే 2024 జరిగిన లోక్‌సభ ఫలితాలను బట్టి చూస్తే 52 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉండగా, 10 స్థానాల్లోనే ఆప్‌పార్టీ ఆధికత కనపిస్తుంది. 8 స్థానాల్లో మాత్రం కాంగ్రెస్ బలంగా కనిపిస్తున్నట్లు ఫలితాలు వచ్చాయి. మరీ వచ్చేనెల 5న జరిగే ఎన్నికల్లో ఢిల్లీ పీఠం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే..

పండగలంటే ఊరు..

పాత జ్ఞాపకాలు

రోజులు మారుతున్న కొద్దీ.. జనం ప్లలెలు వదిలి పట్నాలకు వలస వస్తున్నారు. అరకొర ఉపాధి దొరికి కొంత ఊరట కలిగినప్పటికీ సొంతూళ్లను మిస్ అవుతున్న ఫీలింగ్ ఏదో మూలన ఉండక మానదు. అందుకే పండగలు, పబ్బాలు వచ్చినప్పుడు సొంతూళ్లకు వెళుతుంటారు.. దసరా, సంక్రాంతి, దీపావళి పండుగలను ఉళ్లకు వెళ్లి జోరుగా జరుపు కుం టారు. ముఖ్యంగా సంక్రాంతి లాంటి పెద్ద పండగ వచ్చిన ప్రతీసారి అటు ఏపీ ప్రజలు ఇటు తెలంగాణ ప్రజలు సొంతూళ్ల బాట పడతారు. గత పల్లె జ్ఞాపకాలను నెమరు వేసుకుంటుంటారు. చరిత్ర పుస్తకాల్లో చదివేది కాదు మన జీవితాలకి మూలం అని తెలియాలంటే ఊరికి దగ్గరలో ఉన్న పాత గడీ, కోటగోడ, పాతగుడి లాంటివి. మనం చిన్న నాడు చదువుకున్న స్కూల్, ఈతకొట్టిన పెద్ద బావి లాంటి ప్రదేశాలన్నీ పిల్లలతో కలసి ఎంజాయ్ చేయాలని ఉంటుంది. పెంకుటిళ్ళు, మట్టిగోడలూ దాటుతున్నప్పుడూ వాటిమీద దృష్టి పడేలా చెయ్యండి. ఒకప్పుడు మనం తిరిగిన ప్లల

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం

- కాలుష్య రహిత వాతావరణం ఏర్పాటు
- గ్రీన్ ఎనర్జీ ద్వారా రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు
- హరిత ఇంధన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
- మీడియాతో ఇష్టాగోష్టిలో చంద్రబాబు నాయుడు



అమరావతి,జనవరి11 (నినాదం న్యూస్): రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం రానుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ రంగలో ఇదో విప్లవానికి నాంది కానుందని అన్నారు. రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు గ్రీన్ ఎనర్జీ రూపంలో రానున్నాయని తెలిపారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ తయారవుతుందని అన్నారు. మిగిలిన ప్రాంతాల్లో తయారయ్యే సౌర, పవన, పనీపడ్ స్టోరేజ్ విద్యుత్‌ను పూడిమాడకకు తెస్తే వాటి ద్వారా హెడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని చెప్పారు. ఉత్పత్తయ్యే హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం విరీడియాతో ఇష్టాగోష్టి సందర్భంగా హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని దీంతో ఎగుమతులు పెరిగి మనకు లాభం వస్తుందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని తెలిపారు. ఎన్టీపీసీలో బొగ్గు మండించటం ద్వారా వచ్చే కార్బన్ డైయాక్సైడ్‌ని పూడిమడక తెచ్చి హైడ్రోజన్ ఉత్పత్తికి వాడితే కాలుష్యం తగ్గుతుందన్నారు. గ్రీన్ కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టెకోవర్ చేసి గ్రీన్ ఆవెరీనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారని చెప్పారు. ఈ మా-లాంట్ విరీద రూ.25వేలకోట్ల పెట్టుబడులు పెడుతున్నారన్నారు. కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతులు జరుగుతాయని చెప్పారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్సెడ్ గ్యాస్ తయారీకి 500కేంద్రాలు పెడుతోందని వివరించారు. ఒక్కో కేంద్రం రూ.130కోట్ల పెట్టుబడి పెడుతున్నారని చెప్పారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుందని తెలిపారు. ఈ గడ్డి పెంచటానికి ఎకరాకు రూ.30వేల కౌలు రైతులకు రిలయన్స్ చెల్లిస్తుందన్నారు. ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుందని చెప్పారు. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు వెరీడల్‌ను కుప్పంకి తెచ్చిందన్నారు. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుంది. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు వెరీడల్‌ని కుప్పంకి తెచ్చింది. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుంది. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాల ఏర్పాటు ఉచితంగా పెడుతున్నాం. మిగిలిన వారికి కూడా సౌర ఫలకాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ రాయితీ పోను మిగిలిన ఫలకాలను రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చే వరకూ కొంత మొత్తం విద్యుత్ వెనక్కి తీసుకుంటాం. ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చాక యూనిట్ మొత్తం ఇంటి యజమానికి అప్పగిస్తాం. కుప్పంలో కొంతమందికి మానసిక ఎదుగుదల సమస్యలు, వినికిడి, మాటలు రాని సమస్యలు ఉన్నాయి. పిల్లల్లో సృజనాత్మకత పెంచటానికి యాప్‌ల సాయంతో శిక్షణ ఇస్తున్నారు. ఇది సత్ఫలితాలు ఇస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తెస్తాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

గ్రీన్‌కో ప్రాజెక్టుతో తీరనున్న విద్యుత్ సమస్య

- పిన్నాపురం ప్రాజెక్టు ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధి
- ప్రత్యక్షంగా 10వేలమందికి.. పరోక్షంగా 40వేలమందికి ఉపాధి
- ఐటీ తరవాత గ్రీన్ ఎనర్జీపై సీఎం చంద్రబాబు దృష్టి
- అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూసమస్యలపై దృష్టి
- ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించిన డిప్యూటీ సీఎం పవన్

కర్నూలు, జనవరి11 (నినాదం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రీన్ కో ప్రాజెక్టు కోసం రూ.30 వేల కోట్లు పెట్టుబడులు పెట్టారని, ఇంకా పెడుతూనే ఉన్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. భారతదేశంలో ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టారని పవన్ వెల్లడించారు. కర్నూలులో ఏర్పాటు చేసిన గ్రోన్ కో ప్రాజెక్టు ద్వారా 10 వేల మందికి ప్రత్యక్షంగా, 40 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ రంగం తర్వాత గ్రీన్ ఎనర్జీ విరీద ఫోకస్ చేస్తున్నారని, అందుకే వ్యవసాయానికి పనికిరాని భూముల్లో ఇలాంటి అద్భుతమైన ప్రాజెక్టు చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి చెప్పారు. శనివారం కర్నూలు జిల్లాలోని గ్రీన్ కో ప్రాజెక్టును పవన్ కల్యాణ్ సందర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కర్నూలు జిల్లాలో పర్యటించారు. పిన్నాపురం వద్ద ఏర్పాటైన అతిపెద్ద గ్రీన్‌కో సోలార్ పార్క్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్‌ను ఏరియల్ వ్యూ ద్వారా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ విరీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టుకు సంబంధించి 45 హెక్టార్ల భూమి రెవెన్యూ, అటవీశాఖల మధ్య వివాదంలో ఉందని, దాన్ని పరిష్కరించేందుకే తాను వచ్చినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఆఫీసులో కూర్చుని చూడటం వేరని, ఫీల్డ్‌కి వచ్చి నేరుగా చూడటం వేరని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే తానే స్వయంగా గ్రీనో కో ప్రాజెక్టు చూసేందుకు వచ్చినట్లు పవన్ చెప్పుకొచ్చారు. గాలి, నీరు, సౌర కాంతితో విద్యుత్ తయారు చేయడంలో ప్రపంచంలోనే ఇది మొదటి అతిపెద్ద ప్రాజెక్టని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇదో గొప్ప పర్యాటక ప్రాంతం అవుతుందని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ కో ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.12 వేల కోట్లు ఖర్చు చేశామని, ఇంకా రూ.10 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఏపీలో మూడో వంతు విద్యుత్ అవసరాలను ఈ ప్రాజెక్టు తీర్చగలదని ఆయన చెప్పారు. ప్రాజెక్టు విషయంలో ఏ వివాదం ఉన్నా.. కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ప్రభుత్వ భూములు అధికంగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. అటవీ భూములు ఎంతమేర అన్యాక్రాంతం అయ్యాయనే దానిపై త్వరలో డ్రైవ్ పెడతామని ఉపముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఎన్ని ఎకరాల భూములు ఆక్రమణలకు గురయ్యాయి, అలాగే ఇంకా ఎంతమేర మిగిలి ఉన్నాయనే విషయాలను డ్రైవ్ ద్వారా పరిశీలిస్తామని చెప్పారు. ఆ తర్వాత తానే నేరుగా ఫీల్డ్‌లోకి దిగనున్నట్లు పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని సంస్థ కొనుగోలు చేసింది. అందుకు నెల్లూరులో రూ.36 కోట్ల విలువైన భూమిని సంస్థ ప్రభుత్వానికి ఇచ్చింది. ఫారెస్టు, రెవెన్యూ మధ్య 45 హెక్టార్ల భూమి వివాదంలో ఉంది. 11.49 ఎకరాలు రైతుల నుంచి గ్రీన్‌కో కంపెనీ తీసుకుంది. గ్రీన్‌కో కంపెనీకి అంతర్జాతీయంగా మంచి పేరుంది. దేశంలో రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడి పెడుతోంది. మన రాష్ట్రంలో రూ.35వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మొత్తం 2,800 ఎకరాల్లో నిర్మిస్తోన్న ప్రాజెక్టు ఇది. ఇలాంటి సవిరీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదు. ఈ భూమిపై రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం వచ్చింది. వివాదం పరిష్కరించాలని కేంద్రానికి విన్నవించాం అని అన్నారు. ఇంత భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది. సీఎస్ఆర్ కింద పలు కార్యక్రమాలు చేయాలని కోరుతున్నా. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేలా చూడాలి. 50వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గ్రీన్ కో కంపెనీకి ధన్యవాదాలు' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

ఢిల్లీలో ముక్కోణపు సిరీస్..!

- ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి
- ఆప్ ప్రతిష్టకు సవాల్ కానున్న ఎన్నికలు
- వరుసగా మూడోసారి విజయంతో హ్యాట్రిక్‌పై కన్ను
- ప్రతిష్టగా తీసుకుని పోరాడుతున్న బీజేపీ

న్యూఢిల్లీ, జనవరి11(నినాదం న్యూస్): దేశరాజధానికి అసెంబ్లీగా ఉన్న ఢిల్లీ ఎన్నికలపై పట్టుకోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. ఇప్పటి వరకు రెండు ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన ఆప్ మరోమారు గెలుపు ద్వారా హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ సహా అనేకమంది నేతలు అవినీతి కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లడంతో ఆప్ ప్రతిష్ట కొంత మసకబారింది. మరోవైపు ఆప్‌కు చెందిన పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలో ఆప్‌కు గతంలో ఉన్న ఛరిష్మా కనబడడం లేదు. అందువల్ల బిజెపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరిలో జరిగే ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదన్నది ఆసక్తిగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రధానంగా ఢిల్లీ ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది.. ఎందుకంటే దేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీలో ఏ పార్టీలో అధికారంలోకి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. అయితే ఢిల్లీలో ఎవరు గెలుస్తారో అటుంచితో అసలు ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు మొదలయ్యాయి.. మొదటిసారిగా ఎవరు అధికారంలోకి వస్తారు అనే విషయాలపై ఒక్కసారి వెనుక్కు వెళదాం.. ఢిల్లీ లెజిస్టేటివ్ అసెంబ్లీ మొదటిసారిగా మార్చి 7 1952న పార్ట్ సీ కింద ఏర్పాటైంది. దీనిని హోంమంత్రి కట్టూ ప్రారంభించారు. అసెంబ్లీలో అప్పుడు 48 మంది సభ్యులు ఉన్నారు. ఢిల్లీ ప్రధాన కమిషనర్‌కు సలహాదారు పాత్రలో మంత్రుల మండలి ఉంది. అయినప్పటికీ చట్టాలు చేసే అధికారాలు కూడా దీనికి ఉన్నాయి. మొదటి మంత్రి మండలికి చౌదరి బ్రహ్మప్రకాష్ నాయకత్వం వహించారు. ఆయన ఢిల్లీకి మొదటి ముఖ్యమంత్రి కూడా. అయితే 1953 రాష్ట్రాల పునర్వవస్థీకరణ కమిషన్, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా రాజ్యాంగ సవరణకు దారితీసింది. ఇది నవంబర్ 1 1956 నుంచి ఆమలులోకి వచ్చింది. దీని అర్థం ఢిల్లీ ఇకపై పార్ట్ సీ రాష్ట్రం కాకుండా యూనియన్‌గా మార్చబడింది. భారత రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలనలో పాలించబడింది. దీంతో అప్పటి వరకు ఉన్న శాసన సభ, మంత్రి మండలి కూడా ఒక్కసారిగా రద్దయ్యాయి. తదనంతరం ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1957 అమల్లోకి వచ్చింది. అలాగే 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ 56 మంది ఎన్నికై, ఐదుగురు నామినేట్ చేయబడిన సభ్యులుతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అధిపతిగా నియమించారు. అయితే కౌన్సిలుకు శాసన అధికారాలు మాత్రం లేకుండాపోయాయి. ఇలా 1990 వరకు కొనసాగుతూ వచ్చింది. మళ్లీ 1993 సంవత్సరంలో ఢిల్లీ 70 శాసన సభా శాసన సభ ఏర్పాటైంది. అయితే 1993 నుంచి 2008 జరిగిన నాలుగుసార్ల ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పునిచ్చారు. ఒకసారి బీజేపీకి ఇస్తే, మిగిలిన మూడుసార్లు కాంగ్రెస్సుకు ఇచ్చారు. మొట్టమొదటిసారిగా 2013లో జరిగిన ఎన్నికల్లో హంగు వచ్చింది. ఇందులో బీజేకీ 32 సీట్లు వచ్చి అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటికి పార్టీ స్థాపించి ఒక ఏడాది మాత్రమే అయిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి 28 స్థానాలను కైవశం చేసుకుంది. కేవలం 8 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ ఆప్ పార్టీకి మద్దతు ఇవ్వటంతో ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అవినీతి నిరోధక ఎజెండాపై అదికారాన్ని జేజిక్కించుకున్న ఆప్ పార్టీ అవినీతిని దర్యాప్తు చేయటానికి స్వతంత్ర సంస్థను రూపొందించటానికి జన్‌లోక్‌పాల్ బిల్లును ఆమోదించటానికి ముందుకొచ్చింది. కానీ దాని పదవీకాలం రెండు నెలలలోపే ఉండటంతో ఆప్ జాతీయ కన్వీనర్, మొదటిసారి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లోక్‌పాల్ బిల్లును ఆమోదించడంలో విఫలమయ్యారు. దీంతో ఆయన రాజీనామా చేయడంతో మళ్లీ రాష్ట్రపతి పాలనలోకి వెళ్లింది. అయితే 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలు వచ్చాయి. ఆప్ పార్టీ అఖండ విజయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీలో సీట్లలో 67 సీట్లు మరియు అత్యధికంగా 54.34 ఓట్ల శాతం సాధించింది. బీజేపీ మూడు స్థానాలు రాగా కాంగ్రెస్ ఖాతా తెరవకుండాపోయింది. అధికారంలోకి వచ్చిన ఆప్‌పార్టీ మహిళలకు ఉచిత నీరు, విద్యుత్, ప్రజా రవాణా సహా అనేక సంక్షేమ పథకాలు అమలుతో ఆప్ పార్టీ 2020 మరోసారి భారీ మెజార్టీ విజయం సాధించింది. అయితే 2025 కంటే కొంచెం తక్కువగా 62 సీట్లు మాత్రమే వచ్చి 53.57 శాతం ఓట్ల శాతానికి సాధించింది. బీజేపీకి 8 స్థానాలు రాగా ఓట్లు శాతం 38.51 శాతానికి పెంచుకుంది. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కూడా ఖాతా తెరవకుండాపోయింది. అయితే 2025 ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది వీడని చిక్కుముడిగా మిగిలిపోయింది. ఎందుకుంటే ఇప్పుడు 2024 గత రెండేళ్లుగా ఆప్‌పార్టీకి అవినీతి మరకలు అంటుకొని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు హోమంత్రి కూడా జైలు ఊసలు లెక్కించారు. ఇంకా ఆ కేసుపై విచారణ కూడా నడుస్తునే ఉంది. అందుకే ఈ ఎన్నికలు ఆప్‌పార్టీకి చాలా కీలకంగా మారాయి. ఒకవేళ ఈ ఎన్నికల్లో ఓడిపోతే బీజేపీ నుంచి మరింత ఒత్తిడి పెరిగి ఇంకా అనేక కేసులు బనాయించే అవకాశం ఉంది. ఇక బీజేపీకి విషయానికొస్తే అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సమయాల్లో కేవలం ఒకేసారి ఒక్కసారి అధికారంలోకి రావటం, ఢిల్లీ దేశ రాజధాని కావడం దానికి పరువు ప్రతిష్టకు సవాల్‌గా మారింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాకున్నా అటు ఆప్ పార్టీని, బీజేపీ ఓట్ల పరంగా ఏ మేరకు దెబ్బతిస్తుందో వేచి చూడాలి. అయితే 2024 జరిగిన లోక్‌సభ ఫలితాలను బట్టి చూస్తే 52 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉండగా, 10 స్థానాల్లోనే ఆప్‌పార్టీ ఆధిక్యత కనపిస్తుంది. 8 స్థానాల్లో మాత్రం కాంగ్రెస్ బలంగా కనిపిస్తున్నట్లు ఫలితాలు వచ్చాయి. మరీ వచ్చేనెల 5న జరిగే ఎన్నికల్లో ఢిల్లీ పీఠం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే..?

కత్తిపూడి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

ముగ్గురు మృతి... మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

అమరావతి, జనవరి 11(నినాదం న్యూస్): ఏపీలోని కాకినాడ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. జిల్లాలోని కత్తిపూడి జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఆగిఉన్న లారీని వెనుక నుంచి వచ్చిన కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో కారులో ఉన్న ఇద్దరు మహిళలు అక్కడికక్కడే చనిపోగా ఒకరు చికిత్స పొందుతూ మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను పోలీసులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. వీరి పరిస్థితి విషమంగా ఉందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. భీమవరం నుంచి అన్నవరం దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

సుదర్శన చక్రత్తాళ్వార్‌ను పవిత్ర పుష్కరిణిలో చక్రస్నానం

తిరుమల, జనవరి 11(నినాదం న్యూస్): వైకుంఠ ద్వాదశి సందర్భంగా తిరుమలలో ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్తర ద్వారా దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. పదిరోజుల పాటు నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా శనివారం పుష్కరిణి తీర్థ ముక్కోటిలో చక్రస్నానం నిర్వహించారు. అనేక వేల తీర్థాలలో, స్వామి పుష్కరిణి అత్యంత పవిత్రమైనదని అర్చకులు తెలిపారు. శనివారం వేకువజామున సుదర్శన చక్రత్తాళ్వార్‌ను పవిత్ర పుష్కరిణి వద్దకు చిన జీయర్ స్వామి సన్నిధిలో వేద మంత్రాలతో తీసుకువచ్చి చక్రస్నానం నిర్వహించారు. అనంతరం చక్రత్తాళ్వార్ తిరిగి ఆలయానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్యామలరావు, బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, డీఈవో లోకనాథం, పేష్కార్ శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నిన్న స్వామివారిని 60,094 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 14,906 మంది తలనీలాలు సమర్పించుకున్నారని ఆలయ అధికారులు వివరించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 2.45 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని సాయి రాఘవేంద్ర కన్‌స్ట్రక్షన్స్ చీఫ్ ఎం జనార్దన్ అనే భక్తుడు శ్రీ వెంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్ట్‌కు రూ. 10 లక్షలను విరాళంగా అందించారు. శనివారం తిరుమలలోని క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు విరాళం చెక్కును అందజేశారు.

ఏపీలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి

- ట్వీటర్ ద్వారా వెల్లడించిన ఏపీ సీఎం చంద్రబాబునాయుడు



అమరావతి, జనవరి 11 (నినాదం న్యూస్): బీసీల ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ట్విటర్ వేదికగా వెల్లడించారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని, కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహ రెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని సీఎం పేర్కొన్నారు. ఆనాటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించామని ఆయన తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి మంత్రి లోకేష్ నివాళి అర్పించారు. వడ్డే ఓబన్నకు ఆదర్శంగా మెరుగైన సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కబ్జా భూమల్లో దివ్యాంగుల కాలనీ కట్టాలి : బండి

సిరిసిల్ల, జనవరి11 (నినాదం న్యూస్): ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు కొంపలు ముంచారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపణలు చేశారు. కబ్జా భూములను స్వాధీనం చేసుకొని దివ్యాంగులకు కాలనీ కట్టాలని డిమాండ్ చేశారు. రాజన్నసిరిసిల్ల పర్యటనలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇష్టాను రీతిన మాట్లాడితే సమాజం గుర్తించదని, పదవి ప్రజలు పెట్టిన భిక్ష అని బండి సంజయ్ తెలిపారు. ధరణితో ఓ కుటుంబం లాభపడిందని, కబ్జా భూములు స్వాధీనం చేసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేయొద్దని ఆయన కోరారు. ఈ విషయంలో మా సహకారం ఉంటుందని బండి స్పష్టం చేశారు.

పోలవరంను సందర్శించిన పార్లమెంట్ కమిటీ

- ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత వైకాపాకు లేదన్న మంత్రి

ఏలూరు, జనవరి11(నినాదం న్యూస్): పోలవరం ప్రాజెక్ట్‌ను రాజీవ్ ప్రతాప్ రూఢ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీ సభ్యుల బందం శనివారం సందర్శించింది. వారితో పాటు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ ఈ నెలలో డయాఫ్రమ్ వాల్ కాంక్రీట్ పనులు మొదలుపెడతామని.. 2027 సెప్టెంబర్ కల్లా ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పోలవరంను 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్‌ను నిర్మిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మండిపడ్డారు. 2017లో పోలవరం నిర్వాసితులకు చంద్రబాబు రూ.800 కోట్ల పరిహారాన్ని అందించారని.. ఇప్పుడు మరో రూ.800 కోట్లకు పైగా నిధులను అందించారని చెప్పారు. . రాజీవ్ ప్రతాప్ రూఢీ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వాగతం పలికారు. గత టీడీపీ ప్రభుత్వంలో 72 శాతం ప్రాజెక్ట్ పనులు పూర్తి చేశాం, వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ ను 20 ఏళ్ల వెనక్కి తీసుకు పోయింది. 18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని విమర్శించారు.. పోలవరంను విధ్వంసం చేసిన, నిర్వాసితులను నిర్లక్ష్యం చేసిన, డయాఫ్రమ్ వాల్ ను ధ్వంసం చేసిన జగన్ కు, వైసీపీకి పోలవరం పై మాట్లాడే అర్హత లేదన్నారు..ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ జనవరిలో డయాఫ్రమ్ వాల్ కాంక్రీట్ పనులు మొదలు పెడతాం. 2027 సెప్టెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేయాలని చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ కు పూర్తి చేసేలా పని చేస్తున్నాం అన్నారు. గత వైసీపీ పాలనలో నిర్వాసితులకు ఒక్క రూపాయు పరిహారం అందలేదు, నిర్వాసితుల కాలనీల నిర్మాణం జరగలేదు.. బిల్లుల చెల్లింపులు జరగలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు..

యువకుల మృతి ఘటనపై కవిత దిగ్భ్రాంతి

హైదరాబాద్, జనవరి11(నినాదం న్యూస్): సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు మృతి చెందడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దురదృష్ట కర సంఘటనలు జరగకుండా ఉండేందుకు జలాశయాల వద్ద పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు ఇవాళ ఉదయం కొండపోచమ్మ సాగర్ చూసేందుకు వచ్చారు. అక్కడ చాలాసేపు సరదాగా గడుపుతూ వీడియోలు తీసుకున్నారు. ఈ క్రమంలో సెల్ఫీ దిగేందుకు ప్రయత్నిస్తుండగా వారంతా డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు వారిని రక్షించే ప్రయత్నాలు చేశారు. కానీ అప్పటికే ఐదుగురు యువకులు మరణించారు. మిగిలిన ఇద్దరిని సురక్షితంగా కాపాడగలిగారు.

సంక్రాంతి ప్రయాణిక

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

- జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు
- వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తించేలా చర్యలు
- 20 రోజులు ఉపాధిహామీ పని చేసిన భూమి లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
- ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జనవరి 11(నినాదం న్యూస్): అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగాలిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడీఓ, మండల పంచాయతీ అధికారి, మండల వ్యవసాయ అధికారి ఈ పథకాల అమలుకు బాధ్యత వహించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులలో అనవసర అపోహలు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఇల్లు లేదా కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్ లే ఔట్, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాములకు , మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుకూలంగా లేని భూములను జాబితా నుంచి తొలగించి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అమలు చేయాలని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించి లబ్దిదారుల జాబితా ప్రదర్శించాలని, గ్రామ సభలో జాబితాపై ఏవైనా అభ్యంతరాలు వస్తే ఎంపిడీఓ 10 రోజులలోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, పట్టణాలలో మున్సిపల్ కమీషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడత క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఈ జాబితాను అధికారులు జనవరి 15 లోగా ధ్రువీకరించి జనవరి 20 లోపు అభ్యంతరాలను స్వీకరించి జాబితా అందజేయాలని, గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఆ వివరాలను జిల్లా ఇంచార్జి మంత్రికి అందించాలని, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది మంత్రి పరిగణ ప్రకారం నిర్ణయం తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

9 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్) : ప్రజల వద్ద ఇంటింటికి తిరిగి రేషన్ దుకాణాల ద్వారా సేకరించిన రేషన్ బియ్యాను గోదాంలకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. నగరంలోని గౌతం నగర్ కు చెందిన కన్ రాజ్ బాలరాజ్ తన ఆటోలో 9 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా రెడ్ హ్యాండేడ్‌గా పట్టుకున్నారు. పిడిఎస్ మాఫీయా నిర్వహకులకు అందచేసేందుకు వెళుతుండగా పట్టుకున్నట్టు పోలిసులు తెలిపారు. ఈ మేరకు 1వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భోగి వేడుకల్లో అపశ్రుతి

- భోగి మంటల్లో పెట్రోల్ పోయడంతో ప్రమాదం
- రెండో తరగతి విద్యార్థినికి గాయాలు
- స్కూల్ యజమాన్యంపై కేసు నమోదు

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల సెయింట్ జేవియర్ స్కూల్ లో భోగి వేడుకల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. ఈ సంధర్భంగా పాఠశాలలో బోగి మంటలు వేశారు. అక్కడ మంటల కోసం పెట్రోల్ పోయడంతో మంటలు అంటుకుని విద్యార్థినీలకు గాయాలు అయ్యాయి. సీతారాం నగర్ కు చెందిన రెండో తరగతి విద్యార్థినికి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, బంధువులు స్కూల్ ఎదుట అందోళనకు దిగారు. దానితో పాఠశాల యాజమాన్యం స్కూల్ విద్యార్థులను పంపించి వేసి లోపల నుంచి తాళాలు వేసుకున్నారు. ఎలాంటి ప్రమాధం జరుగలేదని అనడం, ఎవ్వరికి గాయాలు కాలేదని చెప్పడం దారుణం. విద్యాశాఖ శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రకటించగా సేయింట్ జేవియర్స్ స్కూల్ లో మాత్రం విద్యార్థులతో సంక్రాంతి వేడుకలను నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖాధికారులు నిర్లక్ష్యం కారణంగా సెలవులలో వేడుకలు నిర్వహిస్తు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థిని తండ్రి జనార్ధన్ ఫిర్యాదు మేరకు స్కూల్ యజమాన్యంపై 5వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేషన్‌పై కాషాయ జెండ ఎగురవేయడమే మా లక్ష్యం

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్) : భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన వారికీ హైదరాబాద్‌లోని ఎంపీ అరవింద్ నివాసంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ మండల అధ్యక్షులు మాట్లాడుతు తమ పైన నమ్మకంతో పార్టీ అదినాయకత్వం అప్పగించిన బాధ్యతలు నిష్పక్షపాతంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఇందూర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగురావేయడమే తమ లక్ష్యంగా పని చేస్తామని తెలియజేసారు. ఈ అవకాశం కల్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కి ప్రతేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగోళ్ళ లక్ష్మీనారాయణ నూతనంగా ఎన్నుకోబడ్డ మండల అధ్యక్షులు నాగరాజు, ఇప్పకాయల కిషోర్, బాలాపురం ఆనంద్ రావు, గడ్డం రాజు, తారక్ వేణు గోపాల్, మెట్టు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెల్లార్ కమిటీకి సన్మానం

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం న్యూస్) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లోని సెల్లార్ కమిటీని గుమస్తా సంఘం ఘనంగా సన్మానించారు. శనివారం మార్కెట్ యార్డులోని గుమస్తా సంఘంలో సెల్లార్ కమిటీ అధ్యక్షులు దేవేందర్, ప్రధాన కార్యదర్శి హనుమంతులను గుమస్తా సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బాల ఆంజనేయులు, కోశాధికారి గట్ల శ్రీనివాస్‌లు ఘనంగా సన్మానించారు.

మైసిగండిలో ఘోర రోడ్డు ప్రమాదం

మహేశ్వరం, జనవరి 11 (నినాదం న్యూస్): స్కార్పియో ఢీకొని ఇద్దరు దుర్మరణం, ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామస్థులుగా గుర్తింపు హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందగా బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ ఆలయం వద్ద చోటు చేసుకుంది. శనివారం కడ్తాల్ సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గుల మండలం ఇర్విన్ పంచాయితీ పరిధిలోని దిల్వార్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన బావాజీ వెంకటయ్య, బావాజీ బిమయ్య, శివ బైక్ పై హైదరాబాద్ నుంచి సొంత గ్రామానికి వెళుతుండగా మైసిగండి వద్ద వెనుకాల వస్తున్న స్కార్పియో కారు బైక్ ను ఢీకొట్టి బులెరా వాహనాన్ని ఢీకొనగా బులెరా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న వెంకటయ్య, బిమయ్య ఇద్దరు దుర్మరణం చెందారు. గాయపడ్డ శివని ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి కడ్తాల్ సీఐ శివప్రసాద్, ఎస్సై వరప్రసాద్ చేరుకొని మృతదేహాలను కల్వకుర్తి పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చెసినట్లు సీఐ తెలిపారు.

యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

చేవెళ్ల, జనవరి 11 (నినాదం న్యూస్): స్వామి వివేకానంద 162 జయంతిని పురస్కరిం చుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఉదయం 10:30 జయంతి కార్యక్రమం ఉంటుందని, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ దేవర సమత వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు మార్గదర్శకులు. ఆయన ప్రసంగాలు నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి. అన్ని మతాల ఒక్కటే అని బోధించి ఐక్యతగా ఉండాలని చాటిన చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో యువకులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

26 నుంచి నాలుగు సంక్షేమ కార్యక్రమాల అమలు..



- ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో నిర్మించిన గృహ సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, జనవరి -11(నినాదం న్యూస్): జనవరి 26 నుంచి పేద ప్రజల కోసం నూతనంగా నాలుగు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో నిర్మించిన 80 ఇళ్ల గృహ సముదాయాన్ని ప్రారంభించి, ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అప్పగించారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి సంక్రాంతి కానుకగా పేదలకు 80 డబుల్ బెడ్ రూం ఇండ్లు అందిస్తున్నామని అన్నారు. సంవత్సరం క్రితం ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని, గత 10 సంవత్సరాల సమయంలో జరిగిన అవకతవకలను సరి చేసేందుకు సంవత్సర సమయం పట్టిందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు మన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇల్లు అని, రాబోయే రోజులలో వేల సంఖ్యలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చడంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతుకూలీ లకు ఆర్థిక సహాయం వంటి పథకాలపై చర్చించామని, అర్హులకు జనవరి 26 నుంచి ఈ పథకాలు అమలు అవుతాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు అందుతాయని, వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి 12 వేల రైతు భరోసా అందిస్తామని, భూమిలేని నిరు పేద కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడతలుగా అందిస్తామని అన్నారు. జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, మొదటి విడతలో ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ కు 3500 ఇండ్లు అందిస్తున్నామని, లబ్ధిదారుల సర్వే 90 శాతం పూర్తయిందని, గ్రామ కమిటీలు, గ్రామ సభలు పెట్టి అందరి సమక్షంలో అర్హులను ఎంపిక చేసి వారికి ఇండ్లు ఇస్తామని అన్నారు. రాబోయే రోజులలో రోడ్డు, పార్క్ నిర్మాణ పనులు ప్రారంభమవు తాయని, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇండ్ల కోసం చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు నేడు శుభ దినమని అన్నారు. భూమి లేని నిరుపేదలకు సంక్రాంతి లోపు ఇండ్లు ఇవ్వాలనే లక్ష్యంతో గత నాలుగు నెలలుగా మంత్రి తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల నేడు ఇండ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇప్పుడున్న ఇండ్లకు రోడ్డు కోసం కూడా మంత్రి రెండు కోట్లు మంజూరు చేశారని, అదే విధంగా ప్రజల కోరిక మేరకు జనవరి 20 లోపు ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజల అవసర పనులను మంత్రి వెంటపడి అధికారులతో చేయిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.మెప్మా ద్వారా మహిళలకు స్వయం ఉపాధి యూనిట్లు కూడా త్వరలో మంజూరు అవుతాయని అన్నారు. కుల, మతాలకు అతీతంగా పేదలకు ఇండ్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, కాలనీలో నివసిస్తున్న ప్రజల కోసం డంపింగ్ యార్డ్ నుంచి ఇక్కడి వరకు 2 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు చివరి దశకు చేరాయని, వచ్చేవారం పనులు ప్రారంభమవుతాయని అన్నారు. కాలనీ మధ్యలో అందుబాటులో ఉన్న ఎకరం స్థలంలో 50 లక్షలతో పిల్లల కోసం ప్రత్యేక పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, , సంబంధిత అధికారులు, 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమార్, 59వ డివిజన్ కార్పొరేటర్ పట్టపోతుల లలిత రాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన

మణుగూరు, జనవరి 11(నినాదం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శనివారం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లశంకుస్థాపన చేశారు. ఎంతోకాలంగా మున్నూరు కాపు సంఘం సభ్యులకు చిరకాల వాంఛ నేటితో నెరవేరింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాపు సంఘ సభ్యుల కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వ తరపున కమ్యూనిటీ హాలు నిర్మించేందుకు ముందుకు వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సేకరించాలని స్థానిక తహసిల్దార్ రాఘవరెడ్డికి ఆదేశాలు ఇవ్వగా అనుకున్న సమయంలో స్థలాన్ని కేటాయించి ఆయన నిబద్ధతను చాటుకున్నారు. ఇందులో కాపు సంఘ సభ్యుల నాయకులు కృషి కూడా ఎంతో ఉందని ఈ నిర్మాణానికి నన్ను వెన్ను తట్టి కృషి సల్పటం నాకెంతో ఆనందాన్ని కలిగించిందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు మణుగూరు ప్రాంతంలో దాదాపు అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ హాలులు ఉండటం. ఒక మున్నూరు కాపు సంఘానికి లేకపోవడం నాకు వెలితిగా కనిపించిందని ఎమ్మెల్యే అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మున్నూరు కాపు సంఘం సభ్యులు నాకెంతో అండదండలుగా నిలబడ్డారని వారు కృషితో నేను అత్యధిక మెజార్టీతో గెలవడం జరిగిందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ రాఘవరెడ్డి ఎంపీడీవో శ్రీనివాసరావు ఏఈ రామారావు డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మణుగూరు కాపు సంఘం నాయకులు అధ్యక్షులు కృష్ణమోహన్ సెక్రెటరీ గాండ్ల సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మున్నూరు కాపు సంఘానికి చెందిన సభ్యులు పాల్గొన్నారు.

కడ్తాల్ బీజేపీ మండల అధ్యక్షుడిగా మహేష్

మహేశ్వరం, జనవరి 11(నినాదం న్యూస్): కడ్తాల్ మండలం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా దోనాదుల మహేష్ ఎన్నికయ్యారు. శనివారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం నూతన అధ్యక్షులుగా మహేష్‌ను మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజి ఆచారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆచారి కు పెద్దలకు నూతన అధ్యక్షులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ.. మండల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తనను అధ్యక్షులు గా ఎన్నికైనందుకు మండల, రాష్ట్ర, జిల్లా, నాయకుల కార్యకర్తల జాతీయ, రాష్ట్ర సంఘం ప్రతినిధుల వాసులకు మహేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు సభ్యులు పెద్దలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

దక్కన్ సర్కార్ సినిమా పాట ఆడియో విడుదల

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్) : కళ ఆర్ట్స్ బ్యానర్‌లో కళా శ్రీనివాస్ దర్శకత్వంలో నిర్మించిన "దక్కన్ సర్కార్" సినిమా పాట ఆడియో లాంచ్ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో సినీ నటులు ఘర్షణ శ్రీనివాస్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సినిమా ను నిజామాబాద్ జిల్లాకు చెందినకథ, స్క్రీన్ ప్లే, దర్శకులు కళా శ్రీనివాస్ నిర్మించారు. ఈ సందర్భంగా సీనియర్ నటులు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ నేపథ్యంలో వెలువడుతున్న ఈ సినిమాలో పెదవుల్లో చిరునవ్వు అనే పాట అద్భుతంగా వచ్చిందని ఈ పాట మంచి ఆదరణ పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సినీ హీరో చాణక్య, సెకండ్ హీరోయిన్ మౌనిక, డిఓపి నరహరి, సంగీత దర్శకులు మల్లిక్ పాల్గొన్నారు.

చదువుతో పాటు యువత క్రీడలో రాణించాలి

మహేశ్వరం, జనవరి 11 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సరం సంక్రాంతి శుభాకాంక్షలు యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం ఈదమ్మబండ తాండా లో నిర్వహించిన ఉమ్మడిజిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి క్రీడ యువతులు కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానికులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. యువత విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలంటే యువత సమాజ సేవలో ముందుండాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు దశరత్ నాయక్, విజితా రెడ్డి,అనురాధ పత్యనాయక్,మాజీ వైస్ ఎంపీపీ లు వెంకటయ్య గౌడ్,హైజాక్,మాజీ ఎంపీటిసిలు జ్యోతి నిరంజన్, హనుమంత్ నాయక్,మాజీ సర్పంచ్లు అంజి,అపర్ణ తిరుమల రావ్,మాజీ ఉప సర్పంచ్ నిరంజన్ మరియు తాండా పెద్దలు ఆర్గనైజర్స్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని పాకాల ఆడిటోరియం

నర్సంపేట, జనవరి 11(నినాదం న్యూస్):

నర్సంపేట పట్టణ అభివృద్ధిలో భాగంగా ఆనాడు టీయుఎఫ్ ఐడిసిఓ నుండి నిర్మించిన పాఖాలా ఆడిటోరియం నేటికి ప్రారంభానికి నోచుకోలేదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్స్ తో ఆడిటోరియం ను మాజీ ఎమ్మెల్యే పెద్ది సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ నర్సంపేట పట్టణ, నియోజకవర్గ ప్రజల పెళ్లిళ్ల సౌకర్యం కొరకు ఈ ఫంక్షన్ హాల్ నిర్మించడం జరిగిందన్నారు. తక్కువ ధరకు ఏసి ఆడిటోరియం తీసుకు రావాలని రాష్ట్ర, జిల్లా స్థాయి రివ్యూలు, సభలు, సమావేషాల కోసం 95 శాతం నిధులతో నిర్మించడం జరిగిందని వివరించారు. 14 నెలలు అవుతున్నా అప్పుడు ఏ స్థితిలో ఉందొ, నేడు అదే స్థితిలో ఉన్నదన్నారు.నర్సంపేట పట్టణ అభివృద్ధి పైన ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని, లేని ఏడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని పెద్ది పిలుపు నిచ్చారు.పట్టణ పార్టీ అధ్యక్షులు, మునిసిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ లు, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఇరుముడిలో పాల్గొన్న పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట, జనవరి 11(నినాదం న్యూస్):

నర్సంపేట శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో కన్య స్వామి వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్ ల మాల ఇరుముడి కార్యక్రమం శనివారం జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి కుమార్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, డ్యాగం శివాజీ, బండారి ప్రకాష్, మైదం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధార్థలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

నర్సంపేట, జనవరి 11 (నినాదం న్యూస్):

నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట మండల కేంద్రం లోని సిద్ధార్థ హైస్కూల్లో ముంద స్తుగా సంక్రాంతి పండుగలు వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో భోగి మంటలు వేసి ఆటపాటలను నిర్వహించడం జరిగింది. అదే విధంగా సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళలకు బహుమతులు అందించారు మొదటి బహుమతి ఎం సింధు రూ. 3016. ద్వితీయ బహుమతి కుండే లావణ్య రూ 2016. తృతీయ బహుమతి యాట శ్రావణి. రూ.1016లను. కన్సోలేషన్ బహుమతులు పులి మయూరి, నిమ్మ మౌనిక, సిహెచ్ రచన లకు రూ. 516లను అదించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని వివరించారు ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ విజయ కంది గోపాల్ రెడ్డి .రిటైర్డ్ ఉపాధ్యాయుడు మూర్తి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఇన్‌స్పైర్‌లో ఏకశిల స్కూల్

వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):

మహబూబ్‌నగర్ జిల్లా విద్యా శాఖ జడ్చెర్లలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ పోటీలలో ఐనవోలు మండలం, ఖమ్మం హైవేలోని ఏకశిల సిబిఎస్ఇ అండ్ స్టేట్ స్కూల్స్ నుండి 8 వ తరగతికి చెందిన కొండేటి జెస్సీ అద్భుతమైన ప్రతిభ కనబరిచి, హనుమకొండ జిల్లా నుండి రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ లో ప్రథమ స్థానం సాధించి, జాతీయ స్థాయి ఇన్ స్పైర్ పోటీలకు ఎంపికయ్యారని ఏకశిల విద్యా సంస్థల అధినేత డా. గౌరు తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఆల్ రౌండ్ డెవలప్ మెంట్ తో పాటు ప్రస్తుత సమాజానికి సైన్స్ అవసరం చాలా పెరిగిందని, ఎన్ని చట్టాలు చేసినా మహిళల రక్షణ ఇబ్బందిగా ఉందన్నారు. ఇది టెక్నాలజి యుగమని, సైంటిఫిక్ కోణంలో విద్యార్థులు క్రొత్త ఆవిష్కరణలు చేయాలని, అందులో భాగంగా ఏకశిల హై స్కూల్ సైన్స్ ఎక్స్ పర్ట్ గుర్రం రమేష్ సూచనల ద్వారా 8వ, తరగతికి చెందిన కె. జెస్సీ కనుగొన్న "ఎ గ్లోవ్ ఫర్ వుమెన్ ప్రొటెక్షన్" అనే ప్రాజెక్ట్ జాతీయ స్థాయి ఇన్ స్పైర్ కి ఎంపికవడం గర్వకారణమన్నారు. ఈ ప్రాజెక్ట్ సహాయంతో విపత్కర పరిస్థితుల నుండి మహిళల రక్షణ చాలా సులభమన్నారు. ఏకశిల గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ సరికొత్త ఆవిష్కరణలతో దేశానికి సేవ చేయాలని విద్యార్థులకు,ఉపాధ్యాయులకు హితవు పలికారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం డి. బాబా మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు అవసరమయ్యే ఆధునిక ప్రయోగాల కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ఈసందర్భంగా అభినందించారు. భారతావనికి యువ సైంటిస్టులని అందించాలన్న ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని, పాండిచ్చేరిలో జరిగే జాతీయ స్థాయి ఇన్ స్పైర్ కి హాజరౌతామన్నారు. అనంతరం గైడ్ ఎక్స్ పర్ట్ రమేష్, విజేత జెస్సీలను మెమొంటో, సర్టిఫికెట్, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె. రవి కిరణ్, గైడ్ టీచర్ గుర్రం రమేష్, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొదటి తరం స్వతంత్ర సమరయోధుడు శ్రీవడ్డె ఓబన్న

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 11(నినాదం న్యూస్):

నర్సంపేట పట్టణానికి చెందిన వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వడ్డెర ఓబన్న జయంతి వేడుకలకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ఓబన్న ధైర్యవంతుడు పరాక్రమశాలి స్వాతంత్ర సమరయోధుడు శ్రీ వడ్డెర ఓబన్న అన్నారు. రాష్ట్రమంతా జయంతిని అధికార పూర్వకంగా జరుపుకుంటున్నారన్నారు.వడ్డెర సంచార జాతి కులమునకు చెందిన వడ్డెర ఓబన్న రేనాటి ప్రాంతంలో ఈయన జన్మించారని,బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో ఘర్షణలు జరిగినాయన్నారు. ఘర్షణలు క్రమేపి సాయుధ పోరాటాలుగా మారినై ఆ పోరాటాల్లో ముఖ్యమైనదని పేర్కొన్నారు.ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాట పోరులో సైన్యాధ్యక్షుడుగా వడ్డెర ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను చరిత్ర మర్చిపోనిదన్నారు. వడ్డెర్లకు భయం లేదు పోరాటంలో ఉరుకులు పెట్టించడంలో ముఖ్యపాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న నరసింహారెడ్డి కి ముఖ్య అనుచరుడుగా తన నాయకుడిని, అతని కుటుంబాన్ని కూడా కాపాడడంలో ముఖ్యపాత్ర పోషించాడన్నారు. ఓబన్న వడ్డెర జాతీయ కాదు సభ్య సమాజం గర్వించదగ్గ వ్యక్తి అని తెలిపారు.

అధికారం ఇచ్చినోళ్లను.. అరిగోస పెట్టే చరిత్ర కాంగ్రెస్‌ది

- రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ సర్కార్
- పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేస్తాండ్లంటే దౌర్జన్యం చేస్తరా
- నియంతృత్వ వైఖరి కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి...మంత్రి
- మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసుధనాచారి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం న్యూస్):
ఎవరైతే అధికారం ఇస్తరో వాళ్ల బాగోగులకు బిన్నంగా ఆర్తనాదాలు కల్పించి అరిగోస పెట్టే చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందని మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసుధనా చారి అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బాగంగా చేపట్టిన కెనాల్ పనులతో తమకు అన్యాయం జరుగుతుందని ఆందోళన చేస్తున్న మహాదేవ్‌పూర్ మండలం ఎలికేశ్వరం, సూరరంలోని భూనిరాస్వితులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌తో కలిసి ఆయన పరామర్శించి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 1956 నుంచి 2014 వరకు ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో ప్రజలు అనేక కష్టనష్టాలను అనుభవించారన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత ప్రజలను అనేక అన్యాయాలకు గురి చేసిందన్నారు. అయితే వీటన్నింటికి పరిష్కారం ఒక్క తెలంగాణరాష్ట్ర ఏర్పడటమే అని గుర్తించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ సాధన జీవితాశయంగా చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ఉద్యమ శక్తికి తలొగ్గిన అప్పటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణాను ఇచ్చిందన్నారు. అయితే దేశం, రాష్ట్రంలో అత్యధిక శాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని, వ్యవసాయమే జీవనాధారంగా చేసుకుని బతికుతున్న తరుణంలో ఆనాటి కాంగ్రెస్ పాలనలో ఏ రోజు రైతు సుఖంగా ఉన్న సందర్భాలు లేవన్నారు. సాగునీరు, కరెంటు, విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర కోసం గోసపడ్డారని, ఒక సందర్భంలో వ్యవసాయం దండుగ అనే పరిస్థితులు తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ రైతుల ప్రయోజనాల కోసం అనేక మంచి నిర్ణయాలు తీసుకున్నారని, ఆ నిర్ణయాలు ప్రతి రైతు గుండెపై చేయి వేసుకుని ఆనందంగా ఉన్నారన్నారు. బారీ ప్రాజెక్టుల నిర్మాణం, 24గంటల కరెంటు, సాగునీరు. చెరువులు, కొనుగోలు కేంద్రాలు, ధాన్యంనిల్వ చేసేందుకు గోదాంల నిర్మాణాలు చేశారని ఆయన గుర్తుచేశారు. అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులు ఒక్కచోట కూర్చుండి చర్చించుకునేలా రైతు వేదికలకు శ్రీకారం చుట్టిన చరిత్ర కేసీఆర్‌దేనన్నారు. కానీ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఏడాది కాలంలోనే రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో రైతుభరోసా, రైతు రుణమాఫీ పేరు చెప్పిమోసం చేశారని, ఈనాడు మహాదేవ్‌పూర్ ప్రాంత రైతులు ఏం పాపం చేశారని అన్యాయం చేస్తున్నారనిఆయన ప్రశ్నించారు. తమకు నష్టపరిహారం అందలేదని,అన్యాయం జరుగుతుందని మొరపెట్టుకుంటే పోలీసులతో ఇంత దౌర్జన్యంచేయిస్తరాఅని ఆయనఅసహనం వ్యక్తం చేశారు. రైతులు ఆందోళనలు చేసే పరిస్థితికి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సింది పోయి ముఖ్యమంత్రి, ఈ ప్రాంత మంత్రి నియంతృత్వ వైఖరి కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. తాము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల కోసమే పోరాటం చేస్తున్నామని, కేసీఆర్ నాయకత్వంలో ప్రజా ప్రయోజనాలేముఖ్యమన్నారు. చిన్న కాళేశ్వరం భూ నిర్వాసితుల ఆందోళనల తీవ్రతను ప్రభుత్వం గుర్తించాలని, ఈ ప్రాంత రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత మంత్రిగా శ్రీధర్‌బాబుకు ఉందన్నారు. ఏడాదిలోనే ఇంత దిగజారి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వాన్ని చరిత్రలో చూడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వానిది నిర్మూలణాత్మమైన వైఖరి అని, అన్నింటికి పరిష్కారం పోలీసులే అని బావిస్తోందని, ప్రజలను అణిచివేయాలని చూస్తే తగినబుద్ధి చెప్తారని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఏడాదిలో పూర్తి చేస్తమని విఫలమైన మంత్రి.... పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పిన మంథని ఎమ్మెల్యే, మంత్రి ఆ విషయంలో విఫలం అయ్యారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చిన్న కాళేశ్వరం పూర్తి చేస్తామన్న విషయంపై మంత్రిని ప్రతిపక్ష హోదాలో తాము ప్రశ్నిస్తే బాధ్యతాయుతంగా పని చేయాల్సిన మంథని ఎమ్మెల్యే ప్రజలపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆనాడు పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం తక్కువ వస్తుందని, ఎక్కువ ఇప్పిస్లానంటూ మానీఫెస్టోలో చెప్పిందని, కానీ ఈనాడు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అసలు పరిహారం అందలేదని రైతులు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. రైతుల సమస్యపై భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లా కేంద్రాల్లో ఎక్కడైనా రైతుల కలిసి సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాల్సిన ఎమ్మెల్యే స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రిగా రైతుల కోసం అవసరమైతే ఒక జీఓ తీసుకువచ్చి న్యాయం చేయాల్సింది పోయి నిత్యం సీఎంపక్కన కూర్చుండి పొగిడించుకుంటున్నాడని విమర్శించారు. ఎమ్మెల్యేను, ఎమ్మెల్యే కుటుంబాన్ని నమ్మితే మోసపోయి గోసపడ్తమని అనేక మార్లు తాను చెప్పానని, కానీ ప్రజలు నమ్మి వాళ్లకే అధికారం ఇస్తే కనీసం అధికారం ఇచ్చిన ఈ ప్రాంత ప్రజల వైపు కన్నెత్తి చూడటం లేదన్నారు. యాసంగి పంటకు సాగునీరు వస్తలేవని మొత్తుకున్నా పట్టించుకోవడం లేదని, కనీసం జిల్లా కలెక్టర్లు కూడా స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సుమారు 250కిలోమీటర్ల మేర భూసేకరణ చేశామని, ఎక్కడా ఎలాంటి సమస్య రాలేదన్నారు. తాను ఎమ్మెల్యే రైతుల వద్దకు వెళ్లి సమస్య తెలుసుకుని వాళ్ల అభిష్టం మేరకు పరిహారం ఇప్పించామన్నారు. కానీ ప్రస్తుత ఎమ్మెల్యే మాత్రం ఏ ఒక్క రోజు కూడా రైతుల సమస్యలపై స్పందించడం లేదని, పోలీస్ పహారాలో వచ్చివెళుతున్నారని అన్నారు. ప్రతి ఎన్నికల్లో మెజార్టీ ఇచ్చిన ఈ ప్రాంత ప్రజలు, రైతుల గురించి ఆలోచనచేయాల్సిన బాధ్యత మంథని ఎమ్మెల్యేపై ఉందన్నారు. ప్రాజెక్టు పనులు చేపట్టిన ఏజెన్సీసైతం రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇప్పించిన తర్వాతనే పనులు చేయాలని ఆయన సూచించారు. పోలీస్ పహారాలో పనులు కొనసాగిస్తామంటే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

- చంద్రకర్ కుటుంబానికి రూ.10కోట్ల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- ప్రజా సంఘాల నాయకులు డిమాండ్

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):
నిత్యం ప్రజా సమస్యలు, అవినీతి అక్రమాలను బట్టబయలు చేసే జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రజా సంఘాల నాయకుడు డిమాండ్ చేశారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు పీక కిరణ్ రాదండి దేవేందర్, కామర గట్టయ్య మాట్లాడుతూ దేశంలో నానాటికి పత్రిక స్వేచ్ఛ దిగజారుతుందని, నిజాన్ని నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని, దానిలో భాగంగానే చంద్రకర్ హత్య జరిగిందని పేర్కొన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రం బస్తర్లో ఫ్రీలాన్స్ జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ బస్తర్ జంక్షన్ పేరిట యూట్యూబ్ ఛానల్ ద్వారా అక్కడి ఆదివాసి ప్రజలపై ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మారణకాండను, అభివృద్ధి పేరుతో రాష్ట్రంలోని ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న విధానాన్ని తన వార్తలు ద్వారా సమాజానికి తెలియజేశాడని అన్నారు. ఆదివాసులపై దళితులపై, మైనార్టీలపై మిషనరీలపై జరుగుతున్న దాడులను వార్తల రూపంలో చూపిస్తున్నాడని అన్నారు. 120 కోట్ల రహదారి నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసినందుకే అతన్ని ప్రభుత్వం హత్య చేసిందని, ఇందులో కుటుంబ సభ్యుల ప్రమేయం ఏమి లేదని,సదరు కాంట్రాక్టర్ అక్కడి బిజెపి ప్రభుత్వమే ఈ హత్యకు బాధ్యత వహించాలని అన్నారు. గత ఏడాది ఫ్రాన్స్ కు చెందిన రిపోర్టర్ విత్తౌట్ బోర్డర్స్ సంస్థ విడుదల చేసిన వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ లో 180 దేశాలకు గాను భారతదేశం 159 స్థానంలో ఉన్నదని, పత్రికా స్వేచ్ఛ తీవ్ర ఆందోళనకరంగా ఉన్న 31 దేశాల్లో భారత్ కూడా ఉండడం, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే భారత్లో ఈ పరిస్థితులు ఇబ్బందికరమని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పత్రిక స్వేచ్ఛ కోసం ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ ది హిందూ ఎడిటర్ రామ్, హక్కుల నాయకులు ప్రశాంత్ భూషన్ లు సుప్రీంకోర్టుకు వెళ్లిన విషయాన్ని మరవరాదని అన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రశ్నించినందుకు గతంలో కల్బుర్గి, గౌరీ లంకేష్ మొదలు ఇప్పుడు చంద్రకర్ వరకు ఎందరో జర్నలిస్టులు అసువులు బాసారని అన్నారు. గతంలో గుజరాత్ మారణహోమం గురించి ప్రసారాలు చేసినందుకు బీబీసీ యాజమాన్యంపై ఐటి దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసారని, ది హిందూ, ది వైర్, న్యూస్ క్లిక్ మీడియాలకు విదేశాల నుండి నిధులు వస్తున్నాయని తప్పులు కేసులతో అనేక ఆంక్షలు విధించారని అన్నారు. ఇప్పటికైనా దేశ వ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను, హత్యలను అరికట్టాలని, జర్నలిస్టుల భద్రత కోసం కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఫ్రీలాన్స్ జర్నలిస్టు చంద్రకర్ హత్య కేసు నిందుతులను కఠినంగా శిక్షించాలని, మృతుడు కుటుంబానికి 10 కోట్ల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు గట్ల రాజయ్య ముంజల బిక్షపతి లక్ష్మీనారాయణ యుగంధర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత పాటిస్తే ప్రయాణం సురక్షితం

- ఎస్సై టీ.వీ.ఆర్.సూరి
- ఆటోలు, టాటా మ్యాజిక్స్‌తో భారీ ర్యాలీ

మంగపేట, జనవరి 11 (నినాదం న్యూస్):
ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటిస్తే సురక్షిత ప్రయాణాలు సాగించవచ్చని,రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా శనివారం మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి ఆధ్వర్యంలో మంగపేట మండలంలోని ఆటోలు, టాటా మ్యాజిక్స్ తో ఆటో ఓనర్స్, డ్రైవర్స్ , టాటా మ్యాజిక్ ఓనర్స్, డ్రైవర్స్, (సుమారు వంద వాహనాలతో) మండల కేంద్రమైన మంగపేట నుండి కమలాపురం అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి మాట్లాడుతూ సాధారణంగా అతి వేగం, మద్యం సేవించి, సెల్ ఫోన్లలో మాట్లాడుతూ వాహనాలను నడపడం వంటి కారణాలతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్ తో విలువైన ప్రాణాలు కోల్పోవద్దని ఆటో డ్రైవర్లకు, యువతకు సూచించారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా పాటించినట్లయితే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. బైక్ రేసింగ్లు చేయరాదని, లైసెన్స్ లేకుండా వాహనాలను నడుపరాదని, వాహనాలకు ఇన్సూరెన్స్ ఉండాలని, పరిమితికి మించి వాహనంలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని అన్నారు. కార్లు తరహా వాహనాలలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించి రక్షణ పొందాలని సూచించారు. హెల్మెట్ బరువు కాదు బాధ్యత అని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనం పై ముగ్గురు ప్రయాణించవద్దని అన్నారు. వాహనాలలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, మహిళా ప్రయాణికులను గౌరవించాలని, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించవద్దని సూచించారు. ప్రయాణాలు చేసేటప్పుడు కనీస జాగ్రత్తలు పాటించాలని, రోడ్డుకు ఎడమ వైపు ప్రయాణించాలని, వేగం వద్దు ప్రాణం ముద్దు అని అన్నారు. రోడ్డు భద్రతపై తోటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి, సెకెండ్ ఎస్సై ఎం.సురేష్, మంగపేట ట్రైనీ ఎస్సైలు మహేష్, శ్రీకాంత్, కానిస్టేబుల్స్ తాతారావు, చందు, మోహన్, రమేష్, ప్రసాద్, ఆటో, టాటా మ్యాజిక్ ఓనర్లు, డ్రైవర్లు చిట్యాల రాజశేఖర్, ముకుందం, కృష్ణారెడ్డి, అబ్బీరా రాజు (అబ్బాస్), రాజన్న, భూక్య సూర్య, భూక్య లోకేష్, కోటి, వెంకటేశ్వర్లు, కర్రీ శీను, చిట్యాల సాంబశివరావు, గంగేర్ల నాగరాజు, నవీన్, తంబి, సంపత్, శ్రీకాంత్, సతీష్, గంగయ్య, రమేష్, బిక్షం, ఆదినారాయణ, నాగరాజు, ప్రసాద్, పిల్లి సాంబశివరావు, పూనం సుధాకర్, లక్కం ప్రసాద్, ఆది మధు, అట్ల రవి, మద్దెల ప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ఎదుట మావోయిస్టు నేత లొంగుబాటు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ భూపాలపల్లి (నినాదం):
32 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టునేత మచ్చ సోమయ్య అలియస్ సమ్మయ్య శనివారం జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మావోయిస్టునేత లొంగుబాటు వివరాలను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య అలియాస్ సురేందర్ అలియాస్ సతీష్ జిల్లా కమిటీ సెక్రటరీ ర్యాంక్ , ఇంచార్జ్ ఆఫ్ అగ్రికల్చరల్ వింగ్, సౌత్ బస్తర్ లో పనిచేస్తున్నారని తెలిపారు. అప్పటి మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ సెక్రటరీ గాలి ఆగయ్య అలియాస్ జనార్దన్ ప్రేరణాత్మక మాటలతో అతను ప్రభావితుడై 1990లో సీపీఐ ఎంఎల్ పీడబ్ల్యూజీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్ ఐన రైతు కూలీ సంఘం లో చేరగా 1992లో భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. జైలు నుండి విడుదలైన తర్వాత 1993 లో పెద్దారెడ్డి అలియాస్ వెంకన్న నేతృత్వంలోని మహదేవ్‌పూర్ ఏరియా కమిటీలో పార్టీ సభ్యునిగా చేరాడని, 1995 లో ఏరియా కమిటీ మెంబర్ గా పదోన్నతి, 1998లో మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ లో కూకాటి వెంకటి అలియాస్ రమేష్ నేతృత్వంలో డిప్యూటీ కమాండర్‌గా పనిచేసినట్లు తెలిపారు. 2003లో డివిజనల్ కమిటీ మెంబర్ స్థాయికి పదోన్నతి పొందగా అదే సంవత్సరంలో మహదేవ్‌పూర్ ఏరియా కమిటీకి కార్యదర్శిగా నియమించబడినట్లు తెలిపారు. ఉత్తర తెలంగాణలో అణచివేత కారణంగా 2007లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దండకారణ్యంకు తమ షెల్టర్ జోన్ గా మారారని, 2007లో ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ నుండి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కి బదిలీ చేయబడనట్లు వివరించారు. సోమయ్య మూడు దశాబ్దాల సుదీర్ఘ కాలం పాటు అ

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు

కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ను పలువురు పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పుష్పగుచ్చాలందించి జన్మదిన శుభాకాంక్షలు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శంబీపూర్ రాజు మాట్లాడుతూ రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరవేసి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచే విధంగా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, విజయ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

అల్వాల్, జనవరి 11 (నినాదం న్యూస్) : అల్వాల్ నారాయణ ఆధ్వర్యంలో భోగి. సంక్రాంతి. కనుమ పండుగల సందర్భంగా ప్రీ ప్రైమరీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు నారాయణ పాఠశాల ఏజీఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమా, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ హర్షిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కూన శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన లేజర్ బ్లేడ్ కంపెనీ నూతన నేతలు

- కార్మికులకు నిరంతరము అందుబాటులో ఉండి ఆదుకుంటా
- భరోసా ఇచ్చిన కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో లేజర్ బ్లేడ్ కంపెనీ ఎన్నికలలో గెలుపొందిన యూనియన్ నాయకులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూనా శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులను శ్రీశైలం గౌడ్ సన్మాంచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ఉద్యోగులు కార్మికులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, కార్మికులకు ఏ సహాయం కావాలన్నా నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.కాంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను లక్ష్మణరావు, పరుశురాం, వెంకటయ్య, అశోక్, ఆంజనేయులు, రమేష్, శివరాజ్, పి శ్రీనివాస్, ప్రభాకర్, శంకరయ్య, హఫీజ్, నారాయణరెడ్డి, నరసింహారావు, వినోద్, కన్నయ్య, సుధాకర్ ,వెంకట స్వామి గౌడ్, విష్ణు రామ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిపి సుధీర్ బాబు

మహేశ్వరం, జనవరి 11 (నినాదం న్యూస్)
తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి పండుగ సందర్భంగా సిపి జి .సుధీర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతన సంవత్సరం సంక్రాంతి ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. శాంతి భద్రత పరిరక్షణ ప్రజలందరూ పోలీసులను సహకరించాలని పేర్కొన్నారు.

సంక్రాంతి పండగకు ఊరికి వెళ్ళే ప్రజలకు సూచనలు

- 'మీరు ఊరికి వెళ్ళే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు మరియు బంగారం ఆభరణాలు పెట్టకండి వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్న చోట దాచుకోవడం ఉత్తమం.
- బీరువా తాళం చెవులు బీరువా పైన కానీ, బీరువాలోని బట్టల క్రింద, ఇంట్లో పెట్టి వెళ్లవద్దు.
- వాహనాలను ఇంటి వద్దనే పార్క్ చేసి తాళం చెవులు వెంట తీసుకుని వెళ్తే మంచిది.
- ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి బయట గొళ్ళెం పెట్టకండి.
- ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచండి.
- బయటకు వెళ్ళేపుడు ఇంట్లో మరియు బయట లైట్ వేసి ఉంచండి.
- పేపర్ బాయ్ మరియు పాలు వేసే వాళ్లకు రావద్దని చెప్పండి.
- మీరు ఊరికి వెళ్ళేటప్పుడు మీకు నమ్మకమైన వారికి అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వండి.
- ఊరికి వెళ్ళిన తర్వాత కూడా ఇంటి పక్క వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలి.
- బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్త. వీలైతే చీర కొంగుతో కవర్ చేసుకుంటే మంచిది.
- మీ కాలనీలో సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉంది, భద్రత ఎక్కువగా ఉంటుంది.
- మీ ఇంటికి సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకుని డివిఆర్ ని రహస్య ప్రదేశాలలో భద్రపర్చుకోవాలి. మొబైల్ యాప్ ద్వారా సీసీ కెమెరా దృశ్యాలు ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుంది. మీరు బస్సు లేదా రైలు ప్రయాణ సమయంలో అపరిచిత వ్యక్తులు ఇచ్చిన తిను బండారాలు తీసుకోకూడదు, మీ వెంట విలువైన వస్తువులను తీసుకుని వెళుతున్నట్ల యితే అట్టి బ్యాగును మీ దగ్గరే జాగ్రత్తగా అంటి పెట్టుకుని ఉంచుకోవలెను.
- మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లో సోషల్ మీడియాలో షేర్ చేయకండి.
- మీకు ఎవరి మీదైనా అనుమానం వస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని, రాచకొండ పోలీస్ కంట్రోల్ రూమ్ 8712662666కు లేదా మా వాట్సాప్ నెంబర్ 87126 62111కు డయల్ చేయండి.

'టీవీఆర్'లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

- పాఠశాల ఆవరణలో రంగురంగుల రంగవల్లికలు, భోగిమంటలతో సంబరాలు జరుపుకున్న చిన్నారులు

కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం న్యూస్) : టీవీఆర్ విద్యాసంస్థలలో శనివారం ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించారు. అందులో భాగంగా ఎస్సార్ నాయక్ నగర్ "సత్యవాణి విద్యా నికేతన్"లో, అపురూప కాలనీ టివిఆర్ మోడల్ హై స్కూల్ నందు టివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ ప్రత్యేకతలను తెలియజేస్తూ చిన్నారులకు భోగి పండ్లపోసి ,హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు రంగవల్లిక (ముగ్గుల పోటీ) నిర్వహించారు. హరిదాసు వంటి వేషధారణతో చిన్నారులనృత్య నాటికలు, దక్షణాయనం కాలం ముగించుకొని ఉత్తరాయనం లోకి అడుగిడు తున్న శుభ తరునాన్ని వర్ణిస్తూ సంక్రాంతి ప్రత్యేకతను తెలియజేశారు. రంగవల్లిక పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. టివిఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి అరుణ కుమారి చిన్నారుల కు భోగి పండ్లు పోసే కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. హరిదాసుల వేష ధారణ ద్వారా పివిఆర్ గ్రూప్ విద్యాసంస్థలలో పండగ వాతావరణ సంతరించుకున్నది. అనంతరం చిన్నారులచే గాలిపటాలు ఎగురవేసి, భోగి మంటలు వేసుకొని పండగ సంబరాలను మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీ రెడ్డి సందడి చేశారు. ఈ సందర్భంగా టిబిఆర్ గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ టి.కోటిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సూరా రవి చంద్రారెడ్డి లు అందరికీ సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

'మాతృదేవోభవ'లో ముక్కు అవినాష్ సందడి

మహేశ్వరం, జనవరి 11 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం నాదర్గుల్ పరిధిలోని మానవ సేవ మాధవ సేవ మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో పర్యటించిన సెలబ్రిటీ పునర్జన్మ ఛాలెంజ్ లో భాగంగా శనివారం జబర్దస్త్ కామెడీ షో ద్వారా మన ముందుకు వచ్చి అలరించి, నవ్వించి, కవ్వించి, ప్రతినిత్యం అంచలంచెలుగా ఎదుగుతూ ఎన్నో సినిమాల్లో నటించి అభిమానుల ఆదరణ పొందినటువంటి జబర్దస్త్ కమెడియన్ ముక్కు అవినాష్ మాతృదేవోభవ అనాథ ఆశ్రమానికి రావడం జరిగింది. సెలెబ్రటి పునర్జన్మ ఛాలెంజ్ లో భాగంగా సికింద్రాబాద్ మెట్టుగూడ ప్రాంతంలో మతిస్థిమితం కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న అనాథకి ముక్కు అవినాష్ దాదాపు 4 సం.ల నుండి పెరిగి ఉన్న జుట్టును కత్తిరించి, స్నానం చేయించి, కొత్త బట్టలు వేసి అతనికి పునర్జన్మ ను ప్రసాదించడం జరిగింది.అలాగే ఆశ్రమంలోని 150 మంది అనాథ,మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, ఆశ్రమానికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమంలో తనని భాగస్వామిని చేసినందుకు అవినాష్ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి మానసిక వికలాంగులకు సొంత కుటుంబంలా కంటికి రెప్పలా కాపాడుతూ వారికి మరో జన్మను అందిస్తున్న ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరి ని కొనియాడారు. ఒక అనాథకు పునర్జన్మ కల్పించే గొప్ప అవకాశం దొరకడం నా పూర్వజన్మ సుకృతం అని ముక్కు అవినాష్ తెలిపారు. మాతృదేవోభవ అనాథ ఆశ్రమానికి ఇలానే అందరు ముందుకు వచ్చి తోచిన సహాయం అందించి, ఇంకా మున్ముందు ఎన్నో గొప్ప సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రోత్సహించాలని కోరుకోవడం జరిగింది.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ కృష్ణి కాలనీ సాయి బాబా నగర్ లో కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థానికుల అభ్యర్థన మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి10లక్షల మంజూరు చేయించారు. శనివారం స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి కొలను హనుమంత రెడ్డి కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం కృషి కాలనీ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి కొలను హనుమంత రెడ్డిని శాల్వాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ మాజిద్ పాషా, రాజి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆనంద్, అంజి రెడ్డి, నర్స గౌడ్, సత్తి రెడ్డి, శాంతయ్య స్వామి, ప్రభాకర్, రామ్ రెడ్డి, మురళి, గోపాల్, సిద్ది రాములు, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్, ద్వారంపూడి నాగి రెడ్డి, నగేష్ రెడ్డి, గురువ రెడ్డి, కరణ్, రాజు చారి, యూసుఫ్, నాగేంద్ర, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో సీఎం వెలుగులు నింపుతున్నారు

- చిక్కుడు వంశీకృష్ణ

మహేశ్వరం, జనవరి 11 (నినాదం న్యూస్): తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల జీవితాలు వెలుగులు నింపుతున్నారని అచ్చంపేట డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలం పరిధిలోని దొంతుల గుట్ట కు చెందిన అంగోత్ హస్లీ సహదేవ్ కు రూ.14 వేలు 500 లు, రామావత్ ముత్యాలు రూ.60వేలు సిఎంఆర్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అందజేశారు. లబ్దదారులు ఎమ్మెల్యేకు పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంతో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అభివృద్ధి కోసం కార్యక్రమాలని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. నిజం చేసి పేదలు తలెత్తుకొని జీవించేలా చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. చారకొండ మండలం సారం బండ గ్రామపంచాయతీ పరిధిలోని మురుగు, డ్రైనేజీ, పరిశుభ్రత, తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి డివిజన్ అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందడుగులో ఉందని కొనియాడారు. సంక్షేమ పథకాలు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ ఫండ్స్ ప్రతి పేద వారు అవసరానికి కార్పోరేట్ ఆసుపత్రిలో తదితర రోగాలకు చికిత్సలకు వెళ్లిన వారికి రిఫండ్ డబుల్ సహాయ నిధి గా అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదరించడం అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చారకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్, కాంగ్రెస్ పార్టీ జర్నల్ సెక్రెటరీ రామావత్ సాయికుమార్, ఉపాధ్యక్షులు గోపి నాయక్, అభిమానులు పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజా అమ్మితే కఠినచర్యలు

- సీఐ భూపాల్ శ్రీధర్
- పలు షాపులలో తనిఖీలు
- అమ్మినవారిపై కేసు నమోదు చేసిన పోలీసులు

చేవెళ్ల, జనవరి 11 (నినాదం న్యూస్): సంక్రాంతి పండుగ పండుగను పురస్కరించుకొని నిషేధిత చైనా మాంజాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ హెచ్చరించారు.శనివారం చేవెళ్ళ చేవెళ్ల పట్టణ కేంద్రంలోని సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు పతంగులు అమ్మే వారి షాపులను, సీఐ గోపాల్ శ్రీధర్ ఆదేశాల మేరకు, చేవెళ్ళ పట్టణం లోని రాఘవేంద్ర బుక్ స్టాల్ (అత్తెల్లి ప్రశాంత్ రెడ్డి), జై భవానీ కిరాణా స్టోర్ (బాస యాదగిరి), శ్రీ లక్ష్మి నరసింహా కిరాణా స్టోర్ (పట్లోల్ల నరసింహా రెడ్డి) నందు తనిఖీ నిర్వహించారు. నిషేధిత చైనా మాంజను విక్రయిస్తున్న వారి నుండి మాంజ ను స్వాధీనం చేసుకున్నారు. చైనా మార్జను విక్రయించిన వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైనా మాంజా వాడడం వలన ప్రజలకు, జంతువులకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. చైనా మాంజా నిలువ ఉంచిన, తయారుచేసిన, అమ్మిన, అమ్మడానికి ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. విక్రయించిన మాంజా తో ఎదైనా ప్రమాదం జరిగినట్లయితే విక్రయ దారులు కూడా ఆ కేసుకు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజా నిలువచేసిన, అమ్మిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని పేర్కొన్నారు.

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా రెండవసారి రాచనోళ్ల లక్ష్మి నియామకం

కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం న్యూస్) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాలుగా రెండవసారి రాచనులక్ష్మీని పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా,తన రాజకీయ గురువు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ను రాచనోళ్ల లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి, నియామక పత్రాన్ని ఆయన చేతుల మీదుగా అందుకున్నది. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, పార్టీ రాష్ట్ర నాయకత్వం నమ్మకాన్ని మరింత పెంచుకోవాలని సందర్భంగా సూచించారు. కేయం ప్రతాప్ రాచనోళ్ల లక్ష్మికి నియామక పత్రము అందజేయడంతో పాటు శుభాభినందనలు తెలిపారు.

వెయ్యి డప్పులు లక్షగొంతుకలు సభకు తరలిరండి

- డివిఎంసి మెంబర్ దస్తప్ప

కొడంగల్, జనవరి 11 (నినాదం న్యూస్): ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వెయ్యి గొంతుకలు-లక్షడప్పులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డివిఎంసి మెంబర్ కె.దస్తప్ప అన్నారు. నియోజకవర్గ పరిధిలోని మాదిగలు అధికసంఖ్యలో పాల్గొని డప్పు చప్పుళ్ళ ద్వారా మాదిగ గొంతుకను వినిపించి, ఎస్సీ వర్గీకరణ సాధించుకుందామని అన్నారు.

గాలి పోచమ్మ బస్తీలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

- హాజరైన వడ్డెర సంఘం జాతీయ నేతలు

కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం న్యూస్): స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా గాజులరామారం డివిజన్ రావినారాయణ రెడ్డి నగర్ గాలి పోచమ్మ బస్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అఖిలభారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు అఖిలభారత వడ్డెర సంఘంప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ స్థానిక వడ్డెర సంఘం నేతలతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి, రాష్ట్ర అధ్యక్షురాలు కుంచపురమా, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు సాతాల గోపాల్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఇడగోట్టి పార్వతి, రాష్ట్ర యువజన అధ్యక్షులు బోదాసు శ్రీనివాస్, రాష్ట్ర కార్మిక ప్రధాన కార్యదర్శి రేగడి నాగేష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన అధ్యక్షులు వడ్డే మురళి, గ్రేటర్ హైదరాబాద్ యోజన అధ్యక్షులు ఈ నాగరాజు, వడ్డెర కుల బాంధవులందరూ పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవరుచుకోవాలి

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శశిపాల్

చేవెళ్ల, జనవరి11(నినాదం న్యూస్): ప్రతిఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవరుచుకోవాలని బీఆర్ ఎస్ వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శశిపాల్ సూచించారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని గ్రంథాలయానికి ప్రముఖ కవులు రచయితలకు చెందిన దాదాపు 80 పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో యువత ఫోన్లలో ఎక్కువగా గడుపుతూ విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . పుస్తకాలు చదివితే సమాజంలో ప్రతి అంశంపై అవగాహన వస్తుందని చెప్పారు. సమస్యలు ఎలా ఎదుర్కోవాలో తెలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ఫోన్లలో రీల్స్, వీడియోలు చూడటం తగ్గించి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులుగా తూర్పాటి రాజు

జమ్మికుంట, జనవరి 11 (నినాదం న్యూస్): ఏబీవీపీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బీజేపీ వివిధ సంస్థలో ఏబీవీపీ 2010 లో కార్యకర్తగా మొదలయి పట్టణ సహాయ కార్యదర్శిగా, టెక్నికల్ కన్వీనర్ గా ఆర్ఎస్ఎస్ లో ఎదులాపురం ఖండ శారీరక్ గా బీజేపీ ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బీజేపీ హుజురాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘంగా పని చేసి నిరంతరం సంస్థ అభివృద్ధి కోసం పాటు పడి నేడు బీజేపీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులుగా నియమితులయ్యారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ రికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి జిల్లా నాయకులకు పట్టణ నాయకులకు,ప్రజా ప్రతినిధులకు బిజెపి పట్టణ అధ్యక్ష ఎన్నికకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన పారమిత విద్యార్థి

కరీంనగర్, జనవరి 11(నినాదం న్యూస్): స్థానిక కొత్తపల్లి మండలం, పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం.చెగువీర ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో అతిట్టమ ప్రతిభ కనబరిచి నేషనల్ ఇన్స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్ కు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానో

పాధ్యాయుడు పి. గోపీకృష్ణ తెలిపారు. చేగువీర తన గైడ్ శ్రీ లలిత్ మోహన్ సాహు ఆధ్వర్యంలో 2024 జనవరి 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లాలోని పోలేపల్లిలోని యస్. వి.కె.యం. ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో "సోలార్ పవర్ మల్టీ గ్రెయిన్ సెపరేటర్ అనే తన ఆవిష్కరణను ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం 300 మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొనగా జాతీయ ప్రదర్శనలో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికవగా వారిలో చేగువీర ఒక్కరు . రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ , యస్.సి.ఇ.ఆర్.టి , డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, యస్ .సి.ఇ.ఆర్.టి, తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ సహకారంతో నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిదిగా జడ్చర్ల ఎమ్మెల్యే జె. అనిరుధ్, జిల్లా కలెక్టర్ విజేంద్ర బోయి యస్.సి.ఇ.ఆర్.టి డైరెక్టర్ శ్రీ రమేష్ లాంటి ప్రముఖుల చేతులమీదుగా చేగువీరన సర్టిఫికెట్ మెమెంటో అందుకున్నారు.ఇన్స్పైర్ అవార్డు మనక్ జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్‌ను సెప్టెంబర్ 2025 నెలలో న్యూఢిల్లీలో భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్తి సంస్థ అయిన నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తుంది. చేగువీర కెవిఆర్ఎస్ సొసైటీ నుండి స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు.24 తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ నుండి ఇంటింటా ఇన్నోవేటర్ అవార్డును కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని చేగువీర, అతని గైడ్ లలిత్ మోహన్ సాహు ని పారమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వియు.యం.ప్రసాద్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, కోఆర్డినేటర్లు,పాఠశాల సిబ్బంది అభినందించారు.

ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

జమ్మికుంట, జనవరి 11 (నినాదం న్యూస్) : సంక్రాంతి పండుగను పురస్క రించుకుని జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య మహిళా మణులకు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం యువజన నాయ కుడు తంగళ్ళపల్లి శ్యామ్ తెలి పారు. ముగ్గుల పోటీల కార్య క్రమంలో పాల్గొనే మహిళలు ఈనెల 12వ తేదీ సాయంత్రం 8 గంటల లోపు తమ పేరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. పేరు నమోదు కొరకు ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేసి 9949581181 తెలుపాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొనదలచిన ఉత్సాహం ఉన్న వైశ్య మహిళలు పాల్గొని మేము అందించే బహుమతులను గెలుచుకోవాలని ఆయన తెలిపారు. ఎవరి ఇంటి ముందు వారే ముగ్గులు వేసుకుని ఆ ఫోటోలు మాకు పంపించాలని ముగ్గు మొదలుపెట్టే నుండి చివరి వరకు ఫోటో కానీ వీడియో కానీ తీసి పంపిస్తే సరిపోతుందని ఆయన తెలిపారు. అనంతరం మీరు వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులను అందజేస్తామని ఇందులో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఉంటాయని ఈ అవకాశాన్ని జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య మహిళా మణులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. పోటీలో గెలుపొందిన వారికి సుమారు మూడువేల రూపాయల విలువచేసే బహుమతి అందచేస్తామని వారు అన్నారు. అంతేకాకుండా ఈనెల 14 న జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తామని ఈ ప్రోగ్రాంకు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. కైట్ ఫెస్టివల్ లో పాల్గొనే వారు చైనా మాంజా ను ఉపయోగించ కూడదని ఆయన తెలిపారు.

బండి సంజయ్ వాస్తవాలు గ్రహించి మాట్లాడాలి

-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు

కరీంనగర్, జనవరి 11(నినాదం న్యూస్): బండి సంజయ్ ఆర్ఓబి పనుల పరిశీలన రివ్యూ మీటింగ్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ బిఆర్ఎస్ పార్టీ,, కెసిఆర్, కెటిఆర్ పై కొన్ని అభ్యోగాలు చేయడం కండిస్తున్నామని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు అన్నారు. మానకొండూర్ బిఆర్ఎస్ కార్యాలయం లో విలేకరుల తో మాట్లాడుతూ,పార్ముల ఈ రెసినింగ్ విషయం లో కెటిఆర్ పై సిఏం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, కెసిఆర్ అక్రమ ఆస్తుల పై చర్యలు తీసుకోవాలని పోరాడుతనని, కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ కి కప్పం కడుతున్నాడని అనడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. సంజయ్ కేసులు, ఎఫ్ఐఆర్, ఛార్జ్ చిట్, నోటీసులు గురంచి శామీర్ పేటలోని పోలీస్ అకాడమీకీ వెళ్లి నేర్చుకోవాలన్నారు. పార్ములా ఈ కార్ రెసింగ్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ నిలబెట్టడానికి కెటీఆర్ ప్రపంచ సంస్థల చే ఒప్పందం చేసుకొని తెలంగాణ కు తెచ్చారు చివరి మిమిషం లో స్పాన్సర్స్ కాన్సల్ చేసుకోవడం తో సంబంధిత శాఖ మంత్రి గా 55 కోట్లు ఇచ్చి రెసింగ్ నడిపిచ్చారు ఇందులో ఎలాంటి అవినీతి లేదని గ్రహించాలన్నారు.ఏదైనా విషయం మాట్లాడాలి అంటే ఆ సమస్య వివరణ తీసుకోని మాట్లాడాలి అంతే గాని సబ్జెక్ట్ లేనిదే మాట్లాడద్దని మంత్రి కి సూచించారు.వస్తా వాలు తెలుసు కొని మాట్లాడు బండి సంజయ్.నోరు ఉందాని బీర్ఎస్ మీద ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు జీవీర్ అన్నారు. కేటీర్ తెలంగాణ అభివృద్ధి కోసం విదేశా కంపెనీ లు నుండి వేల కోట్లు పెట్టు బడి తెచ్చిరాని.. ఉపాధి ఉద్యోగం లు. వచ్చాయి తెలంగాణ అభివృద్ధి లో వున్నది దానికి కారణం బీర్ ఎస్ పార్టీ అన్నారు.ఇకనైనా సంజయ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. లేనియెడల బిఆర్ఎస్ పార్టీ మంత్రిని ఎక్కడికి, అక్కడ అడ్డు కొంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, పార్టీ అధికార ప్రతినిధి శతరాజు యాదగిరి, రామంచ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపండి

- ప్రభుత్వ భవనాలు, మంచి పనులు చేయాలంటే సర్కార్ భూములే లేకుండా చేశారు
- జిల్లాకు నవోదయ స్కూల్ మంజూరు కాబోతోంది
- వేములవాడను ప్రసాద్ స్కీం కింద చేర్చబోతున్నాం
- ఈ ప్రాంత అభివృద్ధి కోసం అవసరమైన నిధులను కేంద్రం నుండి తెచ్చేందుకు యత్నిస్తా
- ఎప్పుడైనా పిలిస్తే..ఆ అధికారిపై బదిలీ వేటు వేసే వాళ్లు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్, జనవరి 11(నినాదం న్యూస్): 'రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ను మళ్లీ కోరుతున్నా... పేదల భూములను కబ్జాలు చేసినోళ్లను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించనోళ్లపై ఉక్కుపాదం మోపండి. మీ వెంట నాతోసహా వేల మంది అండగా ఉంటారు. ఈ విషయంలో మీరు ముందుకు పోవాలని కోరుతున్నా' అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర యంత్రాంగాన్ని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలు నిర్మించాలంటే, మంచి పనులు చేయాలంటే ప్రభుత్వ స్థలాలు లేకుండా పోయాయని, గత బీఆర్ఎస్ పాలకులు, కేసీఆర్ కుటుంబం ధరణి పేరుతో ప్రభుత్వ భూములన్నీ ప్రైవేట్ చేశారని మండిపడ్డారు. అట్లాంటి వారిని ఉపేక్షించొద్దని, బుల్డోజర్లు దించాలని కోరారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన దివ్యాంగులకు ఉప కరణాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగుల సత్యనారాయణ, స్థానిక మున్సిపల్ ఛైర్మన్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే....ఈరోజు సమాజంలో అన్ని అవయవాలు ఉన్న మనమే అనేక సమస్యలకు సతమతమవుతున్నాం. ఇగ దివ్యాంగుల ఇబ్బందులు వర్ణణాతీతం. కానీ దివ్యాంగుల మనో నిబ్బరం, ధైర్యం గ్రేట్. మీకు మేం చేయాల్సిందల్లా అండగా ఉండటమే. నీతి నిజాయితీ ఉన్నోళ్లు రాబోయే రోజుల్లో రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు పోవాలని భావిస్తున్నా. దారి తప్పుతున్నోళ్లను దారికి తెచ్చేందుకు యత్నిస్తా. నేను 5 ఏళ్లలో ఎన్నడూ కలెక్టరేట్ కు రాలేదు. ఏ కార్యక్రమంలో పాల్గొనలేదు. ఎందుకంటే గతంలో నన్ను ఏ కార్యక్రమానికి పిలవలేదు. కలెక్టరేట్ కు వెళితే.. వెంటనే బాధ్యులను బదిలీ చేసే వాళ్లు. అందుకే గతంలో ఒక ఎమ్మెల్యే కలిసి ప్రోగ్రాం పెడతామంటే... మ్యూజిక్ ప్రోగాం పెడదామా నా లక్ష్యం ఒక్కటే. నా పార్లమెంట్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగుడికి పరికరాలివ్వాలి. వాళ్లను అన్ని విధాలా ఆదుకోవాలి. మనసులో వారికి ఏ బెంగ లేకుండా రోజువారీ జీవితం గడిచేలా చేయాలన్నదే నా సంకల్పం. అందుకే నా పార్లమెంట్ పరిధిలో పరికరాలు అందకుండా ఇంకా ఎవరైనా దివ్యాంగులు మిగిలి ఉంటే వాళ్ల జాబితా కూడా రడీ చేయండి. వాళ్లందరికీ పరికరాలు అందించే ఏర్పాట్లు చేద్దాం.అన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

- పట్ట బద్రులను కలుసు కుంటూ సమస్యలు తెలుసుకుంటూ
- కరీంనగర్ మార్కెఫెడ్‌లో మార్నింగ్ వాకర్స్‌తో ముఖాముఖీ

కరీంనగర్ –ఆదిలాబాద్–నిజమాబాద్ –మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై అవగాహన ఉన్న తాను ఒక వైపు పట్టబదులను కలుస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రచారంలో నరేందర్ రెడ్డి అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు.. శనివారం స్థానిక మార్క్ ఫెడ్ మైదానంలో వాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ను ఉత్తర తెలంగాణలో హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు.. పల్లెలన్నీ కనుమరుగు అయిపోయే ప్రమాదం ఉందని యువత బయట దేశాలకు వలస వెళ్తున్నారని నిరుద్యోగ యువతను రూపుమాపేందుకు తన వద్ద ప్రత్యేక కార్యాచరణ ఉందని తను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానని వెల్లడించారు..గత 30 యేండ్లలో చాలా మందికి విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందజేయడం జరిగిందని వెల్లడించారు. తమ విద్య సంస్థ లలో చదువుకున్న చాలా మంది విద్యార్థులు మంచి మంచి హెూదాలో స్థిరపడి ఉన్నారని ఉమ్మడినాలుగు జిల్లాల పరిధిలో ఎక్కడికెళ్లిన చాలామంది విద్యార్థులు మేము మీ విద్య సంస్థలలో చదువుకున్నామని మీరు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని తెలిసింది సార్.. మీకు సేవ చేసుకునే అవకాశం మాకు వచ్చిందని గర్వంగా తెలియజేస్తున్నారని వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్టు వెల్లడించారు. బీఈడీ, బీఈడీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 450 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో నిపుణులైన అధ్యాపకులచే టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను బలోపేతం చేస్తనని వెల్లడించారు. ప్రెసిడెంట్ కల్వకుంట్ల ప్రమోద్ రావు, సెక్రటరీ గిరిధర్,శ్రీధర్ చారీ, మహేష్, అవుదరి శ్రీనివాస్, బీర్ల రాజు, వంగ హరీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

పార్టీని నమ్ముకున్న నాకు బంగపాటే మిగిలింది

కరీంనగర్, జనవరి 11(నినాదం న్యూస్): బిజెపి పార్టీ ఇచ్చిన ఏ కార్యక్రమాలైనా విజయవంతంగా చేపట్టానని క్రియాశీలకంగా ఒక సైనికుడిగా నిబద్ధత తో పనిచేశానని బిజెపి సీనియర్ నాయకులు పొల్సాని సుగుణాకర్ రావు పేర్కొన్నారు. బిజెపిలో కొనసాగుతున్న అందుకు ప్రాణాన్ని ఉన్నప్పటికీ ఏనాడు భయపడలేదని పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని పేర్కొన్నారు. ఇతర పార్టీలో నుంచి అవకాశాలు వచ్చిన కొత్త వారికీ అవకాశం ఇచ్చి పదవులు ఇచ్చారు. పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని తెలిపారు. 45 ఏళ్లుగా బిజెపి పార్టీలో కొనసాగుతున్నాను పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని ప్రాణహాని ఉన్నప్పటికీని భయపడకుండా వెనుకడు వేయకుండా కార్యకర్తలకు తోడుగా ముందుకెళు న్నాను. ఈ సమయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎప్పటినుంచో ప్రయత్నం చేస్తున్నానని పేర్కొన్నారు. అనేక జిల్లాల్లో ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు కూడా ముమ్మరం చేశానని, అధిష్టానం దాదాపు తనకే టికెటు ఇస్తుందని భావించానని తెలిపారు. నమ్ముకున్న తనలాంటి వారిని విస్మరించి, పార్టీ బలోపేతమైన తర్వాత చేరిన వారికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ కేటాయించడం బాధాకరమని సుగుణాకర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లోను ఇదే వైఖరి అవలంబించారని, ఇప్పుడు మళ్ళీ అదే సంస్కృతిని గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సైతం అవలంబించడం బాధాకరం అన్నారు.. ఈ సంస్కృతి పార్టీ శ్రేయస్సు దృష్ట్యా మంచిది కాదని సూచించారు. ఈ విషయంలో అధిష్టానం పునర్ ఆలోచించి తనకు టికెట్ కేటాయించాలని సుగుణాకర్ రావు కోరారు.తనకు టికెట్ కేటాయిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి వస్తానని సుగుణాకర్ రావు స్పష్టం చేశారు.

రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్‌ను కలిసిన టిజీవో సంఘం జిల్లా అధ్యక్షులు

కరీంనగర్, జనవరి 11(నినాదం న్యూస్): స్థానిక టిఎన్జీవోల సంఘ భవనంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ని టిజీవో సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ గౌడ్, కార్యదర్శి డాక్టర్ అరవింద రెడ్డి, ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్చం మిచ్చి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా టిజీవోల రాష్ట్ర సంఘం ముద్రించినటు వంటి 2025 డైరీ జిల్లా క్యాలెండర్ ను మారం జగదీశ్వర్ కి అదేవిధంగా కరీంనగర్ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీజీవోల సంఘం రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు సమర్ సేన్ టిజీవోలు సంఘం కరీంనగర్ జిల్లా నాయకులు లక్ష్మీనరసింహారావు రాంమోహన్ టీఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్ సర్దార్ హర్మేందర్ సింగ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లక్షల కోట్ల బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో బిజెపి వాటా ఎంత..?

- చీకటి ఒప్పందం లేకపోతే కేసిఆర్ పై బిజెపి చిన్న లొట్టపీసు కేసు కూడా పెట్టలేదెందుకు
- పిసిసి అధ్యక్షుడి హెూదాలో రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై ఆధారాలతో మాట్లాడితే ఎందుకు బిజెపి నోరు మెదపలేదు
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, జనవరి 11(నినాదం న్యూస్): కూట్లో రాయితీయనోడు, ఏట్లో రాయి తీస్తా అన్నట్టు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీరు ఉందని, బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసమే ఆయన నిత్యం ఊబలాట పడుతూ, సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విచక్షణ కోల్పోయి చౌకబారు విమర్శలు చేస్తున్నారని,బండి సంజయ్ కుమార్ మాటలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని సుడా చైర్మన్ విమర్శించారు. నగరంలోని సుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో ఇప్పటితో మూడుసార్లు అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నాడు బీఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిపై చిత్తశుద్ధితో విచారణ జరిపి ఉంటే నేడు రాష్ట్రం లక్షల కోట్ల అప్పులతో దివాలా తీసి ఉండేది కాదని దుయ్యబట్టారు. నాడు పిసిసి అధ్యక్షునిగా ఉన్న ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎం లా మారిందని, కేంద్రం పరిధిలోని అనుమతులు ప్రాజెక్టులకు ఏవిధంగా వస్తున్నాయని ప్రశ్నిస్తే, కనీసం చీమ కుట్టినట్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి స్పందించలేదని, చిన్న లొట్ట పీస్ కేసును కూడా కేసీఆర్ పై పెట్టలేదని ఆరోపించారు. ఇటువంటి చరిత్ర గల బిజెపి నేతలు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా, ప్రజా పాలనతో ముందుకెళ్తుంటే, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిని బయటికి తీసి, చిత్తశుద్ధితో ఫార్ములా వన్ ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ పై చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలను, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ బాధ్యతగా అడ్డుకొని ఉంటే, నేడు తెలంగాణ లక్ష కోట్ల సంపాదన దుర్వినియోగం కాకుండా ఉండేదన్నారు. నాడు బిజెపి తీసుకొచ్చిన ఎన్నో ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్లో మద్దతు పలికారు కాబట్టే, బీఆర్ఎస్, బిజెపి చీకటి బంధం బయట పడిందని, అందుకే బీఆర్ఎస్ ను, బిజెపి నేటికి ముట్టుకోలేదన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబురాలు

మంథని టౌన్ జనవరి 11 (నినాదం న్యూస్) : మంథని పట్టణంలోగల కృష్ణవేణీ పాఠశాలలోశనివారం ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. విభిన్న రంగులతో వేసిన ముగ్గులు చూపరులను ఎంతగానో ఆకర్షిం చాయి. ముగ్గులపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులకు భోగి పండ్లు పోశారు.భోగిమంటలతో పాఠశాల ప్రాంగణం సంక్రాంతి శోభనుసంతరించుకుంది. విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలతో సందడి చేశారు.విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం భాగుంది అని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయుడు ఏ.శ్రీనివాస్, డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, జాఫర్ హుస్సేన్ ,నరేష్,ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- గుంజపడుగు హరిప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు

కరీంనగర్, జనవరి 11(నినాదం న్యూస్): రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని ఇది ప్రజాస్వామ్యం మంచి పరిణామం కాదని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాపాలన, ఇందిర రాజ్యం తెస్తాం అని అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గుండా రాజ్యం, ప్రతిపక్ష పార్టీల పైన దాడులతో దాబాయించి పాలన చలాయిస్తున్నారని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నల్గొండ అభివృద్ధి మీద బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా నాయకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దైర్యం లేక కాంగ్రెస్ పార్టీ తన గుండాలను పంపి దాడులు చేయించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని. మోసపూరితమైన పథకాలతో, ప్రజలకు అబద్దపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని తన వైఫల్యాల మీద ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయమీద, పార్టీ కార్యకర్తల మీద, నాయకులపైన భౌతికంగా దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రానున్న రోజులలో తగిన విధంగా బుద్ధి చెబుతారని వారు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలించిన పది సంవత్సరాల పాటు ఈ రాష్ట్రంలో ప్రశాంతంగా కొనసాగినది కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ మారిందని. సంవత్సరం కాలం నుండి తెలంగాణ అరాచకాలకు అక్రమాలకు చిరునామాగా మారిందని వారు అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఇలాంటి దాడులను ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఉందని అనవసరంగా మా జోలికి వచ్చిన కార్యాలయాల దాడులు చేసిన తగినట్లుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని.హెచ్చరించారు.

బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా కొలకాని రాజు

జమ్మికుంట, జనవరి 11 (నినాదం న్యూస్): జమ్మికుంట బిజెపి పార్టీ పట్టణ నూతన అధ్యక్షుడిగా కొలకాని రాజును నియమించారు.ఈ సందర్భంగా బిజెపి జమ్మికుంట పట్టణ నూతన అధ్యక్షుడిగా నియామకమైన కొలకాని రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షుడిగా అవ

బ్రేక్‌ఫాస్ట్‌లో యాపిల్ జ్యూస్ తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?



మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉండే పండ్లలో యాపిల్ పండ్లు కూడా ఒకటి. మనకు మార్కెట్‌లో యాపిల్ పండ్లు ఎప్పుడు అయినా సరే విరివిగా లభిస్తాయి. దేశీయ యాపిల్ పండ్లతోపాటు విదేశీ యాపిల్స్ సైతం మనకు అందుబాటులో ఉన్నాయి. ఈ క్రమంలోనే ఎవరి స్థోమతకు తగినట్లు వారు యాపిల్ పండ్లను కొనుగోలు చేసి తింటుంటారు. అయితే యాపిల్ పండ్లు ఖరీదు ఎక్కువగా ఉంటాయి. కనుక కేవలం జ్వరం వచ్చినప్పుడు లేదా హాస్పిటల్‌లో ఉన్నవారి కోసం మాత్రమే ఈ పండ్లను కొని తింటుంటారు. కానీ యాపిల్ పండ్ల నుంచి జ్యూస్ తీసి రోజూ ఉదయం సేవించాలి. రోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో యాపిల్ జ్యూస్‌ను తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. యాపిల్ జ్యూస్‌తో అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు.

గుండె పనితీరుకు.. యాపిల్ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. యాపిల్ పండును రోజూ ఒకటి తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే ఉండదు.. అనే సామెతను అందరూ వినే ఉంటారు. అది అక్షరాలా సత్యం అనే చెప్పవచ్చు. యాపిల్ జ్యూస్‌ను తాగుతున్నా కూడా అలాంటి ప్రయోజనమే కలుగుతుంది. ఈ పండ్ల జ్యూస్‌ను సేవించడం వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గిపోతాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

అధిక బరువు ఉన్నవారు.. అధిక బరువు ఉన్నవారు రోజూ యాపిల్ జ్యూస్‌ను తాగితే మంచిది. దీని వల్ల ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనలో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

డయాబెటిస్ ఉన్నవారు సైతం రోజూ యాపిల్ జ్యూస్‌ను సేవిస్తుంటే ఎంతో మేలు జరుగుతుంది. యాపిల్ జ్యూస్‌లో ఉండే సమ్మేళనాలు రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. యాపిల్ జ్యూస్‌ను రోజూ సేవించడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు సైతం తగ్గిపోతాయి. దీంతో ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు.

చర్మ ఆరోగ్యానికి.. యాపిల్ జ్యూస్‌ను రోజూ సేవిస్తుంటే చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మ కాంతి పెరిగి మృదువుగా మారుతుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే యాపిల్ జ్యూస్‌ను తాగితే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గుండెల్లో మంట ఉండదు. పొట్టలోని గ్యాస్ సైతం తగ్గుతుంది. దీంతో కడుపు ఉబ్బరం నుంచి బయట పడవచ్చు. అలాగే మలబద్ధకం కూడా ఉండదు. యాపిల్ జ్యూస్‌ను రోజూ తాగుతుంటే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది. కనుక యాపిల్ జ్యూస్‌ను రోజూ ఉదయం తాగితే ఎంతో మేలు జరుగుతుంది.

మెగ్నీషియం అధికంగా లభించే ఆహారాలు ఇవే..

మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలు ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. మన శరీరానికి అనేక విటమిన్లు, మినరల్స్ అవసరం అవుతాయి. వీటితో మనం ఆరోగ్యంగా ఉంటాం. అలాగే శక్తి కూడా లభిస్తుంది. ఇక మన శరీరానికి కావల్సిన మినరల్స్‌లో మెగ్నీషియం కూడా ఒకటి. ఇది మన శరీరంలో ముఖ్యపాత్రను పోషిస్తుంది. కండరాల పనితీరుకు, ఎముకలు ఆరోగ్యంగా ఉండేందుకు మెగ్నీషియం అవసరం అవుతుంది. అయితే మెగ్నీషియం కావాలంటే అందుకు గాను ట్యాబ్లెట్లను వాడాల్సిన పనిలేదు. ఖరీదైన చికిత్స తీసుకోవాల్సిన పనిలేదు. పలు పదార్థాల్లోనే మనకు సహజసిద్ధంగా మెగ్నీషియం లభిస్తుంది. ఈ క్రమంలోనే మెగ్నీషియం మనకు ఏయే ఆహారాల్లో లభిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

బాదంపప్పు, గుమ్మడికాయ విత్తనాలు..
బాదంపప్పులో మెగ్నీషియం సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రాముల బాదంపప్పును తింటే సుమారుగా 270 మిల్లీగ్రాముల మెగ్నీషియం లభిస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఎముకలు దృఢంగా మారుతాయి. కండరాల పనితీరు మెరుగు పడుతుంది. కనుక బాదంపప్పును రోజూ తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు. అలాగే గుమ్మడికాయ విత్తనాలను తినడం వల్ల కూడా మెగ్నీషియం పొందవచ్చు. 100 గ్రాముల గుమ్మడికాయ విత్తనాలను తింటే సుమారుగా 168 మిల్లీగ్రాముల మెగ్నీషియం లభిస్తుంది. గుమ్మడికాయ విత్తనాలను తినడం వల్ల నాడుల పనితీరు మెరుగు పడుతుంది. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా, ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గి మనస్సు ప్రశాంతంగా మారుతుంది. నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. కనుక ఈ విత్తనాలను కూడా రోజూ తినాలి.

బ్లాక్ బీన్స్..
బ్లాక్ బీన్స్‌లోనూ మెగ్నీషియం సమృద్ధిగానే ఉంటుంది. 100 గ్రాముల బ్లాక్ బీన్స్‌ను తింటే సుమారుగా 70 మిల్లీగ్రాముల మేర మెగ్నీషియం లభిస్తుంది. వీటిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. బ్లాక్ బీన్స్ ను తింటే శరీరం అంతటికీ రోజంతా శక్తి లభిస్తుంది. చురుగ్గా ఉంటారు, ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట అనేవి ఉండవు. బ్లాక్ బీన్స్‌లో ఇతర పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరానికి పోషణను అందిస్తాయి. అలాగే తోఫును ఆహారంలో భాగం చేసుకున్నా కూడా మెగ్నీషియంను పొందవచ్చు. 100 గ్రాముల తోఫును తింటే 30 మిల్లీగ్రాముల మేర మెగ్నీషియం లభిస్తుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. రోజూ తోఫును కూడా ఆహారంలో భాగం చేసుకుంటే మంచిది.

అవకాడోలు, డార్క్ చాక్లెట్లు..
అవకాడోల్లో కూడా మెగ్నీషియం సమృద్ధిగానే ఉంటుంది. అవకాడోలను తింటే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. కండరాల పనితీరు మెరుగు పడుతుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అవకాడోలను తినడం వల్ల శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండవచ్చు. అదేవిధంగా మెగ్నీషియం కోసం డార్క్ చాక్లెట్లను కూడా తినవచ్చు. 100 గ్రాముల డార్క్ చాక్లెట్ల ద్వారా సుమారుగా 228 మిల్లీగ్రాముల మేర మెగ్నీషియం లభిస్తుంది. ఇది మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. మూడ్‌ను మారుస్తుంది. డార్క్ చాక్లెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మానసికంగా మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక డార్క్ చాక్లెట్లను కూడా తరచూ తింటుండాలి. ఇలా పలు రకాల ఆహారాలను తరచూ తింటుండడం వల్ల శరీరానికి మెగ్నీషియం సమృద్ధిగా లభిస్తుంది. దీంతో ఎముకలు, కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి.

రోజూ ఈ పండ్లను తినండి..

మీ శరీరం సహజసిద్ధంగా క్లీన్ అవుతుంది..!

మన శరీరంలో అనేక జీవక్రియలు నిరంతరాయంగా జరుగుతూనే ఉంటాయి. జీవక్రియలు జరగడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అయితే ఈ క్రియలతోపాటు ఎప్పటికప్పుడు వ్యర్థాలు కూడా బయటకు వస్తుంటాయి. కానీ కొన్ని రకాల వ్యర్థాలు మాత్రం శరరీంలో ఎప్పటికీ అలాగే ఉంటాయి. కనుక శరీరాన్ని అప్పుడప్పుడు డిటాక్స్ చేస్తుండాలి. దీంతో వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. దీంతో రోగాలు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా ఇన్ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. అయితే కొన్ని రకాల పండ్లను తింటే శరీరాన్ని అంతర్గతంగా శుభ్రంగా ఉంచుకోవచ్చు. ఇందుకు గాను ఖరీదైన చికిత్సలు తీసుకోవాల్సిన పనిలేదు. ఇక శరీరాన్ని శుభ్రం చేసే ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

విటమిన్ సి ఉండేవి..
విటమిన్ సి అధికంగా ఉండే నిమ్మకాయలను తరచూ తీసుకుంటుండాలి. దీంతో శరీరం డిటాక్స్ అవుతుంది. శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. 100 గ్రాముల నిమ్మరసం ద్వారా మనకు సుమ సుమారుగా 53 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. లివర్ పనితీరును క్రమబద్ధీకరిస్తుంది. దీంతో శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. రోజూ నిమ్మరసాన్ని సేవిస్తుంటే శరీరాన్ని అంతర్గతంగా శుభ్రంగా ఉంచుకోవచ్చు. అదేవిధంగా శరీరాన్ని క్లీన్ చేయడంలో

నారింజ పండ్లు కూడా ఎంతగానో దోహదపడుతాయి. రోజూ ఒక నారింజ పండును తింటుంటే శరీరం డిటాక్స్ అవుతుంది. 100 గ్రాముల నారింజ పండ్లను తినడం వల్ల మనకు సుమారుగా 53.2 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం సహజసిద్ధంగా డిటాక్స్ అవుతుంది. వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి.

బొప్పాయి పండ్లు..
మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉండే పండ్లలో బొప్పాయి పండ్లు కూడా ఒకటి. వీటిని తినడం వల్ల కూడా శరీరం డిటాక్స్ అవుతుంది. బొప్పాయి పండ్లలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంది. అందువల్ల బొప్పాయి పండును కూడా రోజూ తినవచ్చు. ఇది శరీరాన్ని సహజసిద్ధంగా శుభ్రం చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంది. గ్రేప్ ఫ్రూట్‌ను తింటున్నా కూడా శరీరం క్లీన్ అవుతుంది.

నినాదం మార్కెట్ NINADAM MARKET

కొత్త రంగు, అదిరే ఫీచర్లతో టాటా నెక్సాన్

మూడు వేరియంట్లలో విడుదల

టాటా కంపెనీ పేరు చెబితేనే భారతీయులకు అభిమానం ఉప్పొంగుతుంది. దేశంలో అనేక కంపెనీలున్నా సామాన్య ప్రజలందరికీ ఎంతో దగ్గరైన కంపెనీ ఇదే. ముఖ్యంగా టాటా మోటారు కంపెనీ నుంచి విడుదలయ్యే కార్లకు దేశంలో ఎంతో క్రేజ్ ఉంటుంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆధునిక ఫీచర్లతో అనేక కార్లను ఈ సంస్థ విడుదల చేస్తోంది. ఇప్పుడు లేటెస్టుగా 2025 టాటా నెక్సాన్ ను ఆవిష్కరించింది. కొత్త అప్ డేట్లు, రంగు, వేరియంట్లలో కొత్త కారును తీసుకువచ్చింది, రూ.7.99 లక్షల ప్రారంభ ధరతో అందుబాటులో ఉన్న టాటా నెక్సాన్ ఫీచర్లు, ఇతర ప్రత్యేకతలను తెలుసుకుందాం.టాటా నెక్సాన్ ఎస్ యూవీ ద్వారా గ్రాస్ ల్యాండ్ బీజ్, రాయల్ బ్లూ అనే రంగులను పరిచయం చేశారు. ప్యూర్ ప్లస్, న్యూ క్రియేటివ్ ప్లస్, న్యూ క్రియేటివ్ ప్లస్ పీఎస్ అనే మూడు రకాల వేరియంట్లలో కొత్త కారును తీసుకువచ్చారు. ఇక ఫీచర్ల విషయానికి వస్తే వాయిస్ సహాయక పనోరమిక్ సన్ రూఫ్, వెంటిలేడెడ్ లెథెరెట్ సీట్లు, కొత్త 10.25 అంగుళాల ఇన్ఫోటైన్ మెంట్ డిస్ ప్లే, సబ్ వూఫర్ తో కూడిన 9 జేబీఎల్ స్పీకర్లు, ఇ-షిఫ్టర్, పాడిల్ షిఫ్టర్ తో కూడిన 7 స్పీడ్ డీసీఏ ఆకట్టుకుంటున్నాయి. పాత మోడల్ మాదిరిగానే కొత్త 2025 టాటా నెక్సాన్ లో ఇంజిన్ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. 1.2 లీటర్ టర్బో చార్జ్ డ్ రెవో ట్రాన్ పెట్రోలు ఇంజిన్, 1.5 పెట్రోలు టర్బో చార్జ్ డ్ రెవో టార్క్ డీజిల్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. 1200 సీసీ పెట్రోలు యూనిట్ నుంచి 5500 ఆర్పీఎం వద్ద 86.7 బీహెచ్ పీ, 1,750-4000 ఆర్పీఎం వద్ద 170 ఎన్ ఎం టార్కును ఉత్పత్తి అవుతుంది. ఈ ఇంజిన్ సీఎన్ జీ పవర్ ట్రైన్ ఎంపికలో కూడా ఉంది. ఆ మోడ్ లో 5000 ఆర్పీఎం వద్ద 72.5 బీహెచ్ పీ, 2000-3000 ఆర్పీఎం నుంచి 170 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. మరోవైపు 1500 సీసీ 3750 ఆర్పీఎం వద్ద 83.3 బీహెచ్పీ, 1500 నుంచి 2750 ఆర్పీఎం వరకూ 260 ఎన్ ఎం టార్క్ విడుదల అవుతుంది. టాటా నెక్సాన్ కారులోని స్పెసిఫికేషన్ల గురించి మాట్లాడుకోవాలంటే.. ఈ కాంపాక్ట్ ఎస్ యూవీ పొడవు 395 ఎంఎం, వెడల్పు 1804 ఎంఎం, ఎత్తు 1620 ఎంఎం, వీల్ బేస్ 2498 ఎంఎం, కారు గ్రౌండ్ క్లియరెన్స్ 208 ఎంఎంగా ఉన్నాయి. ఈ వాహనం బూట్ స్పేస్ 382 లీటర్ల కాగా సీఎన్ జీ వేరియంట్ లో 321 లీటర్ల వరకూ ఉంటుంది రెండే వేరియంట్ల ఇంధన ట్యాంకు కెపాసిటీ 44 లీటర్లు. నెక్సాన్ వేరియంట్ లైనప్ లో 16 అంగుళాల చక్రాలు మాత్రమే ఉన్నాయి. అయితే లో ఎండ్ లో ఇవి సాదా స్టీల్ వీల్స్ గా, హై ఎండ్ వేరియంట్లలో డైమట్ కట్ అల్లాయ్ వీల్స్ గా లభిస్తాయి. తక్కువ ధరకు నాణ్యమైన కార్లను అందించడంలో ట్టాటా కంపెనీకి ఎంతో ప్రత్యేకత ఉంది. మధ్య తరగతి ప్రజలు కూడా కొనగలిగే ధరలో ఈ కార్లు అందుబాటులో ఉంటాయి. టాటా మోటార్స్ నుంచి వచ్చిన టియాగో, టిగోర్, నెక్సాన్ మోడళ్లు అత్యంత ప్రజాదరణ పొందాయి.

పల్సర్ లవర్స్‌కు గుడ్ న్యూస్.. న్యూ రేంజ్‌తో ఆర్ఎస్ 200 అప్‌డేట్

భారతదేశంలో పల్సర్ బైక్స్‌కు ప్రత్యేక డిమాండ్ ఉంది. యువత నుంచి మధ్య వయస్సున వారి వరకు పల్సర్ బైక్స్‌ను ఇష్టపడుతూ ఉంటారు. ముఖ్యంగా పల్సర్ బైక్ లుక్ అందరినీ ఆకర్షిస్తుంది. అయితే గత కొంత కాలంలో పల్సర్ ఆర్ఎస్ బైక్‌కు ఎలాంటి అప్‌డేట్ రాలేదు. ఈ నేపథ్యంలో తాజా బజాజ్ కంపెనీ ఆర్ఎస్ 200కు అప్‌డేటెడ్ వెర్షన్‌ను రిలీజ్ చేసింది. బజాజ్ ఆటో ఎట్టకేలకు అప్‌డేటెడ్ బజాజ్ పల్సర్ ఆర్ఎస్ 200 బైక్‌ను భారత మార్కెట్లో ఇటీవల విడుదల చేసింది. దాదాపు దశాబ్దం తర్వాత ఇదే మొదటి అప్‌డేట్ అని మార్కెట్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఈ అప్‌డేటెడ్ ఆర్ఎస్ 200 ధర ఇప్పుడు రూ.1.84 లక్షలకు చేరుకుంది. అంటే గత వెర్షన్‌తో పోలిస్తే రూ.10,000 ఎక్కువ. ఆసక్తి ఉన్న కస్టమర్లు మోటార్ సైకిల్‌ను ఆన్‌లైన్‌లతో బుక్ చేసుకోవచ్చు లేదా వారి సమీప బజాజ్ డీలర్‌ను సంప్రదించి బుక్ చేసుకోవచ్చు. బజాజ్ పల్సఱ్ ఆర్ఎస్ 200 నయా వెర్షన్‌ను డిజైన్ పరంగా పెద్దగా మార్పులు లేవు. ముందువైపు మోటార్ సైకిల్ మునుపటిలానే కనిపిస్తుంది. ఈ బైక్ మూడు డాట్ డీఆర్ఎల్‌లతో కూడిన ట్విన్-పాడ్ ఎల్ఈడీ హెర్లాంప్ సెటప్‌తో ఆకర్షిస్తుంది. ఈ బైక్‌లో సిట్ బ్రాకెట్ ఆకారపు ఇంటిగ్రేటెడ్ ఎల్ఈడీ టైలైట్లను కలిగి ఉంది. బజాజ్ పల్సర్ డిజైన్ పరంగా పాత మోడల్‌ను అనుకరించినా పనితీరు విషయంలో మాత్రం మంచి అప్‌డేట్స్ ఇచ్చింది. బజాజ్ పల్సర్ నలుపు, తెలుపు, ఎరుపు మూడు రంగుల ఎంపికలతో అందిస్తున్నారు. ఈ మోటార్ సైకిల్ టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కును వెనుక వైపున మోనో-షాక్ సెటప్‌తో వస్తుంది. ఈ బైక్ డ్యూయల్-ఛానల్ ఏబీఎస్‌తో రెండు చివర్లలో డిస్క్ బ్రేక్లతో వస్తుంది. అలాగే కలర్ ఎల్‌సీడీ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, కొత్త స్విచ్ గేరు యువతను అమితంగా ఆకర్షిస్తుంది. పల్సర్ ఆర్ఎస్ 200 బ్లూటూత్ కనెక్టివిటీ, టర్న్-బై-టర్న్ నావిగేషన్, కాల్/నోటిఫికేషన్ అలర్టను పొందవచ్చు. ఈ బైక్‌లో మూడు రైడింగ్ మోడ్లను పొందవచ్చు. పల్సర్ ఆర్ఎస్ 200 9,750 ఆర్పీఎం వద్ద 24.5 హెచ్‌పీ శక్తిని, 8,000 ఆర్పీఎం వద్ద 18.7ఎన్ఎం, స్లిప్పర్ క్లబ్‌లో 6 స్పీడ్ గేర్బాక్స్ జత చేసేలా లిక్విడ్-కూల్డ్ 199 సీసీ , సింగిల్-సిలిండర్ ఇంజన్‌తో వస్తుంది. భద్రత పరంగా ఈ బైక్ డ్యూయల్-ఛానల్ ఏబీఎస్‌ను అందిస్తుంది.

ఈ ఏడాది భారత్ వృద్ధిరేటు అంతంతే.. తేల్చేసిన ఐఎంఎఫ్

అంతర్జాతీయంగా స్థిరంగా అభివృద్ధి కొనసాగుతున్నా 2024-25లో భారత వృద్ధిరేటు స్వల్పంగా బలహీన పడవచ్చునని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా పేర్కొన్నారు. అమెరికా వాణిజ్య విధానం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రాంతీయంగా విభేదాలు ఉన్నా, గ్లోబల్ వృద్ధిరేటు నికరంగా ఉంటుదన్నారు. భారత వృద్ధిరేటు బలహీన పడటానికి కారణాలేమీ చెప్పలేదు. ఐఎంఎఫ్ వరల్డ్ ఎకానమీ ఔట్‌లుక్ ప్రకారం అమెరికా వృద్ధిరేటు అంచనాలకన్నా మెరుగ్గా ఉంటుందని చెప్పారు. ఈయూ అభివృద్ధి నిలిచిపోతుందన్నారు. బ్రెజిల్ ఆర్థిక వ్యవస్థపై అధిక ద్రవ్యోల్బణం ప్రభావం చూపుతుందని ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా అన్నారు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద రెండో ఆర్థిక వ్యవస్థ చైనాలో ప్రతికూల ద్రవ్యోల్బణం నెలకొందన్నారు. దేశీయంగా డిమాండ్లకు సవాళ్లు ఎదురవుతాయని చెప్పారు. అన్ని రకాల చర్యలు తీసుకున్నా తక్కువ ఆదాయ దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్ట్ ట్రంప్ ప్రభుత్వం అమలు చేసే సుంకాలు, పన్నులు, నియంత్రణ నిబంధనలను అమల్లోకి తెచ్చినా ప్రతికూల ప్రభావం ఉంటుందన్నారు. ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నారు. ద్రవ్యోల్బణంపై పోరుకు వడ్డీరేట్లు పెంచక తప్పదని ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా తెలిపారు. ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్.. మెక్సికో, చైనా, కెనడాలపై అదనపు సుంకాలు, పన్నులు ఉంటాయని హెచ్చరించారు.

కాగ్నిజెంట్ రిటైర్మెంట్ వయస్సు మరో రెండేండ్లు పెంపు..!

అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వర్తిస్తున్న ఐటీ సంస్థ కాగ్నిజెంట్ అనుబంధ కాగ్నిజెంట్ ఇండియా కీలక నిర్ణయం తీసుకున్నది. భారత్‌లోని తమ సంస్థలో పని చేసే ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 58 నుంచి 60 ఏండ్లకు పెంచుతున్నట్లు ఉద్యోగులకు పంపిన ఇంటర్నల్ సమాచారంలో తెలిపింది. భారత్‌లోని తమ అనుబంధ సంస్థలన్నింటికీ ఇది వర్తిస్తుందని పేర్కొంది. సంస్థలో పని చేస్తున్న నిపుణులు, ప్రతిభావంతులను కాపాడుకోవడంతోపాటు మార్కెట్లో ఉన్న నైపుణ్యాన్ని ఆకర్షించడం కోసమే రిటైర్మెంట్ వయస్సు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. పలు ఐటీ సంస్థలు తమ సంస్థల్లో రిటైర్మెంట్ వయస్సు 58 ఏండ్లుగా ఖరారు చేశాయి. వేతనంలో మార్పు లేకుండా రీలొకేట్ అయ్యే ఉద్యోగులకూ దే పాలసీ వర్తిస్తుంది. రిటైర్మెంట్ విధానం ప్రకారం అన్ ఇన్వెస్టెడ్ ఆర్ఎస్‌యూ, పీఎస్ యూ స్టాక్ అవార్డులను రిటైర్మెంట్ అయిన వెంటనే జప్తు చేశారు. ఈపీఎఫ్ఓ నుంచి ప్రత్యేక పర్మిషన్ తీసుకుంటే తప్ప ఉద్యోగుల పెన్షన్ ఫండ్ 58 ఏండ్లకు ముగుస్తుంది. కాగ్నిజెంట్ ప్రకటించిన నూతన రిటైర్మెంట్ విధానం గతేడాది నవంబర్ నుంచి అమల్లోకి వస్తుంది. కంపెనీ నుంచి అట్రిక్షన్లను నివారించడానికి కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ పలు చర్యలు అమలు చేశారు. ఆయన సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఏప్రిల్‌లో వన్‌టైం అదనపు వేతనం పెంపు (కంపెనీ వార్షిక ఇంక్రిమెంట్ సైకిల్ తర్వాత ఒకసారి) అమలు చేశారు. 2022 అక్టోబర్ తర్వాత 2024 సెప్టెంబర్ త్రైమాసికంలో 13వేల మంది ఉద్యోగులు కాగ్నిజెంట్‌కు వెనక్కి వచ్చేశారని చెప్పారు. గత ఏడాది కాలంలో అట్రిక్షన్లు 16.2 నుంచి 14.6 శాతానికి తగ్గాయి.

ఈఎంఏ పార్టనర్స్ ఇండియా ఐపీఓ 17న ప్రారంభం

ముంబై కేంద్రంగా పని చేస్తున్న ఈఎంఏ పార్టనర్స్ ఇండియా ఐపీఓ ఈ నెల 17న ప్రారంభం కానున్నది. సంస్థ రూ.76 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంగా ఐపీఓకు వెళుతోంది. ఐపీఐ ప్రైస్ బాండ్ విలువ రూ.117-124గా నిర్ణయించింది ఈఎంఏ పార్టనర్స్ ఇండియా. ఈ నెల 21న ఐపీఓ ముగియనున్నది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఈ నెల 16న బిడ్లను ఆహ్వానిస్తున్నట్లు కంపెనీ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఐపీఓ ద్వారా రూ.76.01 కోట్ల నిధులు సేకరించాలన్నది కంపెనీ లక్ష్యం. ఐపీఓ ద్వారా బిడ్ దాఖలు చేసే ప్రతి ఇన్వెస్టర్ కనీసం వెయ్యి షేర్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. తాజా షేర్ల జారీ ద్వారా 53.34 లక్షల షేర్లు జారీ చేసి రూ.66.14 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా మిగతా నిధులు కంపెనీ ప్రమోటర్లు కృష్ణన్ సుదర్శన్, సుబ్రమణ్యన్ కృష్ణ ప్రకాశ్‌లకు చెందిన 7.96 లక్షల షేర్లు విక్రయిస్తారు. ఈ మేరకు కంపెనీ ఈ నెల తొమ్మిదో తేదీన ఐపీఓకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ సెబీకి రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్పీ) ఫైల్ చేసింది. కంపెనీ ప్రమోటర్ శేఖర్ గణపతి కూడా తన వాటాను విక్రయిస్తారు. ఐపీఓలో క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ (క్యూఐబీ)కు 50 శాతం. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35 శాతం షేర్లు కేటాయిస్తారు. 2003 సెప్టెంబర్‌లో కృష్ణన్ సుదర్శన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, సుబ్రమణ్యం కృష్ణ ప్రకాశ్‌లు ప్రమోటర్లుగా ఎగ్జిక్యూటివ్ మేనేజ్‌మెంట్ అసోసియేట్స్ ఇండియా ఏర్పాటైంది. దాన్ని తర్వాత ఈఎంఏ పార్టనర్స్ ఇండియాగా మార్చేశారు. ఐపీఓ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఇండోరియెంట్ ఫైనాన్సియల్ సర్వీసెస్ వ్యవహరించనున్నది. ఐపీఓ రిజిస్ట్రార్‌గా బిగ్‌షేర్ సర్వీసెస్ పని చేస్తుంది.

గోదాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు
- గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చైర్ పర్సన్

సుల్తానాబాద్, జనవరి 11(నినాదం న్యూస్): గోదాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాల తో ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల ల క్ష్మి రాజమల్లు ప్రత్యేక పూజలునిర్వహించారు. సు ల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం లో శనివారం ధనుర్మాసంను పు రస్కరించుని ఆలయ కమిటీ నిర్వహించిన గోదా దేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గోదాదేవి మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మున్సిపల్ చై ర్ పర్సన్గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ, ప్రజలంతా గోదాదేవి ఆశీ స్సులతో సుఖసంతోషా లతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు ని ర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ లయ కమిటీ చైర్మన్ పల్లా మురళీ,అర్చకులు శ్రా వణ్ కుమార్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ

-పెద్దపల్లి గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్, జనవరి 11 (నినాదం న్యూస్): సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక గా సంక్రాంతి పండుగ నిలుస్తుందని పెద్దపల్లి గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు.శనివా రం సంక్రాంతి పండగ ను పురస్కరించుకొని సు ల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 6 వ వార్డు సు భాష్ నగర్ లో డా. బీ ఆర్ అంబేద్కర్ సంఘం అ ధ్యక్షులు ఆరెపల్లి రాహుల్ కార్యవర్గం ఆధ్వర్యం లోముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్య క్ర మానికి ముఖ్య అతిధులుగా పెద్దపల్లి జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తా నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజ మల్లు , 5వార్డు కౌన్సిలర్ పారుపల్లి జ్ఞానేశ్వరి గు ణపతి, పాల్గొన్నారు. విజేతలు గా మొదటి బహు మతి కొంద్ర జ్యోత్న, రెండవ బహుమతి న్యాతరి చిన్ని –భాగ్య లక్ష్మి, మూడవ బహుమతి గా చిలు ముల సలోని –సోనీ, నాల్గవ బహుమతి శనిగరపు సుజాత,ఐదవ బహుమతి న్యాతరి సాయి ప్రియ గెలుచుకున్నారు. గెలు పొందిన విజేతలకు కీ. శే. ఆరెపల్లి రత్నయ్య కుమారుడు ఆరెపల్లి సుహాస్ రాజ్, హేమన్ రాజ్ నగదు బహుమతి అందజే శారు. ఈ కార్యక్రమం లో మాజి వార్డు సభ్యులు న్యాతరి ప్రభాకర్,ఆరెపల్లి జైకర్, సి ఎ అంజలి , సంఘం ఉపాధ్యక్షులు న్యాతరి కాళీ చరణ్, ఆరె పల్లి రాకేష్, కల్వల రాజు, ప్రధానకార్యదర్శి లు వెంకటేష్, చిలుముల ప్రదీప్, సంయుక్త కార్యదర్శి తాండ్ర ప్రశాంత్,తిరుపతి,కోశాధికారి న్యాతరి మో హన్,చిలుముల ప్రణయ్,మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సహకార సంఘం ద్వారా

3.69లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరణ

- రూ.82.39కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ
- సన్న రకాలకు క్వింటాల్ కు అదనంగా రూ.500బోనస్ కేంద్రాల నిర్వహణకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, రైతులు, అధికారులకు కృతజ్ఞతలు
- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని జనవరి 11 (నినాదం న్యూస్): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.. మంథని పరిధిలోని (34) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ ఖరీఫ్ 24-25 సీజన్ లో 5237 మంది రైతుల నుంచి 3లక్షల69వేల839.20 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు జరిపి పెద్దపల్లి జిల్లాలోనే ప్రథమ స్థానం లో నిలిచిందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఖరీఫ్ 24-25సీజన్ లో మంథని ఏఎంసి, గుంజపడుగు, పవర్ హౌస్ కాలనీ, పుట్టపాక, నాగారం, విలోచవరం, ఎక్లాస్ పూర్, ఖానాపూర్, గోపాల్ పూర్, నాగెపల్లి, వెంకటాపూర్, లక్కేపూర్, మహాబూబ్ పల్లి, శ్రీరాంనగర్, గుమ్నూరు, అక్కెపల్లి, మల్లెపల్లి, పోతారం, ఆరెంద, అడవిసోమన్ పల్లి, గంగాపురి, గద్దలపల్లి, చిన్న ఓదాల, బిట్టుపల్లి, గాజులపల్లి, కాకర్లపల్లి, సిరిపురం, నగరంపల్లి, మల్లారం, ఆంగ్లూరు, సూరయ్యపల్లి, కన్నాల, స్వర్ణపల్లి, ఖాన్ సాయిపేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సహకార సంఘం ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు జరిపినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 4983 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో సుమారు రూ.82కోట్ల 39లక్షల 90వేల 656 జమ అయ్యాయని, మిగతా 254మంది రైతుల చెల్లింపులు రూ.3కోట్ల 35లక్షల 41వేల8 వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. అంతేగాకుండా సన్న రకాలు విక్రయించిన రైతులకు క్వింటాళ్ కు రూ.500 రైతుల బ్యాంక్ ఖాతాల్లో అదనంగా జమ అవుతున్నాయని తెలిపారు. వరి ధాన్యం కేంద్రాల నిర్వహణ సజావుగా సాగేందుకు అన్ని రకాల సహకరించిన ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా సహకార శాఖ అధికారి, పౌర సరఫరాల శాఖ డిఎం, డిఎస్ ఓ, వ్యవసాయ శాఖ అధికారి, సహకార శాఖ మానిటరింగ్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారులు, పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు, రైస్ మిల్లర్లు, హమాలీలు, సంఘ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జెకెపి షోటోకాన్ ఆధ్వర్యంలో

కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ టెస్ట్

మంథని టౌన్ జనవరి 11 (నినాదం న్యూస్) మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మి భారతి ఫంక్షన్ హాల్ లో శనివారం షోటోకాన్ కరాటే ఇన్ స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు ఆధ్వర్యంలో 44 విద్యార్థులకు గ్రేడింగ్ టెస్టునిర్వహిం చారు. అత్యధిక ప్రతిభను కనబరచిన విద్యార్థులకు 5 జూని యర్ రెడ్, 15 ఎల్లో బెల్ట్, 6 ఆరెంజ్ బెల్ట్ , 5 గ్రీన్, 5 బ్లూ, 4 పర్పుల్, 4 బ్రౌన్ బెల్టులు, ప్రశంసాపత్రం ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రేడింగ్ టెస్ట్ కి ముఖ్య అతిథులుగా మంథని మున్సిపల్ చెర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి , మంథని మార్కెట్ కమిటీ చెర్మన్ కొత్త శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చెర్మన్ శ్రీపతి బానయ్య , కౌన్సిలర్లు వి కె రవి, మాజీ మార్కెట్ కమిటి చెర్మన్ అజీమ్ ఖాన్ చేతుల మీదుగా కరాటే గ్రేడింగ్ టెస్ట్ లో హర్హత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. కరాటే వలన క్రమ శిక్షణ, శరీర దృఢత్వం, ఆత్మ రక్షణకు కరాటే దోహద పడుతుందన్నారు. అలాగే ఈ రోజుల్లో మహిళలు ప్రత్యేకంగ కరాటే ఆత్మ రక్షణ కొరకు నేర్చుకోవాలన్నారు. గ్రేడింగ్ టెస్టు కి షోటోకాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య పర్యవెక్షించారు. సీనియర్ మాస్టర్ పర్సా బక్కయ్య, శంకర్ అభినందించారు.

పసిపిల్లల జీవితాల్లో " రెయిన్బో " వెలుగులు

- కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్న ఆసుపత్రి
- ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ . ఆర్ అశోక్‌కుమార్

గోదావరిఖని జనవరి 11 (నినాదం న్యూస్) : నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపుతూ ఎంతో మంది పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వారికి పునర్జన్మను ప్రసాదిస్తున్నది రెయిన్బో పిల్లల హాస్పిటల్. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని గోదావరిఖని లో అన్ని రకాల సదుపాయాలతో అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యాన్ని అందిస్తూ గోదావరిఖని పట్టణ పరిసర ప్రాంతాలలో మంచి పేరు తెచ్చుకున్న రెయిన్బో హాస్పటల్ యజమాన్యానికి ప్రజల్లో మంచి గుర్తింపు వచ్చింది. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులైన డాక్టర్ ఆర్ అశోక్ కుమార్ ఎంబిబిఎస్, డిసిహెచ్ పిల్లల వైద్య నిపుణుల పర్యవేక్షణలో రెయిన్బో పిల్లల హాస్పిటల్ లో ప్రతిరోజు ఎంతో మంది పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు.గోదావరిఖని పట్టణంలో మారుతీనగర్ , మసీద్ ఏరియా లో గల రెయిన్బో హాస్పిటల్ లో ప్రతిరోజు వైద్యం అందిస్తూ పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నారు డాక్టర్ ఆర్ అశోక్ కుమార్. సుమారు 9 సంవత్సరాలుగా గోదావరిఖని లో తన వైద్య సేవలను అందిస్తూ నూతన హాస్పిటల్ నిర్మించి అన్ని రకాల హంగులతో పిల్లలకు వైద్య సేవలు అందిస్తున్నారు.

రెయిన్బో హాస్పిటల్ ప్రత్యేకతలు. రెయిన్బో హాస్పిటల్లో 25 పడకలతో ఎన్ ఐ సి యు, ఐ సి యు, ఏసీ రూమ్స్, పిల్లలకి ఆడుకోడానికి ప్రత్యేక ఏర్పాట్లు, ఇంకా అన్ని రకాల సదుపాయాలతో పిల్లలకు అందుబాటులో ఉంచారు. అంతేకాకుండా పిడియాట్రిషియన్ కేర్ యూనిట్, నియోనేటాలజిస్ట్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, అత్యాధునిక పరికరాలు రెయిన్బో హాస్పిటల్ ప్రత్యేకం.కరీంనగర్,వరంగల్ లాంటి పట్టణాలకు దీటుగా గోదావరిఖని లో కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ ను ఏర్పాటు చేసి పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ఆర్ అశోక్ కుమార్.మెరుగైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం. డాక్టర్ ఆర్ అశోక్ కుమార్ మాట్లాడుతు కంటికి రెప్పలా కాపాడుకుంటూ పిల్లలే తమ ప్రాణంగా చూసుకుంటున్న తల్లిదండ్రులకు ఆ పిల్లలకు ఏదైనా అనారోగ్యంతో బాధపడుతుంటే ప్రాణాలను అరచేతుల పెట్టుకొని తమ వద్దకు వస్తారని, అలాంటి పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించి తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం చూడడమే రెయిన్బో హాస్పిటల్ లక్ష్యం అని డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని పిల్లలకు ఎలాంటి సమస్య వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేయడానికి అందుబాటులో ఉంటామని తెలిపారు.

దివ్యాంగుల కుటుంబానికి అండగా నేనున్నా

- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
- ఈ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి చేయూత అందిస్తోంది
- దివ్యాంగులకు బాసటగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సర్కారు

గోదావరిఖని జనవరి 11 (నినాదం న్యూస్): అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి బాసటగా ఉంటుందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ స్పష్టం చేశారు.ఈ మేరకు గోదావరిఖనిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగులకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిళ్లతో పాటు మరికొందరికి చెవిటి మిషన్లను అందజేశారు.సుమారు 19 లక్షలకు పైగా వ్యయంతో స్థానికంగా ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన సైకిళ్లు, చెవిటి యంత్రాలను అందిస్తున్నామని ఆయన అన్నారు. సమాజంలో అందరితోపాటు వీరిని సమానంగా చూడాలని పేర్కొన్నారు.దివ్యాంగుల నిర్ధారణ ద్వారా పర్సంటేజీ ఆధారంగా వారికి కావలసిన పరికరాలు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఇంకా మిగిలి ఉన్న దివ్యాంగులకు వీలైనంత త్వరగా వారికి కావలసిన యంత్రాలను, సైకిళ్లను అందిస్తామని పేర్కొన్నారు.ఏ ఒక్కరు నిరాశ పడాల్సిన అవసరం లేదన్నారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు జిల్లాలలో దివ్యాంగులకు డాక్టర్ల చేత ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, అర్హులైన వారికి సర్టిఫికెట్ల ఆధారంగా ప్రభుత్వ ప్రయోజనాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం దివ్యాంగుల విషయంలో నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురి చేసిందని గుర్తు చేశారు. వారికి అండగా ఉండాలే కాని... ఇబ్బందులకు గురి చేయడం ద్వారా మనోధైర్యాన్ని కోల్పోతారని పేర్కొన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న క్యాంప్ ఆఫీసులో తనను నేరుగా సంప్రదించాలని సూచించారు. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలే పాలించే పాలకులని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,డి డబ్లు ఒ వేణుగోపాల్ రావు, రామగుండం సిడిపిఓ అలేఖ్య పటేల్, ఎఫ్ ఆర్ ఒ స్వర్ణలత , డిసి పోషణ్ అభియాన్, అనిల్ కుమార్,డి సి పి ఒ కమలాకర్, సి ఏ సాక్కి స్వప్న, సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

108 అంబులెన్స్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని జనవరి 11(నినాదం న్యూస్) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యతస్తుందని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. అంతర్గాం మండల ప్రజలకు 108 అంబులెన్స్ సేవలు చేరువయ్యాయని అంతర్గాం పీహెచ్సీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన అంబులెన్స్ వాహనానికి ఎమ్మెల్యే పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పేద ప్రజలకు వైద్యం అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా 250 నూతన అంబులెన్స్ వాహనాలను సమకూర్చారు. అందులో భాగంగానే అంతర్గాం మండలానికి కూడా నూతన అంబులెన్స్ రావడం ఈ వాహనంలో అన్ని రకాల అధునాతన సదుపాయాలు కలిగి ఉండడం సంతోషకరమని ఎమ్మెల్యే అన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో అందించే అంబులెన్స్ సేవలు రోగి ప్రాణాలను నిలుపుతాయని అత్యవసరమైనప్పుడు మాత్రమే108 కూ ఫోన్ చేయాలి. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు చేయడానికి 10 లక్షల వరకు పొందగలిగే వెలుసులుబాటును కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, డిఎంహెఓ, అన్న ప్రసన్న కుమారి, డాక్టర్, ఉదయ్ కిరణ్, హెల్త్ సూపర్వైజర్ డాక్టర్. సురేష్, కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి, పూదరి సత్తయ్య పొట్నూరు మార్కెట్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, అంతర్గాం మండల అధ్యక్షుడు పెండ్రి హనుమాన్ రెడ్డి, పెండ్యాల మహేష్, మాజీ ఎంపీపీ ఆవుల గోపాల్ యాదవ్, కోఆర్డినేటర్ గాదె సుధాకర్ మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులు పనగంటి సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ కోలా రామ్మూర్తి గౌడ్, మహిళా అధ్యక్షురాలు నాజియా ముంతాజ్ ,దారవేణి కొమురెల్లి , దార వేణి ప్రశాంత్, ఘంటసాల నాగరాజ్,108 సిబ్బంది, టెక్నీషియన్, రవి, అభిరామ్, పైలెట్, పానుగంటి శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బది , స్టాఫ్ నర్స్, పారామెడికు, ఏఎన్ఎం ఆశా వర్కర్ పాల్గొన్నారు.

రామగుండం నవ నిర్మాణమే లక్ష్యం

- ఊహించని రీతిలో కార్మిక నగర అభివృద్ధి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
- సింగరేణి నిర్మించబోయే షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజ

గోదావరిఖని జనవరి 11 (నినాదం): గరేణి సంస్థ సహకారంతో గోదావరిఖని పట్టణ చౌరస్తా సమీపంలో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు గాంధీ మార్కెట్ స్థలంలో నూతనంగా నిర్మించబోయే షాపింగ్ కాంప్లెక్సుకు సింగరేణి జిఎం లలిత్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. 24 కోట్ల వ్యయంతో ఈ ప్రాంతంలో ఊహించని రీతిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, నగర సుందరీకరణలో భాగంగా ఒక్కొక్కటిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఏడాదిలోపు కాంప్లెక్స్ పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి విషయంలో సింగరేణి సంస్థను అడిగిన వెంటనే సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రధానంగా కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పిస్తామన్నారు. చిరు వ్యాపారులకు తాత్కాలికంగా ఇబ్బంది అయినప్పటికీ శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రణాళికలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, జిఎం లలిత్ కుమార్, సింగరేణి సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

మనాలీ ఠాగూర్‌కి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

8 ఇంక్లైన్ కాలనీ, జనవరి 11, నినాదం న్యూస్: ఈ రోజు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలీ ఠాగూర్ పుట్టిన రోజు సందర్భంగా ఎంఎల్ఏ క్యాంపు కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలపడం జరిగింది. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ గుండేటి రాజేష్,కొండగట్టు మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, అనుము రాములు, తిరుపతి రెడ్డి,సారయ్య నాయక్,రాజేశం, ప్రశాంత్ ఉన్నారు.

కాకతీయ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

మంథని జనవరి 11 (నినాదం న్యూస్): మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాలలో శనివారం విద్యార్థులు తల్లిదండ్రులు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు సంబరాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో భోగి మంటలు సంక్రాంతి పొంగలిని తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండగ ప్రత్యేకతలు వివరించారు. ఋతువులు మారడం వల్లవచ్చే పండుగని మన తెలంగాణ ప్రాంతంలో పెద్ద పండగ అని రైతులు ఆనందంగా జరుపుకునే పండుగని వివరించారు. పాఠశాల ఆవరణలో పోషకులకు విద్యార్థులకు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి కోమలత, శ్రావణి 3016, ద్వితీయ బహుమతి రమాదేవి ,శ్వేత 2016. తృతీయ బహుమతి భాగ్యలక్ష్మి మౌనిక 1016 నగదు ను విద్యార్థలకు, తల్లిదండ్రులకు చైర్ పర్సన్ పెంద్రు రమ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టత వివరిస్తూ నేటి ఆధునిక కాలంలో అంతరించిపోతున్న తెలుగు పండుగలు వాటికి సంబంధించిన సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియపరచి మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పోషకులకు విద్యార్థి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్ వికే రవి, పాఠశాల డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని రెడ్డి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వంగ మహేందర్ రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి (నినాదం న్యూస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఉపాధ్యాయ శాసన మండలి అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి గెలుపు కొరకు పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల సమన్వయకర్త తంగడిపల్లి రాకేష్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏటుకూరి శ్రీనివాస రావు, సునార్కర్ అనిల్ కుమార్ , జిల్లా గౌరవ అధ్యక్షులు ఉప్పుల నరసింహచారి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పిఆర్టియు అభ్యర్థులకే ఓటేయాలన్నారు. 50% ఫిట్ మెంట్ తో మంచి పిఆర్సి సాధిస్తామని, సిపిఎస్ రద్దు చేసే విధంగా కార్యాచరణ చేపడతామని, ట్రెజరీలో పెండింగ్ లో ఉన్న వివిధ బిల్లులను వెంటనే విడుదల చేసే విధంగా కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సోదర సంఘాల సభ్యులు కూడా వంగ మహేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేయాలని కోరారు. ముంజంపల్లి రమేష్ గుండు యాదగిరి, మడవి హనుమంతు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, జనవరి 11 (నినాదం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికకు గ్రామాల వారిగా టీముల ఏర్పాటు, గ్రామ సభల షెడ్యూల్ తయారు చేయు అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, వ్యవసాయ, డిఆర్డీఓ, పౌర సరఫరాలు, గృహ నిర్మాణశాఖ, మండల ప్రత్యేక అధికారులతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుండి లబ్ధిదారులకు ఈ నాలుగు పథకాలు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. రైతు భరోసా వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయ భూముల్లో ఇండ్లు నిర్మాణాలు, గోదాముల నిర్మాణం, రియల్ ఎస్టేట్, నాలా కన్వర్షన్, మైనింగ్ చేయు తదితర భూములకు నిలిపి వేయాలని తెలిపారు. తదుపరి గ్రామ సభలు నిర్వహించి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఆధారంగా కనీసం నెలల్లో 20 రోజులు పని చేసిన వారిని అర్హులుగా తీసుకోవాలని సూచించారు. రేషన్ కార్డులు మండల స్థాయిలో ఎంపిడివోలు, తహసీల్దార్ లు, ప్రజాపాలన దరఖాస్తులు ప్రామాణికంగా తీసుకుని ఇంటి స్థలం ఉన్న పేదలకు, క్షేత్రస్థాయిలో విచారణ టీములు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 16 నుండి 20 వరకు వివరాలు సేకరించి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి తుది జాబితా తయారు చేయాలని తెలిపారు. 25, 26 తేదీల వరకు డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. 10న రాష్ట్ర. ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లు సమావేశంలో పథకాలు అమలుపై దిశానిర్దేశం చేశారని తెలిపారు. రైతు భరోసా 26 నుండి ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, సాగులో ఉన్న భూమికి మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని, టైమ్ లైన్ ప్రకారం వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులు విచారణ చేసి నాలాలు, లే అవుట్స్, ఇతరత్రా నిర్మాణాలు జరిగిన భూములు ధరణి నుండి తొలగించాలని గ్రామసభలు నిర్వహించి అర్హుల, అనర్హుల జాభితా తయారు చేయాలని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా వ్యవసాయానికి పనికి రాని భూములను తొలగించాలని ఆదేశించారు సూచించారు. వ్యవసాయ యోగ్యం లేని భూములను పోర్టల్ నుండి తొలగించాలని, గ్రామ సభలు నిర్వహించాలన్నారు. క్షేత్ర స్థాయిలో 16 నుంచి 20 వరకు విచారణకు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది తో టీములు ఏర్పాటు చేసి గ్రామసభలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని, ప్రజలకు సమాచారం తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. వెరిఫికేషన్, గ్రామ సభల షెడ్యూల్ తయారు చేయన్నారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉన్న కుటుంబాలను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. 26 నుండి నూతన రేషన్ కార్డులు జారీకి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులు ఆధారంగా విచారణ చేయాలన్నారు. తహసీల్దార్. మండల స్థాయిలో నోడల్ అధికారులు గా ఉంటారని, తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారికి కులగణన జాభితా ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ, గ్రామసభలు నిర్వహణ ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సర్వే 96 శాతం పూర్తి అయిందని, వాటిలో 5 శాతం సూపర్ చెక్ చేయాలని, అర్హుల జాభితా ప్రకారం గ్రామ సభలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తులు 1.26.లక్షలు న్నాయని తెలియచేస్తూ గ్రీవెన్సు పోర్టల్ లో పిర్యాదు చేయవచ్చని గృహ నిర్మాణ శాఖ పిడి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, డిఆర్డిఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, గృహ నిర్మాణశాఖ పిడి లోక్యానాయక్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దా రులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు సరైన వ్యక్తిని ఎన్నుకోవాలి

- పట్టభద్రులు ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

కరీంనగర్, జనవరి 11(నినాదం న్యూస్) : ఓటు హక్కు అనునది ఒక వజ్రాయుధం పట్టభద్రులు సరైన వ్యక్తిని ఎన్నుకొని తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా వివిధ పాఠశాలల యాజమాన్యాలను పట్టబద్రులను కలసి మద్దతు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు ఇండిపెం డెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఒక వజ్రాయుధం లాంటిది అన్నారు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు బాధ్యతతో ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో భాగస్వాములు కావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు పట్టబద్రులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజా సమస్యలపై పోరాడే వారిని ఎన్నుకొని తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

జాతరలో బందోబస్తు కట్టుదిట్టం చేయండి

- సెంట్రల్ జోన్ డీసీపీ

భీమదేవరపల్లి జనవరి 11 (నినాదం న్యూస్): ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం లో బ్రహ్మోత్సవాలు శుక్రవారం వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవంతో ప్రారంభం అవ్వగా శనివారం రోజు జాతర బ్రహ్మోత్సవాల భద్రత ఏర్పాట్లను సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా పరిశీలించారు. ఈ సారి వీరన్న గుట్టపైకి మెట్ల దారి నిర్మాణం చేస్తున్నారు. గుట్టపైకి వెళ్లే వారి భద్రత కోసం 40 మంది పోలీసు సిబ్బందిని కేటాయించాలని సూచించారు. జాతరలో 700 మంది పోలీసులు బందోబస్తుతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. డీసీపీ వెంట ఎల్కతుర్తి సిఐ పులి రమేష్, ఎస్ఐ ఎన్. సాయిబాబు ఉన్నారు.

ప్రత్యేక వార్తా కథనాలతో ప్రతి నోటా నినాదం మాట వినిపించాలి

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం న్యూస్) : పోటీ ప్రపంచంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని ప్రత్యేక వార్తాకచనా లతో ప్రతి నోటా నినాదం మాట వినిపించేలా నినాదం పత్రిక యాజమాన్యం ముందుకు సాగాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. శనివారం నినాదం కాలమాణి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ నినాదం పత్రికలో అన్ని పార్టీలు వ్యక్తులకు సంబంధించిన వార్తలను ప్రచురించడం ప్రత్యేకత సంతరించు కోవడం అభినందనీయమన్నారు. దశాబ్దలకా లంగా సమాజంలో పేరు పొందిన పెద్ద పత్రికల తో పోటీ పడుతూ అనతి కాలంలోనే పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడం పత్రికా విలేక రుల కృషికి నిదర్శనం అన్నారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా కాకుండా సామాజిక దృక్పథమే ప్రధాన లక్ష్యంగా ఎంచుకొని నినాదం పత్రిక అనేక సంచలనాత్మక కథనాలను ప్రచురించి ప్రజలను ఆలోచింపచేయడం అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందడానికి ప్రత్యేక నిదర్శనంగా పేర్కొన్నారు. రానున్న కాలంలో పెద్ద పత్రికలతో సమానంగా నినాదం దినపత్రిక పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని పత్రికలో ప్రచురించే ప్రతి అక్షరం అక్షర సత్యంగా వెలుగొందాలని సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

స్రవంతి జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

- సాంప్రదాయ కలలు సాంస్కృతిక విలువలు ఉట్టిపడే ముగ్గులు
- కైట్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

జమ్మికుంట, జనవరి11 (నినాదం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా నిర్వహించిన రంగవల్లుల, కైట్స్ పోటీలు విద్యార్థులలో ఎంతగానో ఆసక్తిని పాల్గొని విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ అద్భుతమైన రంగవల్లులను రూపొందించారు. కైట్స్ ఎగరవేయడం లో విద్యార్థులు తమ నైపుణ్యం తో అత్యంత దూరం వెళ్లేలా ఎగురవేశారు. రంగవల్లుల ముగ్గులలో సాంప్రదాయ కళలు, సాంస్కృతిక విలువలు, ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు ఇలా అనేక అంశాలను ఆధారంగా చేసుకుని రంగవల్లులు రూపొందించారు.ఈ పోటీల్లో విద్యార్థులు తమ మిత్రులతో కలిసి పనిచేస్తూ జట్టుగా పోటీ పడ్డారు. ఇది వారిలో సహకార స్ఫూర్తిని పెంపొందిస్తుంది అని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు పేర్కొన్నారు.ఈ పోటీల ద్వారావిద్యార్థులలో కళాత్మక నైపుణ్యాలు పెరుగి సామాజిక స్పృహ పెరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా భౌతిక శాస్త్రం అధ్యపకురాలు సునీత, ఇంగ్లీష్ అధ్యపకురాలు శ్రావణి పాల్గొని రంగవల్లులలో సాంస్కృతిక సాంప్రదాయ కలలను ఉట్టిపడేలా తీర్చిదిద్దిన ముగ్గులలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఎంపిక చేశారు.. ఈ బహుమతులు గణతంత్ర దినోత్సవం రోజున అందించనునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, నడిపెల్లి శ్రీనివాస్ రావు, అధ్యాపకులు కొండ విజయ్, రహమాన్, కిషన్, సమ్మయ్య, తిరుపతి, అజార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటికి వచ్చిన అభిమానులకు భోజనం పెట్టిన రామ్‌చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్ బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటి రోజే రూ.186 కోట్ల వసూళ్లను రాబట్టి రికార్డు సృష్టించింది. అయితే ఈ సినిమా ఇంతటి విజయం సాధించిన సందర్భంగా మెగా అభిమానులంతా కలిసి రామ్ చరణ్ ఇంటికి పోటెత్తారు. అభిమానుల రాకతో మెగా కంపౌండ్ మొత్తం సందడి సందడిగా మారింది. రామ్ చరణ్ కూడా తన భవనం పైన నుంచి అభిమానులను పలకరించాడు. అయితే ఎంతోదూరం నుంచి వచ్చిన అభిమానుల కోసం రామ్ చరణ్ భోజనం ఏర్పాటు చేశాడు. అభిమానులకు ఏం కావాలో దగ్గరుండి చూసుకోమని రామ్ చరణ్ తన సిబ్బందికి చెప్పినట్లు తెలుస్తుంది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

నాంపల్లి కోర్టులో అల్లుఅర్జున్‌కు ఊరట

సినీ నటుడు అల్లు అర్జున్‌కి నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. రెగ్యులర్ బెయిల్‌కి అప్లయ్ చేసిన అల్లు అర్జున్‌కి నాంపల్లి కోర్టు ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ఎదుట హాజరుక వాలని ఆదేశించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ నిబంధనను కోర్టు మినహా యించింది. అలాగే విదేశాలకు వెళ్లేందుకు కూడా అల్లు అర్జున్‌కి కోర్టు అనుమతినిచ్చింది. పుష్ప 2 సినిమా విడు దల సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందడంతో పాటు ఆమె కుమా రుడు శ్రీతేజ్ గాయలతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై అల్లు అరు జున్‌ని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టు ముందు హాజరుపర్చగా.. అతడికి 14 రోజు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది కోర్టు. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించగా.. తెలంగాణ హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. దీంతో బెయిల్ మీద బయటికి వచ్చా డు బన్నీ. అయితే రీసెంట్‌గా బెయిల్ గడువు కూడా ముగియడంతో రెగ్యులర్ బెయిల్ కోసం అప్లయ్ చేసుకోగా.. నాంపల్లి కోర్టు బన్నీకి పలు షరతు లతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది.

దూసుకుపోతున్న గేమ్‌ఛేంజర్

మొదటిరోజే రూ.186 కోట్లకు పైగా వసూళ్లు

రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించి అలరించాడు. అయితే ఈ సినిమా తొలిరోజే రికార్డు కలెక్షన్లు అందుకుంది. మొదటిరోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.186 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ ఫీట్ సాధించిన టాప్ టెన్ ఇండియన్ సినిమాలలో గేమ్ ఛేంజర్ కూడా నిలిచింది. ఇక మొదటి రోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాలు చూసుకుంటే.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం మొదటి స్థానంలో ఉంది. ఈ చిత్రం ఫస్ట్ రోజు రూ.294 కోట్ల వసూళ్లను రాబట్టింది. పుష్ప తర్వాత రాజమౌళి ఆర్ఆర్ఆర్ (రూ.223 కోట్లు), బాహుబలి 2(రూ.214 కోట్లు) చిత్రాలు ఉన్నాయి.

ఆ నొప్పులు సరదాగా ఉంటాయ్ : సమంత



టాలీవుడ్ హీరోయిన్ సమంత.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. తనకు సంతోషం కలిగినా, బాధ కలిగినా.. ప్రతీ విషయాన్ని ఆమె తన అభిమానులతో సోషల్ మీడియాలో పంచుకుంటుంది. అలానే తాజాగా సమంత సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల తాను చికెన్ గున్యా వ్యాధి బారిన పడినట్లు సమంత తెలిపింది. అయితే ప్రస్తుతం ఆ వ్యాధి నుంచి కోలుకుంటున్నట్టు ఆమె వెల్లడించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్న ఓ వీడియోను సమంత్ షేర్ చేసింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పులు నుంచి కోలుకోవడం అనేది చాలా ఫన్‌గా ఉంటుందంటూ ఆ బ్యూటీ రాసుకొచ్చారు. సమంత త్వరగా కోలుకోవాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. గతంలో సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. ఖుషి మూవీ టైమ్‌లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె తెలిపింది. అప్పట్నుంచి తన ఆరోగ్యం క్షీణించిందని చెప్పింది. మయోసైటిస్ చికిత్స కోసం మెడిసిన్స్, ఆయుర్వేదం, భూటాన్‌లో ప్రకృతి వైద్యం ఇలా రకరకాల పద్ధతుల్ని సమంత ప్రయత్నించింది.



మోకాళ్ల మీద తిరుమల మెట్లు ఎక్కిన నందిరాయ్

బిగ్‌బాస్ ఫేం నందినిరాయ్ మోకాళ్ళ మీద తిరుమల మెట్లు ఎక్కి దైవ దర్శనం చేసుకుంది. నందిని రాయ్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సినిమాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ సోషల్ మీడియాలో కొత్తకొత్త లుక్స్‌లో కనిపిస్తూ అందరి మతులు పోగొడుతుంది. అయితే ఈ భామకి దైవ చింతన ఎక్కువేనని ప్రకటించిన విషయం తెలిసిందే. తనకు సమయం దొరికినప్పుడల్లా తిరుమలకి వెళుతుంది ఈ భామ. అయితే తాజాగా నందిని రాయ్ తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంది. తొలి ఎకాదశి సందర్భంగా.. మెట్ల మార్గంలో మోకాళ్లపై ఏడుకొండలపైకి చేరుకొని.. తిరుమలేశుడిని దర్శించుకుంది. అద్భుతమైన అనుభవం.. దేవుడికి కృతజ్ఞతలు చెప్పలేకుండా ఉండలేకపోతున్నా.. మోకాళ్లపై కొండపైకి వెళ్లి గోవిందుడి ఆశీస్సులు పొందానంటూ వీడియోను షేర్ చేసింది. కాగా ఈ వీడియో ఇపుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ భామ తెలుగులో మాయ, మోసగాళ్లకు మోసగాడు, సిల్లీ ఫెలోస్, శివరంజనీ చిత్రాల్లో నటించింది. వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో గాలివాన వెబ్ సిరీస్ కూడా చేసింది. స్పెషల్ సాంగ్‌లో కూడా మెరిసింది నందినీ రాయ్. ఈ హైదరాబాదీ భామ తెలుగుతోపాటు కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో కూడా నటించింది.

సౌత్ వాళ్లు ఆ పనైనా మానేస్తారు కానీ.. సినిమాలు చూడటం మానరు : రాశిఖన్నా

'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కొలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకొచ్చింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741